REGISTERED No. 1118.

312845

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౦ Vol. 20 | చెన్నపట్టణము 1933-వ సం॥ ఏప్రిల్ నెల 7-వ తేది శుక్రవారము (శ్రీముఖనామసంవత్సరము చైత్రమాస శుద్ధ ద్వాదశి) MADRAS FRIDAY 7th APRIL 1933. | సంచిక ౬ No. 6

ఆంధ్ర దినపత్రిక

	పాడుమారివారికి		
ఆంధ్ర దినపత్రిక			
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే.

వారపత్రిక

సంవత్సరచందా		4	0

వారపత్రిక సంవత్సరమునకు అక్కడ చందాకు పంపబడదు

సంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు		1	0
వారపత్రిక	,,	1	4
చందాదారులు కానివారికి		2	0
సంచికల సంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి		0	6

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6	0	0
అర్ధసంవత్సర చందా	3	0	0
విడిపత్రిక	0	8	0

మోహినీ తైలము

శ తు॥ నూనెగల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము చేయు విద్యార్థులు, క్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రోత్సహకరులను మనోహరముగ నెలవి గావించును. ఈ తైలమందుగల రసక్రియ జగత్తు మనోవాసన చెప్పనలవిగాదు. తలకు కాచి జుట్టుకొనిన, ఇరుసుబొరుసు వారలకు కూడ వాసిగుళ్ళకు వ్యాపించును. తలలో మందును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సుగంధద్రవ్యములను చేర్చి తయారు చేయించి పలకొలది సీసాల విక్రయించి ఇవ్వబడినది యున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబయి — మదరాసు

అమృతాంజన శతకము. 0-1-0.

అమృతాంజనము

అన్ని విధములగు నొప్పులకు

సంజీవివంటిది

తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల బోగొట్టును. జెణుకుల భేదించును. వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును. దురదను తొలగించును.

ఈ మందును రుద్దగానే చెమట పట్టుట వలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించును. నొప్పుల తగ్గించును. విదేశములో గూడ వాడుచున్నారు.

అమృతాంజన శతకము. 0-1-0.

గొప్పగొప్పవారిచే

వేలకువేలు యోగ్యతా

పత్రములు పొందియున్నది

పంచభాష చీటీ చూచి కొనిన

మోసము గలుగదు.

ప్రతియింట ముఖ్యముగా నుండదగినది

అమృతాంజనం డిపో

6-7, తంబుశెట్టివీధి, మద్రాసు.

లేక

109, ఫ్రీరోడ్డు, ఫోర్టు - బొంబాయి.

తేలుమందు

నెల సీసా 1-కి రు 0-8-0

వి. పి. సహా 0-13-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును బండపారునటుల చేసిన, బాధ తగ్గును. ఈ క్రాబకము నసేకులు పరిశీలించిరి. ఇది విశుద్ధ ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

బొంబయి మదరాసు.

సవంబరను గారునగలకు

శ్రీలక్ష్మీజ్యూయెలరికంపెని,

ఎన్నెని లక్ష్మీనారాయణ చౌదరి

ప్రొప్రైటరు, బెజవాడ 2

శ్రీ దత్తాత్రేయ అజీర్ణమాత్రలు (రిజిష్టర్డు) మలబద్ధకము హరించి విరేచనమగును. 200 మాత్రలుగల సీసా 0-4-0. ఒక గ్రానుమున ఏజెంటుకిష్టు ఇద్దరికివ్వబడదు.

శ్రీ. ద. అ. ఫార్మశి మంగళగిరి.

గనోరియా స్పెసిఫిక్

"కాంతవక్" తీవ్రమైనను, లేక దీర్ఘకాలము నుండియున్నదైనను గనోరియా మూడు రోజులలో పూర్తిగా కదురగలదు. వెల రూ 1-12-0 వి. పి. తో.

Redkar Agency, (A. P.), Bombay, 4.

లక్షోలా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి సీల్లుచేసి పంపిన కవరు పంపకయే పూజచేసి, ఫలితములు వ్రాసి మీ సీల్ల కవరును కలిపి రు. 1-5-0 వి. పి. పంపుదుము—సంవర ఫలితము నెలలవారికి రు. 1-5-0.

శ్రీ సరస్వతీ జ్యోతిష్యాలయం, కాకినాడ.

పాలసుగంధిలేహ్యము

సవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటికి రామబాణము. 20 తులముల డబ్బి రు. 1—4—0. వి. పి. ఛార్జి వేలు. 2 డబ్బీలు చాలును.

పి.సి.ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం,

పెరిదేసి—నెల్లూరుజిల్లా. 2

జాతకము

జననకాలము, లేదా లేక జాబువ్రాయుకాలము వయస్సుపంపినచో జాతకుని రూపలక్షణములు, ధనము విద్య కళత్రము వుద్యోగము మొదలగు 24 విషయములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపుదుము. మీయిష్టమువచ్చిన 5 ప్రశ్నలకు రు 1-4-0. వివరములకు:—

శాస్త్రి జ్యోతిషాలయము,

తుని, (తూర్పుగోదావరి)

హరిజనులపాటలు

గరిమెళ్ల సత్యనారాయణగారురచించినవి

సుందరమగుశైలి. సులభమగుమెట్లు. జానపదులు పాడుకొనుచు ఆడుకొనుచు ఆనందింపదగినవి. ఉత్సాహమును పూరించును. ఉద్బోధనమును కలిగించును. హరిజనప్రబోధమున కత్యవసరములు. 16 పాటలతో 18 డిమ్మీపుటలు. వెల ప్రతియొకటికి రు 0-2-0లు మాత్రమే. 50 ప్రతులకుపైగా ఒక్కసారి తెప్పించుకొను హరిజన సేవాసంఘములు, ఏజెంట్లు మొదలగువారికి 25% డిస్కౌంటు ఇవ్వబడును. వలయువారు 5, కచ్చేరిలేసు, మైలాపూరునందుగల గ్రంథకర్తగారికి వ్రాసి బడయవచ్చును.

అభ్రకభస్మము.

అమృతమువంటిది. దీనిసేవనవలన ప్రమేహము, దగ్గు, క్షయ, నివారణ మగును. వీర్యవృద్ధి కలుగును. మూత్రమునందుండుచక్కెర మాయమగును. సక్రమముగా 300 పుటములు పడినది. రు 1-కి రు. 5/-. సంపూర్ణవివరములు గల కేటలాగు ఉచితము. 1

ఆర్షరసాయనశాల ముక్త్యాల (కృష్ణా)

ప్రతి ఆంధ్రునకు! ప్రతి భాండాగారమునకు!

అవసరమైనది!! —:జాతీయ గ్రంథమాల ద్వితీయపుష్పము:— అమూల్యమైనది!!

గాంధీ మహాత్ముని లండను ఉపన్యాసములు

[రెండవ రౌండుటేబిలు సమావేశములోనివి]

(మొదటి సంపుటము)

ఆంధ్రభీష్మ శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులుగారి పీఠికతో- తేటతెల్ల మగు తెలుగు భాషలో-మనోహరమగు మహాత్ముని చిత్రపటములతో-సుమారు 250 పేజీలు (క్రౌను సైజు) గల చక్కని గ్రంథము. వెల రు. 1 మాత్రమే.

మేనేజరు:—భారతీనికేతనము, కాకినాడ.

జనరల్ అస్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

మా అంకెలవల్ల తెలియును.

ఆయులలో నుండు అస్యూరెన్సు మొత్తము	రు. 2,00,00,000	పైన
ఇన్‌వెస్టు చేసిన మొత్తము	రు. 42,00,000	పైన
సంవత్సరం రాబడి	రు. 13,00,000	దాదాపు
చెల్లించిన క్లెయిములు	రు. 18,00,000	పైన
ఖర్చుల దామాషా	నూటికి 28.2	

ప్రస్తుతలాభములతో నుండు యావజ్జీవ పాలిసీలమీద బోనసు సం॥ నూటికి 22½ ఇన్సూరు చేయుటకుగాని ఏజెన్సీకిగాని అత్యుత్తమమైన ఆఫీసు.

మంచి యేర్పాట్లతో ఏజెంట్లు కావలెను. వివరములకు:—

డా॥ ఆర్. పి. అయ్యర్, చీఫ్ సూపరింటెండెంటు, 20 సెకండులైన్ బీచ్, మద్రాసు.

లేక ఎం. మాధవరావుగారు, సూపరింటెండెంటు, కాళమ్మగుడివీధి, బ్రూస్‌పేట, బళ్లారి.

త్వరపడుడు! ఆంధ్ర గ్రంథమాల గ్రంథములు త్వరపడుడు!

ఆత్మకథ

(గాంధిమహాత్ముని స్వీయచరిత్రము)

రెండు సంపుటములు

క్రౌన్ సైజు, పుటలురకం, మేలైనకాగితము, ముచ్చటలుగూర్చుఅచ్చు

అమూల్యమైన ఈ గ్రంథములకు వెంటనే ఆర్డరులు పంపుడు

శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు తెనిగించినది

మొదటి సంపుటము రూ 0-12-0. రెండవ సంపుటము రూ 1.

తపాలఖర్చులు ప్రతి ఒకటికి అణాలు 7. 2-కి. 0-11-0.

ఆంధ్రగ్రంథమాలా, 7, తంబుశెట్టి వీధి, మద్రాసు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిగారి బెజవాడ

ఆంధ్రదేశమందు అతిప్రసిద్ధములగు మా మందులకును మా పుస్తకములకును మా పెద్ద కేటలాగులకును వ్రాయుడు. 4

పాళ్యపు వెంకటాచల పండితులవారి ఆయుర్వేదీయ సిద్ధౌషధములు

లోకామయహారకస్తూరిమాత్రలు

ఈమాత్రలను ప్రతిదినము తాంబూలముతోగాని, విడివిడిగాగాని 1-2 ను ఉపయోగించుచు తచ్చిన యెడల, నోరు చాలా నీళ్లు నూరినగా నుండి, కఠినతరాహారములు జీర్ణమై, అంటువ్యాధులుచేరక, రక్తము దోషరహితమై వృద్ధియగును. పిల్లలు మొదలు ముదుసలివారి వరకును శీతము, ఇలుబు, దగ్గు, గొరలు, దవిజ్వరము, జ్వరము, అగ్ని మాంద్యము, శీతవాతబాధ, మలబద్ధము మున్నగు ఇంక అనేకజ్వరములు పరిహారమగును. వ్యాయామము చేయు నవకాశము లేని స్త్రీపురుషులకు సంజీవి. 300-మాత్రల సీసా 1-కి 4 అ. శరీరమునకు మెదడునకు మంచి బలకారి. విద్యార్థులకు జ్ఞాపకశక్తి కావలసినవారలకు సంగీతకారులకు ప్రాణస్నేహితుడు. 25 రోజుల కొమ్మనం రు. 1.

సౌఖ్యతోషవం

మద్రాసులో ఏజంట్లు:—

ష్యాం & కో, 6 బందరువీధి, మద్రాసు.

వి. పి. ఆర్డరులకు విలాసము:— శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు. 4

ది సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటీ

లిమిటెడ్

హెడ్ ఆఫీసు — మద్రాసు.

భీమాచేయగోరు అన్నితరగతుల జనులకు ఆదర్శప్రాయముగా తీసుకోదగిన సంస్థ.

తక్కువ ప్రీమియము రేట్లు మరియు తక్కువ ఖర్చులు.

తప్పక గొప్ప భావిలాభములు గలవు

పైగా యే జాయింటు స్టాకు ఇన్‌స్యూరెన్సు కంపెనీయున్ను యివ్వలేని సహకార సంస్థల యొక్క హక్కులను పొందగలరు.

స్త్రీలు సహితము తమ జీవితములను భీమాచేసికొనవచ్చును. గౌరవనీయులును, మంచిపలుకుబడి గల ఏజెంట్లు సొసైటీతరఫున పనిచేయుటకు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, తిరుచునాపల్లి, దక్షిణార్కాటు, మరియు మలబార్ జిల్లాలలో కావలయును. పూర్తివివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు.

తపాల్ పెట్టె నెం. 182 మద్రాసు.

(సం) వి. వెంకటాచలం. ఎం. ఏ. బి. ఎల్.

శాశ్వత రీ.

ఇండుగారి ద్రాక్షాసవము.

సదదర్శనట్టిదియును, జీర్ణశక్తినివృద్ధి పరచిబలమునిచ్చునట్టిపానీయము.

వెల 1½ పౌ 2-0-0. 1 పౌ 1-9-0. ½ పౌ 0-14-0.

సోల్‌ఏజెంటు: రామోదర అండు కంపెని

73, చెన్నాబజారురోడ్డు, మద్రాసు.

అతిమేలైన సబ్లూజాగల్ సీమకమలములకు సుప్రసిద్ధమైనది. స్థాపితము 1898.

వీకంసీచబిల్‌దాస్ అండ్ సన్స్

సీమకమలములు నగల వర్తకులు 4

1112, 1113 చైనాబజారు రోడ్డు, మద్రాసు.

మోహలేఖిలు

సతీపతు లొకరి కొకరును, వేశ్యలు విటులకును వ్రాయు ప్రేమజాబులు (love letters)

ఎన్నో కలవు.	0-12-0
గారడీ విద్య	0-8-0
వశీకరణతంత్రం	0-12-0
200 గ్రామఫోను పాటలు	0-8-0
మహాభక్తవిజయం (80 కథలు)	1-0-0
హాతింతాయి నవల	0-12-0
మతిమాలిన మరణశాసనం 3 భా	1-4-0
రక్తజ్వాల 1, 2 భా నవల	1-8-0

కామేశ్వరీ బుక్ డిపో,

వంకాయలవారివీధి, రాజమండ్రి.

శ్రీమదాంధ్ర లింగ పురాణము

పదునెనిమిది పురాణములలో నొకటి యగు లింగపురాణమున కాంధ్రీకరణము. రసవంతములగు పద్యములు.

పూర్వభాగము	రు. 1-4-0
రెండవభాగము	రు. 1-4-0
రెండుభాగములు కలిసినసంపుటము	రు. 2-4-0

పోస్టుఖర్చులు వేఱు. వలయువారు:—

ములుగు చంద్రమౌళిశాస్త్రి,

తెనాలి-అని వ్రాయవలయును.

ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,

(మైసూరులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

హిందూదేశములో స్వతంత్ర సంస్థానములలో నగ్రస్థానము వహించిన దానిలో స్థాపింపబడిన ఈ అభివృద్ధిగాంచుచున్న జీవితభీమాకంపెనీ, సర్వవిధము లైన నవిన పద్ధతులుండి చాల తక్కువ ధరలు, కలిగియున్నది. అస్వస్థతలాభములు వ్యాధులందును, అపాయములందు దుపయోగించును. ఇంకను గడువు తీరిపోయినవి తిరిగి పునరుద్ధరించు యవకాశములు గలవు. పాలసీలలో కాలదోషము పట్టుట, తగాదాలుండుటగాని జరుగవు. గడువు తీరిపోకుండు శాశ్వతి వ్యవధి యుండును. స్త్రీల జీవితములుగూడ భీమాచేయబడును.

నేడే వివరములకై వ్రాయుడు

ఎన్. శోభనాద్రి, బి. ఎస్. సి. (ఎజి)

గాంధినగరు, బెజవాడ

అపక్వశాకాహారా ద్వైత సిద్ధాంతము

వంటలుచేయువారి సహాయ మక్కరలేక జీవించు మార్గము, వైద్యులు, చికిత్సాశాలలు, ఇంజక్షన్ సహాయము, పుపయోగము, నిమిత్తములేని మార్గము యీ గ్రంథము బోధించును. సృష్టిలో నుండే ఆహారపదార్థములను గ్రహించుపద్ధతి ప్రతి మానవుడు ఒకసారిపక్వాహారము విడనాడి వెంటనే సుఖముగాను తృప్తిగాను అపక్వాహారము భుంజించు మార్గమును తెలుసుకొనవచ్చును.

మానవుడు నూరేండ్లెటులు జీవింపగలడో యీ గ్రంథమందు కలదు. మహాత్మాగాంధిగారు మొదలగు ప్రముఖుల అభిప్రాయములు యీగ్రంథము చివరను కలవు. దీని వెల రు 2-0-0 (పోస్టేజిగాక) వలయువారు గ్రంథకర్తయగు.

బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారు,
ప్రకృతి చికిత్స ప్రోత్సాహకులు,
రాజమహేంద్రవరము అని వ్రాయవలెను.

దుర్గామెడికల్ హాల్

గవర్నరుపేట, బెజవాడ

గనేరియామిక్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదుర్చును.

(1) ఈ మందు సెగరోగములను నివారించి మూత్రము విడుచుచున్నపుడు గలుగు పోటు, మంట, చురుకును యింజక్షనులతోను పిచికారీలతోను నిమిత్తములేకుండ తప్పక కుదుర్చును.
సీసా 1 కి రు. 3-0-0-.

ప్రదరారి

(2) స్త్రీలకు తలయగ సంభవించెడి శ్వేతరక్తప్రసుములను మాన్పును. బహిష్టదోషమును నివారణ చేసి ఋతుస్రావమును సహజస్థితికి తెచ్చి గర్భకోశమునకు ఆరోగ్యము నిచ్చును.
బెల సీసా 1-కి రు 1-8-0.

పోస్టుఖర్చులు ప్రత్యేకము

పొడలకుతైలము

(3) ఈ తైలము తెల్లపొడలనేగాక యితర విధములైన పొడలను గూడ పోగొట్టును. ఇంకను తామర, గజ్జి, కర్పాణి మొదలుగా గల అన్నివిధములైన చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును మామూలుస్థితికి మార్చును.
డబ్బీ 1-కి రు. 1-0-0.

ఏజెంట్లు కావలెను. 3

పరీక్షలో విజయము

(1933 మార్చి 10 వ తేది ఉత్తరము)

మీ "టిబెట్ మూలిక" నుపయోగించినా.....లో కృతార్థుడనైతినని తెలుపుటకు సంతోషమగుచున్నది. ఈసారిగూడ నా కడపటి పరీక్షలోగూడ దీనినే నుపయోగింపదలచితిని." అని యజ్ఞప్రసాదగారు హజీరిబాగ్ నుండి వ్రాసిరి.

ఈ "టిబెట్ వనమూలిక" ఒక లామాయోగిచే ప్రసాదింపబడినది. టిబెట్ పీఠభూమియందును, హిమాలయ పర్వతశ్రేణులందును పెక్కు కష్టముల కోర్చి, స్వార్థమును వీడి, సంపాదింపబడినది. దీని ప్రభావమువలన నీ క్రింది పనులు సమకూరగలవు.

(1) వశీకరణము:—నిష్కళంకమైన గాఢమగు ప్రేమను నచిరకాలంబున (స్త్రీపురుషులకు) జనింపజేయును. ధరించువారికి దానిఫలితములు తెలియగలవు. వెల రు. 3-8-0, (2) వ్యాపారము:—వ్యాపారములు పసలందును లాభము నిశ్చయము. వెల రు. 3-8-0, (8) వ్యాజ్యములు:—నిరాశ జెందిన వ్యాజ్యములందుకూడ దీని ప్రభావమువలన గెలుచును. వెల రు. 3-8-0, (4) వ్యాధులు:—ఎంతకాలమునుండియున్నను శాశ్వతముగా కుదురును. వెలరు. 3-8-0 (5) ఉద్యోగము:—ఉద్యోగము లేని దురదృష్టులైన యువకులు దీనిధరించిన తృప్తికరమైన ఉద్యోగములు లభించును. వెల రు. 3-8-0, (6) పరీక్ష:-తప్పనిసరిగ కృతార్థులగుట నిక్కువము. వెల రు. 3-8-0, (7) శత్రువులనణచుశక్తి:—బలవంతులగు శత్రువులు సహితము దీని ధరించువారికి పాదాక్రాంతు లగుదురు. వెల రు. 3-8-0, (8) దుష్టగ్రహములు:—దీనివలన దుష్టగ్రహములన్నియు తొలగిపోవును. వెల రు. 3-8-0, (9) ఆరోగ్యము, ఐశ్వర్యము:—అచిరకాలముననే ఆరోగ్యము నభివృద్ధిచేయును. వెల రు. 3-8-0.

గమనింపు:—హిందూ శాస్త్ర విశ్వాసకులు మాత్రమే వ్రాయనగును. వారిపేరు, కోరిక, తెలుపవలెను. ఒక్కొక్క "మూలిక" ఒక్కొక ఫలితము నిచ్చును. ఒక్కొక్కదాని వెల 3-8-0. తపాలాఖర్చు 6 అణాలు ప్రత్యేకము. ఒకసారి తీయువారికి పోస్టేజి సహా రు 9-6-0 మాత్రమే (హిందూదేశమునందు మాత్రమే.) విదేశములవారికి "మూలిక" ఒకటికి 8 షిల్లింగులు. వారు బి.పి.ఓ.ను అడ్వాన్సుగా పంపవలెను. గుణమివ్వలేదని ప్రమాణముచేయువారికి డబ్బువాపస్సు యివ్వబడును.

BIJOYA LODGE (A. P.)
P. O. Salkia Howrah.

ఏలూరు

(స్వకీయవిలేఖరి)

జైలుమార్పు

ఏలూరు, ఏప్రిల్ 4:—

ఈ నెల 1 వ తేదీని, ఏలూరు స్టేషనరీ సబు మేజస్ట్రేటుగారిచే 4 నెలలు కఠినశిక్ష విధింపబడిన శ్రీయుత డాక్టరు ఉప్పులూరు పట్టాభిరామయ్యగారు నిన్న మధ్యాహ్నము, 12 గంటల ట్రైయినులో రాజమండ్రి సెంట్రలు జైలునకు తీసికొనిపోయిరి.

శ్రీయుత కంభంపాటి సత్యనారాయణ, తల్లాప్రగడ దుర్గాప్రసాద రావుగార్ల కేసు

నిన్నటిదినము విచారణవాయిదా వేయబడియున్న, శ్రీయుతులు కం॥ సత్యనారాయణ, త. దుర్గాప్రసాదరావుగార్ల కేసు శ్రీ ఏలూరు సబు మేజస్ట్రేటుగారిచే మరల 10 వ తేదీకి వాయిదా వేయబడెను.

నరసాపురము తాలూకాబోర్డు సిబ్బంది జీతములలో కోతలు

ప్రభుత్వమువారు కోత హెచ్చుగానున్నది గాన తగ్గింపవలసిన దని సలహా నిచ్చుట

నరసాపురము తాలూకా బోర్డువారిచే నదరు తాలూకా బోర్డు సిబ్బంది తగ్గింపునుగురించియు జీతముల కోతనుగురించియు జేయబడిన సూచనల విషయములో ప్రభుత్వమువారి మధ్యనే తమ యభిప్రాయములను బోర్డువారికి దెలియపర్చుచు అధ్యక్షులవారికొక లేఖ వ్రాసియుండిరి. సదరు లేఖలో నరసాపురం తాలూకాబోర్డువారు తమసిబ్బందిని తగ్గించుకొను విషయములో, మద్రాసు లోకలు బోర్డు ఆక్టు 67 వ సెక్షనుక్రింద తమకున్న అధికారముల ప్రకారమే వర్తించియుండిరి గనుక సదరు సంబంధమైన సూచనలకు ప్రభుత్వమువారి అనుమతి యవసరము లేదనియు, గాని సిబ్బంది యొక్క జీతములను నూటికి 20 చొ॥ తగ్గింపవలెనను బోర్డువారి సూచన మిగుల కఠినముగాయున్నదనియు, అందువలన, అంతకన్న తక్కువ రేటుప్రకారముతగ్గించవలెనను సూచనను బోర్డువారి అంగీకారముకొరకు తీర్మానముకొరకు బోరు సమావేశమందు ప్రవేశపెట్టవలసిన దని అధ్యక్షులకు సలహాయిచ్చుచున్నామనియు వ్రాసియుండిరి.

ఏలూరు తాలూకా గ్రంథాలయ మహాసభ

శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారి యధ్యక్షతను జరుపబడుట

ఏలూరు, ఏప్రిలు 28:—

ఏలూరు తాలూకా గ్రంథాలయ మహాసభ నిన్నటి దినము మధ్యాహ్నము 2 గంటలకు వల్లూరు గ్రామములోని శ్రీ రామకృష్ణపరమహంస గ్రంథాలయ భవనమందు శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు గారి యధ్యక్షతను జరిగియుండెను. మధ్యాహ్నము రెండు గంటలకు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు గారును ఈ రోజునే జరిగిన శ్రీరామకృష్ణ పరమహంస గ్రంథాలయ వార్షికోత్సవమున కధ్యక్షులైన శ్రీయుత మాగంటి బాపినీడు గారును, ఆంధ్ర గ్రంథాలయోద్యమమందు పేరుగాంచిన తాలూకా గ్రంథాలయ సభ ప్రారంభోత్సవము జరుప వచ్చిన శ్రీయుత అయ్యంకి వేంకట రమణయ్యగారును వట్లూరు రేతెంచియుండిరి.

అనంతరము 4½ గంటలకు సభ ప్రారంభమయ్యెను. సభకు ఏలూరు తాలూకాలోని వివిధ గ్రామముల నుండియు, గ్రంథాలయోద్యమాభిమానులును, గ్రంథాలయ స్థాపకులును పెక్కండ్రు ప్రతినిధులు విచ్చేసియుండిరి.

అంతట శ్రీయుత కాళేశ్వరరావుగారు వట్లూరు పౌరుల తరపున సన్మానపత్రము సమర్పింపబడెను. అధ్యక్షులును, తగురీతిని సదరు స్వాగతమునకు ప్రత్యుత్తర మిచ్చిరి. తదనంతరము, ఆహ్వాన సంఘాధ్యక్షుడగు శ్రీయుత వేగుంట సుబ్బయ్యగారు లేచి తమ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును జదివిరి. పిమ్మట అధ్యక్షులు సభను ప్రారంభింపవలసినదని శ్రీయుత అయ్యంకి వెంకట రమణయ్యగారిని కోరియుండిరి.

అంత శ్రీయుత వెంకటరమణయ్యగారు లేచి తాను తలవని తలంపుగా నీ సభకు వచ్చియుంటిమనియు, ఆస్థలీ ప్రారంభోత్సవమును జరుప నుద్దేశింపబడిన శ్రీయుత ప్రొఫెసరు గోగినేని రంగనాయకులుగారి స్థానమును తనవంటివారి స్థానమందు తాను నిలుచుట సాహసమనియు నుడువుచు ప్రస్తుతము 127 గ్రామములన్న ఏలూరు తాలూకాయందు 19 గ్రంథాలయములు మాత్ర మున్నవనియు గాన యువకులందరు శ్రద్ధ తీసికొని, యెక్కువగా కృషిజేసి, గ్రంథాలయమును విరివిగా స్థాపించవలసి యుండుననియు, ఏలూరులోనున్న హిందూ యువజనసంఘ గ్రంథాలయమును కేంద్ర గ్రంథాలయముగా ఏర్పరచుకొని గ్రామ గ్రంథాలయము తమయొద్దలేని పుస్తకముల నటనుండి తెప్పించుకొనుచుండ వలెననియు, అన్ని గ్రంథాలయములు అన్నిపుస్తకములను కొనుట దుస్సాధ్యమనియు, గ్రంథాలయములకు చందాను ధనరూపముగా గాక, కృషికునివద్ద ధాన్యరూపమునకు, కార్మికునివద్ద క్రియారూపమగను తీసికొనినచో, యిచ్చువారికి సులువుగా యుండుననియు, యింకను సంచార గ్రంథాలయములు మ్యాజికులాంతరు ప్రదర్శనములు, పండుగలు మొదలైనవి జేసి గ్రంథాలయముల వాకర్షణీయములుగ నొనర్పవలసిన దని నుడివిరి.

అంతే సభ్యులవారు లేచి, తమ అధ్యక్షోపన్యాసమును గంభీరముగా యుపన్యసించిరి. వారి యుపన్యాసానంతరము, ఈక్రింది తీర్మానములు సభవారి యెదుట ప్రవేశపెట్టబడి, ఏకగ్రీవముగా యంగీకరింపబడెను.

* * *

వేగుంట సుబ్బయ్యగారి ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

గ్రంథాలయ ప్రతినిధులారా!

వట్లూరు గ్రామము మీకు సుస్వాగత మొసంగుచున్నది. మా గ్రామము తాలూకాలో నెనుగూడియున్న గ్రామములలో నొకటి. ఏ యుద్యమమందును పాల్గొని అనుభవముసంపాదించినవారముకాము. ఎందును ముందంజవేసిన గ్రామము గాదు. ధనమునందేమి, విద్యయందేమి, భాషాసేవయందేమి, దేశహితులలోనేమి, ఉత్సాహ యువకులలోనేమి, స్త్రీ విద్యయందేమి అన్నివిషయములందును వెనుకబడియున్న మీ సోదర గ్రామము మాది. ఇట్టి గ్రామమందు ఏలూరు తాలూకా గ్రంథాలయ మహాసభజేయ సాహసించితిమి. సభలుచేసి ఎరుగము. నాయకులను, మీబోటి సేవకులను సన్మానించు భాగ్యమును యితరులకు కలిగియుండి లేదు. ఇట్టి పరిస్థితులలో సభ జయప్రదముగా జరుగుటకు, మీ యందరి సహకారము సహాయమొసంగవలసినదని వినయపూర్వకముగా వేడుచున్నాను. వ్యవధిలేకపోయినను వేసంగిదినములు ప్రారంభించిన దినములలో పవిత్ర సంవత్సరాదినమున మీ రందరు మా ఆహ్వాన మందుకొనినందులకు వందనము లర్పించుచున్నాను. జిల్లా సభచేయవలెనని ఆశయుండెను గాని సాహసింపలేకపోతిమి. కొద్ది సేవతోనే తృప్తిపడవలసి వచ్చినది.

తాలూకా గ్రంథాలయములు

ఏలూరు తాలూకాలో మొత్తము 127 గ్రామములు కలవు 5,000 లు పైన జనసంఖ్య గలవి. 4 గ్రామములు 4,000 లు 5,000 మధ్య 4 గ్రామములు, 3000 లు 4,000 మధ్య 4 గ్రామములు, 2,000 లు 3,000 మధ్య 5 గ్రామములు 1000-కి 2,000 ల మధ్య 28 గ్రామములు, వెయ్యి పైనున్న గ్రామము లన్నిటిలోను గ్రంథాలయములు తప్పక యుండితీరవలెను. వెయ్యి క్రిందయున్న గ్రామములన్నిటిలోను పఠనమందిరములు పెట్టి సంచార గ్రంథాలయము ద్వారా ఆగ్రామములకు గ్రంథములు అందజేయవలెను. మన తాలూకాలో గ్రంథాలయము లెట్లున్నవో ఒకసారి సింహావలోకనము చేయుదము.

ఏలూరు తాలూకా గ్రంథాలయోద్యమమందు వెనుకబడలేదని చెప్పుటకు గర్వపడవలసినదే. ఆదర్శముగా అన్ని గ్రామములందును, గ్రంథాలయములందును సెలకొల్పకపోవుట విచారమే. దెందులూరు, పెదపాడు గ్రామాదులలో ఒకప్పుడు గ్రంథాలయములు బాగుగా పనిజేసి యిప్పుడు మూలబడి యుండుట విచారకరమైన సంగతే.

గ్రామ తగవులువచ్చి యీ పవిత్రసంస్థలు నాశనమగుట మిక్కిలి విచారకరము. చాటపర్రులో గ్రంథాలయములు కొంతకాలము సాగి ఆగిపోయి మరల ఉత్సాహ యువకులును దేశసేవకులు నగు మాగంటి సీతారామదాసు, మొదలగు వారల ప్రోత్సాహముచే పని చేయుచున్నందుకు సంతోషము. దీనికి కూడ స్వంత భవనము కలదు. దెందులూరు గ్రంథాలయమునకు స్వంత భవనమున్నను, వృద్ధిలోలేదు. కొవ్వలి పెద్దగ్రామము. ఉత్సాహయువకులు దేశసేవకులు అగు వడ్లపట్ల గంగరాజు మొదలగువారు గల గ్రామమది. ధనవంతులుగూడ అచ్చటగలరు. త్వరలో భవనము నిర్మాణమై అభివృద్ధిగలదని నేనాశించుచున్నాను. పోతునూరులో వాణీపఠన మందిరమునకు చక్కని భవనముగలదు. ఈభవనము నిర్మాణమునకు త్రిపురనేని మహాలక్ష్మమ్మగారు దానము జేసి కీర్తినిబడసిరి. ఈ గ్రంథాలయమన్ని సంస్థలకును మహాలక్ష్మమ్మగారికి మనతాలూకాపక్షమున వందనము లర్పింపవలసియున్నది. కొమ్మారెడ్డి రామయ్యగారు గ్రంథాలయమునకని ఒక ఎకరము భూమి దానము చేసిరని వినుటకు సంతోషము. వారికిని మన వందనము లర్పింపవలసియున్నది. గుండుగొలనులో గ్రంథాలయమునకు స్వంతభవనము కలదు. అది యువకులకు కేంద్రస్థానమై చాల యుపయోగముగా యున్నది. అచ్చట వైద్యాలయము, సహకారసంఘమును గలదు. చిన్నగ్రామమైన పునుకొల్లు గ్రామ గ్రంథాలయ మెంత బాగుగ పనిచేసినదో చెప్పవలసిన పనిలేదు.

హిందూయువజనసంఘము ఆంధ్రదేశములో యుత్తమగ్రంథాలయములలో నొకటియై స్వంతభవనమున దినదినాభివృద్ధి గాంచుట మీ కందరకు తెలిసినది. అది మీరు ప్రతిదినము చూచునది గాన మీకు చెప్ప నక్కరలేదు. ఏలూరుకు అల కారము ఆంధ్రదేశము గర్వపడవలసిన సంస్థ శ్రీమాతే గంగరాజుగారి విద్యాభిమానమునకు, దానమునకు మరువరాని చిహ్నము. మనపల్లెటూళ్ల గ్రంథాలయాభివృద్ధికి హిందూ యువజన సంఘ గ్రంథాలయ మెంతయో తోడ్పడగలదు. దాని సహాయమున కెన్నియో ఎదురుచూచుచున్నవి. ఈ గ్రంథాలయమును గూర్చి యింకను వివరముగ గ్రంథాలయ ప్రతినిధి చెప్పగలరు. గ్రంథాలయ యుద్యమమునం దభిమానము గలవారందరును గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడవలసిన మార్గ మాలోచింపవలసినది. మా గ్రామము మిమ్ములను రప్పించినందుల కేదైన చక్కని కార్యక్రమమును పూనుకొందుము గాక. ఈ కాలము గ్రంథాలయావశ్యకతనుగూర్చి ప్రబోధించుకాలము పోయినది. గ్రంథాలయము లెట్లు పనిచేయగలవు? ప్రజలకెట్లు తోడ్పడగల వను విషయములే మనల నిప్పు డాకర్షించుచున్నది. గ్రంథాలయాభిమానులారా! ఒక్కసారి మన దేశస్థితిని గమనింపుడు. జర్మనీ, డెన్మార్కు, జపాన్ దేశములలో నూటికి నూర్గురు చదువగలవారున్ను, ఒకప్పుడు సరస్వతీ నిలయమై ఆచార్య పీఠమధిష్ఠించిన, యీ దురదృష్ట భారతదేశమున తమిళ, మహారాష్ట్ర గుజరాతి వంగరాష్ట్రములలో ఎన్నియో దినపత్రికలు అభివృద్ధిగా వించుట, ఆంధ్రులకు ఒక్కటియైన ఆంధ్రపత్రికకు 5000 చందా దారులు ఉన్నారో లేరో యను సంశయము, మాంచెస్టరు గార్డియన్ హైమ్సుకు పోలిన కృష్ణాపత్రిక తనపాట్టను తాను పోషించుట దుర్లభమగు చున్నది. భారతి, గృహలక్ష్మివంటి చక్కని సచిత్ర మాసపత్రికలకు లెగి నపోషణరొ లేకుండె. ఎవరయినను గ్రంథముబ్రాసిన ఉచితముగా అడుగువారే గాని, కొనువారు లేరే! భాషకు అభివృద్ధిఎట్లు? దేశమునకు ముక్తి ఎట్లు? నివృత్తి మార్గ మేది? రండి ఆలోచింతము. నడుముకట్టుడు పనిచేయుదము. విద్యార్థికి తోడ్పడెదము. భాషసేవ చేయుదము. పత్రికా పఠనము పెంపొందించెదము.

కవులను, గ్రంథకర్తలను ప్రోత్సహించెదము గ్రంథాయములయభివృద్ధిలోనే యవి యన్నియు వచ్చునని నేను వేరుగ చెప్పనేల గ్రంథాలయములకు పంచాయితి బోర్డులవారు, యూనియను బోర్డులవారు సహాయము చేయవలసి యుండును. గ్రామపంచాయితీలలోనుండి గూడ గ్రంథాలయములు సహాయమున కర్హతే చెందినవి. దేవునిసొమ్ముగూడ సరస్వతికి ఖర్చుపెట్టుటధర్మమే. ఇంకను అనేక విషయములు కలవు. అవన్నియు అధ్యక్షులకు ప్రారంభోపన్యాసులకు, మీకును వదలివేయుచున్నాను. నేడు మహాసభకు మేము కోరినంత మాత్రమునే అంగీకార మిచ్చిన దేశభక్తులును, త్యాగులును, గ్రంథకర్తలును అగు అయ్యదేవర కాళేశ్వరరావు గారికి వందనము లర్పించు చున్నాము. వారు సభాధిపత్యము వహించుట మాయదృష్టము. వారిని మీయందరి పక్షమున అధ్యక్ష పదవిని అలంకరింపుమని ప్రార్థించు చున్నాను. సభను ప్రారంభించుటకు పూర్వము గోగినేని రంగనాయకులు గారిని ఆహ్వానించితిమి గాని వారు అనారోగ్యముచే రాజాలక పోయిరి. వారిస్థానే గ్రంథాలయోద్యమమునకు పితామహుడగు శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్యగారు తెరచెదరు. వారు మనగ్రామమునకు వచ్చుట నిజముగా మనయదృష్టమైయున్నది. మరొకసారి మీకందరకు స్వాగతము సమర్పించుచు మాగ్రామము వచ్చినందులకు వందనము లర్పించు చున్నాను.

* * *

శ్రీయుత కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షోపన్యాసము

తమ తాలూకావంటి ప్రతిభా సమన్వితమగు తాలూకాయొక్క గ్రంథాలయ మహాసభకు నన్ను ధ్యక్షునిగా పిలిచినందులకు ముందుగా కృతజ్ఞతాభివందనము లర్పించు చున్నాను. ఇంతవరకు మీ తాలూకాయందు సరిగా పని చేయుచున్న 16 గ్రంథాలయము లున్నవని తెలిసికొని చాల సంతోషించితిని కాని, అవి చాలవు. ప్రతి పల్లెయందును యొక పఠనమందిరమును, కనీసము 500 మందికి పైన జనసంఖ్య గల పల్లెలందు ఒక గ్రంథాలయమును తప్పక నెలకొల్పవలసిన దని ఈతాలూకా మహాజను లందరను నేను ప్రార్థించుచున్నాను. ప్రస్తుత పరిస్థితులలో మన మెదుర్కొనవలసిన ముఖ్యాతిముఖ్యము లగు సమస్యలలో సామాన్యజనుల విద్యగూడ యొక కష్టతరమగు సమస్యయై యున్నది. సాధారణ ప్రజల సహాయము లేనిదే స్వరాజ్యము రానే రదు. ఒకవేళ వచ్చినను, వారు విద్యాహీనులైనచో ఆ స్వరాజ్యమును విద్యలేనిదే సరిగా నిర్వహించుకొనజాలరు. ఇకముందు సాధారణ ప్రజలే మన ప్రభుత్వమును కొనసాగించెదరు. గ్రామములందున్న విద్యావిహీనతను బోగొట్టుటకు గ్రామపాఠశాల లెంతముఖ్యమో గ్రామమందలి అజ్ఞానమును బోగొట్టుటకును, జ్ఞానము, పరోపకారత, దేశాభిమానము జనింపజేయుటకును గ్రంథాలయములంత అవసరములైయున్నవి. అంతవరకు ఆంధ్రగ్రంథాలయోద్యమ మాంధ్రదేశమందు జేసినసేవ మీ రెల్లరెఱింగియేయున్నారు. ఇంతవరకు ఆంధ్రదేశగ్రామములలో నున్న ప్రతి గ్రంథాలయమును విజ్ఞానమునకును, అభివృద్ధికిని కేంద్రమనుటయేగాక, దేశమందారోజు కారోజు జనించుచు కలవరపెట్టుచున్న వివిధ సమస్యల గురించి తెలిసికొనుటకు తద్గ్రామవాసులకును యితరులకును ఎట్లు హేతుభూతమైయున్నవియో నేను జెప్పనవసరములేదు. ఇదేగాక దేశసేవా నిరతులగు ఆంధ్రయువకులు దేశసేవకొరకు ప్రమాణదీక్షగైకొనిన పుణ్యస్థలములుగ పరిణమించిన గ్రంథాలయముల నెన్నిటినో నేనెరుగుదును. ఆంధ్రదేశమందు అందు ముఖ్యముగా సముద్రతీరమందున్న జిల్లాయందు నెలకొల్పబడిన, అసంఖ్యాకములగు గ్రామగ్రంథాలయములు, పఠనమందిరములలో ఆంధ్రులలో దేశాభిమానమును, సంఘసేవయు, ఎక్కువగజీవించుటకు కారణమై, చివరకు యువకులేగాక, నారీమణులైతము వేనకువేలు దేశముకొర కఖండ త్యాగమొనర్చుటకును, అసాధారణ కష్టముల నవలీలభరింప జేయగల్గుటకును కారణములని నేను నుడివినచో నతిశయోక్తి కానేరదు.

ఈ గ్రంథాలయములే మనజిల్లాలలో సంఘ సంస్కారమునకును అస్పృశ్యతానివారణోద్యమమునకును విరోధభావము లేకుండ జేసినవనిన సందేహము లేదు.

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమము

1914 వ సంవత్సర ప్రాంతముల నుండియు ఆంధ్రులలో నూతన వికాసము జనించి ఆంధ్రోద్యమము ప్రారంభింపబడిన వెను వెనుకసె ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమముగూడ ప్రారంభమయ్యెను. గ్రంథాలయాభివృద్ధి విషయములో పరికించిన భారతదేశములో బరోడా గ్రంథాలయోద్యమమునకు తరువాత ఆంధ్రగ్రంథాలయోద్యమమే ద్వితీయస్థాన మలంకరింపదగినదియున్నది గాని దేశభక్తి సంఘసేవల నుద్దీపింపజేయుటయందేమి సాంఘిక జీవన మలవడజేయుటయందేమి మన గ్రంథాలయోద్యమము జేసిన కృషితోపాటి భారతదేశమందే యితర గ్రంథాలయోద్యమమును జేసియుండలేదు. ఆ విషయమున మన గ్రంథాలయము లగ్రస్థాన మలంకరించుచున్నవనిన సత్యదూరము లేదు. బరోడా రాజ్యమందలి గ్రంథాలయోద్యమ మచటి ప్రభుత్వ సహాయసంరక్షణలక్రింద వ్యాపించినది గాని మన ఆంధ్రదేశమందన్నచో స్వార్థరహితులగు ఆంధ్రయువకుల కార్యదీక్షయు ఆంధ్ర మహాజనుల ఆదర భావములే గ్రంథాలయోద్యమవ్యాప్తికి పట్టుగొమ్మలైయున్నది. ఈతరువాత కొలదిసంవత్సరముల నుండియు మద్రాసు ప్రభుత్వముగూడ గ్రంథాలయములకు కొద్ది సహాయము జేయుటకు తమ యంగీకారము సూచించుచున్నాను. వారివలన ధనసహాయమును పొందనుద్దేశించు గ్రంథాలయముల స్వాతంత్ర్యము నరికట్టు నియమావళుల నెన్నిటినో ఏర్పరచుటవలన స్వాతంత్ర్యాభిలాషులగు గ్రంథాలయోద్యమ ప్రచారకులు కొద్ది ధనసహాయమురాకపు తమ స్వేచ్ఛను అమ్ముకొనుట కంగీకరించుటలేదు.

ప్రథమ దశలిలభారత గ్రంథాలయ మహాసభను 1919లో మద్రాసునందలి గోఖేలు భవనములో జరుపుటకు పూనుకొని జరపించినవారు, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారే యయున్నారు. పిమ్మట రెండవ అఖిలభారత గ్రంథాలయమహాసభకూడ 1923 సం॥ లో, కాకినాడయందే శ్రీయుత ఎం. ఆర్. జయకరుగారి అధ్యక్షతను జరిగియుండెను. ఆ సభయందే అఖిలభారత గ్రంథాలయ సంఘ మేర్పరుపబడి సదరుసంఘ నిర్వహణమున కవసరమగు నియమావళి గూడ ఏర్పరుపబడెను. అప్పటినుండియే అఖిలభారత గ్రంథాలయమహాసభ ప్రతిసంవత్సరము భారతదేశములో ఎచటనో యొక్కచోట జరుపబడు చున్నది. అప్పటినుండియే గ్రంథాలయోద్యమ మఖిలభారతయుద్యమముగా పరిణమించినది.

ఈ తరుణములో ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమమునకు, జన్మదాతయు, ఆ యుద్యమమునకే తన సర్వస్వము ధారపోసిన దేశసేవకుడు నగు, కీర్తిశేషులగు శ్రీయుత సూరి వేంకటనరసింహశాస్త్రిగారి అకాలమరణము, ఆంధ్ర గ్రంథాలయోద్యమమునందు తీరరాని కొరంత ఏర్పడచినదనిన సందియములేదు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కల్గునుగాక.

ఈ సందర్భములోనే జెప్పనున్న మరొకవిషయ మప్రస్తుతమును, అపేశాపూరితమును గాదని మీరు గుర్తింపగలరు. మద్రాసు గ్రంథాయసంఘ కార్యదర్శియు, మద్రాసు యూనివర్సిటీ గ్రంథాలయములో లైబ్రేరియనగు శ్రీయుత ఎస్. ఆర్. రంగనాథముగారు తామిటీవల రచించిన గ్రంథాలయ శాస్త్రమునందలి "ఐదుసూత్రములు అను పుస్తకమందు ఆంధ్రదేశ గ్రంథాలయములను గురించి నిందాపూర్వకమయినట్టియు, అనవసర మైనట్టియు, అసత్యమైనట్టియు వ్రాతలు వ్రాసియున్నారు. వారిపుస్తకమం దొకచోట ఇంకను మనము దక్షిణమున కేగినచో ఆంధ్రదేశమున కేనుదుము. అట 1920-20 సంవత్సరముల మధ్య కుప్పతిప్పలుగ ప్రారంభింపబడి పిమ్మట దేశమంతయు కలవరపెట్టు చుండిన రాజకీయోద్యమములందు చిక్కువడి కలిగి జీవమును గోల్పోయి నామమాత్రావశేషముగ మిగిలియున్న కొన్ని గ్రంథాలయ శిథిలములను గాంచగల్గుదుము." అని వ్రాసియున్నారు.

శ్రీయుత రంగనాథముగా రిట్టి అసత్యపు వ్రాతల నెట్లు వ్రాసినారో యూహింపజాలకున్నాను. వారింతవర కెన్నడును ఆంధ్రదేశమును జూచి యుండలేదు. సరిగదా వారికి గ్రామగ్రంథాలయ నిర్వహణము దమభవనమూడ శూన్యము. వారొకవేళ గ్రంథాలయములయందుండెడి పుస్తకముల జాబితాలు వ్రాయుటయందు ప్రజ్ఞ గలవారే కావచ్చును. కాని గ్రంథాలయోద్యమ యుద్దేశములను వాని యుపయోగములను సరిగా అర్థముజేసికొనలేదనిమాత్రము నేను జెప్పగలను. గ్రంథాలయములు వానిజన్మలను సార్థకపర్చుకొనవలెననినచో అవి ప్రజలకు దేశమందావిర్భవించుచున్న వివిధ సమస్యల గురించిన జ్ఞానమును వ్యాప్తిజేసి ప్రస్తుతమువంటి క్లిష్టపరిస్థితుల వారియందు దేశసేవయందుత్సాహము నుద్దీపింప జేయగల్గినవిగా నుండవలయును. అటులని గ్రంథాలయములందు వ్యవసాయ వైద్యము, నీతిశాస్త్రము మొదలగు యితరవిషయములను తెల్పు పుస్తకములకు వార్తాపత్రికలు మొదలగు వానికి తావుండగూడదనియు గ్రంథాలయోద్యమ ప్రచారకులు యిట్టి విషయములనుగురించిన జ్ఞానమును ప్రజలలో వ్యాపింప జేయనవసరము లేదనియు నా యభిప్రాయ మెంత మాత్రమును కాదు, కాని దేశమంతయు రాజకీయాందోళనమువలన తల్లక్రిందగుచు దేశీయులందరు స్వాతంత్ర్యముకొరకు కృషి సలుపుచున్నపరిస్థితులందు గ్రంథాలయములయందు జదువు ప్రజలు అందలి అలమారులయందలి కొయ్య, గాజు అద్దములవలెనే చేతనరహితులుగను, తమచుట్టును ప్రజ్వరిల్లుచున్న దేశీయ భావమునుండి, సంబంధరహితులుగను యుండెదరని, శ్రీయుత రంగనాథముగారు తలంచినచో, ఎంత యసంగతమో, మీరే యోచించుకొనవలసియున్నది. ఇట్టిపరిస్థితులందు, కుప్పతిప్పలుగ బయలుదేరిన ఈగ్రంథాలయములు రాజకీయవాతావరణమువలన ఆవరించుబడినందులకు, వానిని నిందించవలసిన అవసర మిసుమంతయు లేదని స్పష్టముగ దెల్పుచున్నాను. అదియునుగాక, పూర్వము బయలుదేరిన అసంఖ్యాకములగు గ్రంథాలయములబాపతు కొన్ని శిథిలావశేషములు మాత్ర మిప్పుడు కనబడుచున్నవను వారి వ్రాతలు నిరాధారములు. ఆంధ్రదేశమంతటను ప్రజ్వరిల్లిన దేశభక్తి, గ్రంథాలయములను, పఠనమందిరములను ఆహుతి గొనుటకు మారుగా వానియందు నూతన తేజమును జనింపజేసి, ప్రజలకు రాజకీయములను బోధించు పాఠశాలలుగ మార్పు జేసినవని వారెరిగియుండరు. ఇంకను పరిశీలించినచో ఆంధ్రదేశమునందలి ప్రతి గొప్ప పట్టణమునందును కనీసము స్వంతభవనములుగల గ్రంథాలయములు అరడజనుకు తక్కువ గాకుండుటయు ఆంధ్రదేశమందలి బెజవాడ మున్నగు పట్టణములయందలి పురపాలక సంఘములు స్వంతముగా గ్రంథాలయముల నేర్పరచుటయేగాక యితరగ్రంథాలయముల కెట్లు ధారాళముగ లిచ్చుచున్నదియు అన్నిటికన్న మన గ్రామములయందలి అత్యధిక సంఖ్యగల గ్రంథాలయములను మనదేశమందుగ్రంథాలయోద్యమ మెట్టి యుత్తమస్థితియందున్నదియు జెప్పకయె చెప్పుచున్నవి. పై విషయములనుబట్టి 10 సంవత్సరములక్రింద అనగా రంగనాథముగారు కుప్పతిప్పలుగ గ్రంథాలయములు జనించినవి అని చెప్పిన కాలమందు మన గ్రంథాలయము లే స్థితి యందుండెనో యిప్పుడును ఆస్థితియందే యున్నదని జెప్పక తప్పదు. గాన యిట్టి తప్పువ్రాతలను తమ గ్రంథమునుండి తీసివేసి గ్రంథమును కల్మష రహితముగ జేయుదురు గాక యని శ్రీయుత రంగనాథముగారిని నేను కోరుచున్నాను.

ఇక గ్రామగ్రంథాలయములు నెరవేర్పవలసిన కర్తవ్యమును గురించి జెప్పవలసియున్నది. గ్రామగ్రంథాలయము ప్రజలలో విజ్ఞానమును పెంపొందించు సరస్వతీ ఆలయములుగ మారుటయేగాక, నిర్మాణ కార్యక్రమమందుగూడ అధిక తరమగు భాగము దీసికొనవలసి యున్నది. ప్రత

ఇక గ్రంథాలయములు దెప్పింపవలసిన పుస్తకముల విషయమై జెప్పవలసియున్నది. గ్రంథాలయములు కొన్ని పురాణములు, ప్రబంధములు మితిశేషములు, ప్రతికల్పములు మున్నగువానితో తృప్తినొందుచుండుదు. నవదేశమును మనము నవీన విషయములలోగూడ తయారు చేయవలసి యున్నది. అటులని మన అధ్యాత్మికసంపద గోల్పోవలెనని నా అభిప్రాయముగాదు. ప్రస్తుతము ప్రపంచము నితరదేశములయందు దుండెడి నవీన విషయములలో యుత్తమమైనవాటి నన్నిటిని గ్రహించి వానినిగూడ గలుపుచు భావిదేశభాగమును నిర్మింపవలసి యున్నది. గాన అందులకై గ్రామవాసులు గూడ నవీన విషయముల గురించిన జ్ఞానమును పొందవలసిన అవసరమున్నది. గాని మన మాతృభాషయగు ఆంధ్రమున నవీన విషయములను గురించి తక్కిన్ని గ్రంథము లుండకపోవుట గొప్పలోటుగా తోచ్చినవుకా తప్పదు గాని ప్రతి గ్రంథాలయము ఉన్నతస్థాయికైన వానిని దెప్పించి యుపయోగింపవలసియున్నది. అట్టిపుస్తకములు వ్రాయు గ్రంథకర్తలకు ఆంధ్రులు ప్రోత్సాహ మీయవలసియున్నది. ఈ విషయములో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారు ఆంధ్రమున నవీనవిషయములను గురించి దొరకు గ్రంథముల జాబితా నొకటి తయారు జేసి, ప్రతిగ్రంథాలయమునకును అందించిన ఎక్కువ యుపయోగముగ **యుండును.**

ఆంధ్రదేశమందు ప్రతిపల్లెయందును గ్రంథాలయములను పవనమందిరములను స్థాపించి వానిని విజ్ఞానమును దేశభక్తిని వెజబ్బు కేంద్రములుగ నొనర్పవలసిందని నేను మరల ఆంధ్రయువకులను హెచ్చరించుచున్నాను. చైనా స్వాతంత్ర్య విజయమునకు ఆ దేశమందలి యువజనోద్యమమే మూలకారణము. చైనాయువకులు తమదేశమందుండెడి జనసామాన్యమందు అనగా కార్మికులు రైతులు స్త్రీలు మున్నగువారియందు విద్యను వ్యాపింపజేయవలెనని కంకణము గట్టుకొని వేసవి కాలపు పాఠశాలల నేర్పరచియు యువవ్యాసములు లిప్పించి యు వ్యాధికులాంతరు ప్రదర్శనములనొసంగియు అనేక విధముల ప్రయత్నించియుండిరి. దేశమందంతటను సుశోభిత్కృష్టమగు కృషి సల్పియుండిరి. తత్ఫలితముగ చైనాయందలి జనసామాన్యమంతయు దృఢ సంకల్పులగు దేశభక్తులుగ పరివర్తనమొందగ 48 కోట్లు జనసంఖ్యగల చైనాదేశము సుమారు రెండుసంవత్సరములలో స్వాతంత్ర్యపరులగు యుద్ధనాయకులనుండియు దేశమందంతటను అరాజకము పరస్పర కలహముల పెంపొందించుటయే ముఖ్యోద్దేశములుగా గల యితర దేశప్రభుత్వములకు బ్రటిలనుండియు విముక్తి కొందియే కోట్లమంది ఖైదై, చైనాదేశమునందంతటను జోమింపాంగు అనబడు జాతీయ ప్రభుత్వము క్రిందకు దీసికొని రాగల్గిరి. ఆంధ్ర యువకులు గూడ వారి మార్గమునే అవలంబించి, జ్ఞానదీపికను దేశమునందన్ని మారుమూలలకును గొంపోయి అజ్ఞానాంధకారమును రూపుమాపెదరుగాక యని ఆదేశించుచున్నాను.

తీర్మానములు

(1) అఖిలభారత గ్రంథాలయోద్యమమునకును ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమమునకును, నాయకులగు శ్రీ సురిశేట్కట నరసింహ శాస్త్రిగారి అకాలమరణమునకు ఈ సభవారు చింతిల్లుచు, వారి కుటుంబసువారికి తమ సానుభూతిని దెల్పుచున్నారు. శ్రీవారి పటమును, గ్రంథాలయములయందుంచవలెనని ఈ తాలూకాయందున్న గ్రంథాలయములవారి నీ సభవారు కోరుచున్నారు.

(2) ఈ తాలూకాయందున్న గ్రామములన్నింటియందును, గ్రంథాలయములను, పవనమందిరములను స్థాపింపవలెనని ప్రజల నీ సభవారు హెచ్చరించుచున్నారు.

3. ఈ తాలూకాయందు ధర్మ గ్రంథాలయోద్యమవ్యాప్తికై తాలూకా బిల్లాబోర్డులవారును, పంచాయతీలును సహకార సంఘములును ధనాఢ్యులు విరివిగా తోడ్పడవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

4. (క) మద్రాసు గ్రంథాలయ సంఘమువారిచే ప్రచురింపబడిన "గ్రంథాలయ శాస్త్రమునందైదు సూత్రములు" అను గ్రంథమునందు ఆంధ్రదేశము నందున్న గ్రంథాలయోద్యమమును గూర్చి నిరశన వాక్యముల వ్రాసినందుల కీ సభవారు చింతిల్లుచున్నారు. (ఖ) మరియునట్టి వాక్యములను ఆ గ్రంథమునుండి తొలగించి, ఆంధ్రులకు జేసిన అన్యాయమును సవరించుకొనవలసినదని మద్రాసుగ్రంథాలయ సంఘమువారి నీ సభవారు వినయ పూర్వకముగా ప్రార్థించుచున్నారు.

5. (క) రాజమహేంద్రవరం రాజ్య లిఖిత గ్రంథముల పట్టిక ప్రచురించుచున్నందులకును, ఆంధ్రమున గ్రంథములు వ్రాసినందులకై బహుమతు లిచ్చుచున్నందుకును, ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు వారిని ఈ సభవారు అభినందించుచు, వారు త్వరలో ప్రజాసామాన్యమున విద్య విరివిగా వ్యాపింపజేయవలెనని కోరుచున్నారు.

(ఖ) మరియు ఆంధ్రదేశమందు వివిధ గ్రంథాలయముల గ్రంథముల పట్టికల నెట్టు తయారు చేయుచున్నారో పరిశీలించి, అందుండు లోటుపాట్లను తెలియజేసి, ఉత్తమ మార్గమును సూచించమని ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు వారి నీ సభవారు ప్రార్థించుచున్నారు.

6. పంచాయతీ గ్రంథాలయముల కితర గ్రంథాలయములకు వలెనే విరివిగా విరాళము లిప్పించవలసినదిగా మద్రాసు ప్రభుత్వమువారి నీ సభవారు కోరుచున్నారు.

7. 1860 సం॥ 21 నెం॥రు ఆక్టు ప్రకారము ధర్మగ్రంథాలయములను రిజిష్టరీచేయుటకు చెల్లించవలసిన ఫీజును రద్దుచేయించి సహాయముచేయవలసినదని ప్రభుత్వమువారి నీసభవారు ప్రార్థించుచున్నారు.

8. (క) పోనుమూరులో నాణీపవనమందిర నిర్మాణమునకై రు 6000/- భూరివింశతి మిచ్చి తమ విద్యాభిమానమును నల్లడించిన దాతయగు శ్రీమతి త్రిపురసేని మహాలక్ష్మమ్మగారికి ఈ సభవారు వందనము లర్పించుచు దానముచేయువారిని ముఖ్యముగా స్త్రీలను ఈమె యుత్తమ మార్గ మవలంబించమని హెచ్చరించుచున్నారు.

(ఖ) కొమ్మాలెడ్డి రామయ్యగారు నాణీపవన మందిరమునకు ఒక ఎకరముభూమిని దాన మిచ్చినందులకు ఈ సభవారు వందనము లర్పించుచున్నారు.

9. (క) జిల్లాగ్రంథాలయసభను సమావేశపరచవలసిన దని ఏలూరు హిందూ యువజనసంఘమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

(ఖ) పశ్చిమ గోదావరిజిల్లాకు ఏలూరు హిందూ యువజనసంఘమును కేంద్ర గ్రంథాలయముగా నేర్పరచి, జిల్లాయందు గ్రంథాలయోద్యమ వ్యాప్తికై కృషి సల్పవలెనని ఈసభవారు కోరుచున్నారు.

10. (క) ఈ తాలూకాయందు ధర్మగ్రంథాలయోద్యమము నడుపుటకుగాను ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘముయొక్క శాఖగా "ఏలూరు తాలూకా గ్రంథాలయసంఘము"ను స్థాపించుటకై ఈ సభవారు తీర్మానించుచున్నారు.

(ఖ) ఇతరులను చేర్చుకొనుటకును తమనిబంధనలను ఏర్పరుచుకొనుటకును, అధికారముతో ఈ క్రింద వారిని ప్రథమ కార్యనిర్వాహకవర్గముగా ఏర్పరచడమైనది.

అధ్యక్షులు:—మాగంటి బాపినీడు చౌదరిగారు.

ఉపాధ్యక్షులు:— సోమంచి సీతారామయ్యగారు, కళ్లి చిట్టి అబ్బాయినాయుడుగారు, మోతే నారాయణరావుగారు, ఖాజా సాహేబు అబ్దులు రహిమానుగారు, శ్రీమతి ముల్పూరు చుక్కమ్మగారు

కార్యదర్శులు:— నరహరిశెట్టి రంగారావు, కలపర్తి సీతారామచంద్రరావు గార్లు.

యితర సభ్యులు :—మ. వెంకట చినరాజు, కొండ పచ్చిరాజు, కొమ్మన పెదరామకృష్ణయ్య, నోరి వెంకట్రామయ్య, కంభంపాటి నాగయ్య, గారపాటి పెదకనకయ్య, సామవేదం సత్యనారాయణ, మాగంటి రాఘవేంద్రరావు, వడ్లపట్ల రంగరాజు, రాయుడు గంగయ్యగార్లు.

11. రాబోవు సంవత్సర మీసభను ఏలూరు ఫిర్కాయందు జనపుటకు శ్రీయుత మాగంటి బాపినీడుగారు చేసిన ఆహ్వానమును అంగీకరించనైనది.

* * *

స్వాగతపత్రము

స్వార్థ త్యాగులను ఆంధ్రనాయకులను, దేశభక్తులను ఏలూరు తాలూకా గ్రంథాలయ మహాసభాగ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారికి:—

మహాశయా! నేడు మా గ్రామము ధన్యమైనది. మేము ధన్యులమైతిమి. ఈ మహాసభా సందర్భమున మా ఆహ్వానమందుకొని తాము విచ్చేసినందులకు మా ఆనందమున కంతు లేదు. మీకు మా హృదయపూర్వక స్వాగతము. మా సుస్వాగతము ప్రేమపూర్వకముగ అందుకొనుడు.

ప్రజాబంధూ! ఆంధ్రదేశమందు ప్రజాసేవ మీరెంతకాలము నుంచియో చేయుచున్నారు. న్యాయవాది వృత్తియందుండినను మీరు పాల్గొన్నవని వుద్యమము లేదు. వెళ్లని సభలేదు. సంఘసంస్కరణమందు అస్పృశ్యతా నివారణయందు మీరు ఎంతకాలమునుంచియో పాల్గొనుచున్నారు. అందుకు మీ విశాలహృదయమే కారణము. గ్రంథాలయోద్యమమందు మీరెంతయో కృషిచేసియున్నారు మీసేవ అద్భుతము. మీ త్యాగము అపారము. మీబాహ్యచిహ్నములు, వృద్ధ చిహ్నములుగా ప్రజలను మోసగించును గాని, మీ ఉత్సాహము, మీ సంకల్పము, మీ ఆశయములు మాత్రము మిమ్ములను చిరకాల యువకులుగా చేయుచున్నవి. విజ్ఞానచంద్రికామండలి స్థాపకులలో నొకరై వివిధ గ్రంథములు రచియించి తెలుగుభాష కెంతయోమహోపకారము చేసియుండిరి. భాషాసేవకు, జాతీయ జ్ఞానమునకు సంఘసంస్కరణముతోనే మీరు ప్రఖ్యాతిబడుటే కాకుండ మీరు రైతు బాంధవులు. మీరు రైతుబిడ్డ. రైతులయందు మీకుండు ప్రేమ యభిమానము అపారము. ఇట్టి మీబోటి మహాపురులను, భాషాసేవకులను రైతు బాంధవులను మీకు స్వాగతమొసగ మహాభాగ్యము గలినందులకు మేము ధన్యులమైతిమి. భగవంతుడు మీకు ఆయురారోగ్యము లిచ్చుగాక.

ఇట్లు సమర్పించు విధేయులు,
వట్లూరు పౌరులు,
వట్లూరు, 27-3-36.

అమ్మకములు అండ్ సర్వీస్

మావద్ద అన్నిరకముల మోటారు మరమ్మతులకు తగిన ఏర్పాట్లు గలిగి మంచి అనుభవశాలురగు వారిచే నడుపబడుచున్నవి.

సులేమాన్ హాజీ అబ్దుల్లా
అమెరికన్ షాప్, బెజవాడ

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

అన్నదానము

నెల్లూరు, ఏప్రిల్ 7:—

శ్రీయుత విస్వాసం శ్రీనివాస రావుగారు (600) ఆరువందల బీదలకు అన్నదానము చేసినారు.

బక్రీదు

నెల్లూరులో బక్రీదు శాంతముగా జరిగినది.

నీరు లేకపోవుట

కొళాయిలలో నుండి వచ్చునీరు కొన్నిగంటలమాత్రమే వచ్చుచున్నది. కారణమేమనగా పెన్నాపదిలో నీరు లేనందునన్ను, కొళాయిలకు నిర్మించిన బావులలోని నీరు పురమునకు చాలనందున ఈప్రకారముగా చేసినారట.

బెజవాడ

(హిందీలోహరికథ)

శ్రీ చేకి పీరబ్రహ్మముగారు శ్రీరామనవమి రోజున తులసీరామాయణములోని సీతాకల్యాణమును శ్రీశోభనాద్రీశ్వర రైసుమిల్లునందు హిందీలో హరికథగా చెప్పిరి. నగరమునందలి వర్తకశిఖామణులే గాక ఈ కథవినుటకై కొంతమంది మార్వాడీలు మహారాష్ట్రీయులు మొదలగు ఉత్తర హిందుస్థానికులు పైతము విచ్చేసి పరమానందభరితు లైరి.

ఈ కథను జెప్పించుటకై తోడ్పడిన హిందీ భాషాభిమాను లగు శ్రీయుత అద్దేపల్లి వేంకటసరవాథరామ శేషయ్య గారికి, శ్రీశోభనాద్రీశ్వర రైసుమిల్లు యజమానులకును అందు ముఖ్యముగా శ్రీయుత్తం వేంకటస్వామిగారిని మూసభ తరపున కృతజ్ఞతా నేకవందనము లర్పించుచున్నాము.

బెజవాడ నగరమున ఇంకను కొన్ని హిందీ హరికథల జెప్పించుటకును, హిందీ ప్రచారాభివృద్ధికి దోడ్పడుటకును వర్తకసంఘమువారు సంకల్పించుచున్నటుల తెలియు చున్నది.

దీనపాటి వేంకట సుబ్బారావు
కార్యదర్శి
హిందీప్రచారసభ ఆంధ్రశాఖ

మచిలీపట్నం

(స్వకీయవిలేఖరి)

శ్రీరామనవమి ఉత్సవములు

మచిలీపట్నం, ఏప్రిలు 6:—

మామూలుగనే ఈ సంవత్సరముకూడా శ్రీరామనవమి ఉత్సవములు పట్నములో పలుచోట్ల అతిశైభవముగ జరుపబడెను.

బార్ అసోసియేషన్

నీలం జగన్నాథరావునాయుడుగారు బారు అసోసియేషనుకు అధ్యక్షులుగను తురగా లక్ష్మీనరసింహారావుగారు కార్యదర్శిగను ఎన్నుకొబడిరి.

జిల్లాబోర్డు

బందరు సర్కిలు జిల్లాబోర్డుస్థానమునకు సుప్రసిద్ధ వైశ్యకుటుంబమునకు చెందినటువంటిన్నీ వర్తకశిఖామణు లైనటువంటిన్నీ తటవర్తి నాగపోతరావుగారున్ను మ్యానిసిపల్ వైరుమన్‌గా లైన నీలం జగన్నాథరావు నాయుడుగారున్ను పోటీచేయుదురు.

గంటసాల కేసులప్పీలు

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, నరసింహంగార్లు జిల్లాకోర్టులో చేసిన అప్పీలు నిన్నటి రోజున బయ్యర్సు దొరగారి ఎదుట విచారణ జరిగెను. గాదిరెడ్డి రామయ్యనాయుడుగారు ముద్దాయిలతరపున వాదించిరి. తీర్పుకు 11 వ తేదీనాటికి వాయిదావేసిరి.

భీమునిపట్టణము

(స్వకీయ విలేఖరి)

వీధోత్సవాలు

భీమునిపట్టణము, ఏప్రిలు 5:—

ఈ నెల 4 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు ఈ పురమందలి సబురిజిస్ట్రారు ఆఫీసులో సబురిజిస్ట్రారు వి. నాగన్న నాయుడుగారు గుంటూరు జిల్లా పొన్నూరు గ్రామమునకు బదిలీ అగుటచే వారి గౌరవార్థమై అల్పాహారవిందు మహారాజశ్రీ కవికట్ల సూర్యనారాయణ నాయుడుగారిచే నొసంగబడెను. పురప్రముఖులు సుమారు 50 మంది వచ్చిరి. నాయుడుగారిని గురించి వ్రాయబడిన పద్యములు చదువబడినవి. పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దూరి కోదండరామ దీక్షితులుగారు నాయుడుగారి సుజాతిశయములహర్షి ముచ్చటించిరి. తదుపరి అల్పాహారములు విరివిగ పంచిపెట్టబడినవి. ఇష్టాగోష్ఠి కొంతవరకు జరిగినపిదప సభ ముగింపబడెను.

మోహిని తైలము

సువాసనగలిగియుండి వేడినిపోగొట్టి మెదడును చల్లబరుచును. నెత్రుకలను కాటుకవలె నల్లగను మృదువుగను పెంచును. చిన్నలు, పెద్దలు అందరును ఉపయోగింపవచ్చును. ధరఅతిస్వల్పము.

అమృతాంజనముడిపో, మద్రాసు.

ఏలూరు

(స్వకీయవిలేఖరి)

భార్యను హత్య జేసెననునేరము

ఏప్రిల్ 6:—

పంగిడిగూడెంనివాసి యగు సూడాబత్తుల వెంకయ్య యనువాడు గడిగోపుల అంజయ్య అను వానిని సహాయముతో తన భార్యను చంపెననునేరము నేడు శ్రీయుత ఏలూరు స్పేషలజ్యూరీ సబుమేజస్ట్రేటుగారియెదుట విచారణకు వచ్చియుండెను. ప్రాసిక్యూషనువారి ప్రకారము కేసువృత్తాంత మీవిధముగ జెప్పబడియున్నది.

నిందితులగు, సూడాబత్తుల వెంకట్రామయ్య, జి. అంజయ్య, అనువార లిద్దరును పంగిడిగూడెం నివాసులు ఇద్దరును, స్నేహితులు. అందు రెండవ నిందితుడు, మొదటి యాతని యింటియందే భోజనము చేయుచు నివసించుచున్నాడు. మొదటి నిందితుడు వెంకట్రామయ్యకు తన భార్య సీతమ్మ ప్రవర్తనయందు అనుమానము కల్గియుండెను. ఇట్లుండగా 6-3-33 రాత్రి అతను, అతనిభార్య యింటిలో మంచముపై పరుండి నిద్రించుచుండగా రెండవ ముద్దాయి సీతమ్మ నోరు మూసి నోటియందు గుడ్డలు కుక్కి యుండెను. అంత ఒకటవ నిందితుడు ఆమె గొంతు నులిమి చంపియుండెను. పిమ్మట వారామెమెడ కొక త్రాడు కట్టి యింటిదూలమునకు వ్రేలాడదీసి, తరువాత తాడును త్రెంపి ఆమె శవమును తిరుగ మంచముపై పరుండబెట్టిరి. మరునాడు మధ్యాహ్నము ఒకటవ ముద్దాయి తనభార్య ఆ ఉదయము ఏడు గంటలకు ఉరివేసికొని ఆత్మహత్య జేసికొని మరణించినదని గ్రామమునసబునకు అసత్యపు రిపోర్టు యిచ్చి తన కపహయోగమగు అబద్ధసాక్ష్యము కల్పించుకొనెను. అందువలన నిందితులిరువురును, ఇం. పీ. కో. 302 సెక్షనుక్రింద నేరమొనర్చినట్లు వారిపై కేసు తేబడెను.

సదరు కేసులో చనిపోయిన యామె బందువు ఎస్. వెంకాయమ్మ అను 8 ఏండ్ల బాలిక విచారింపబడెను. ఆబాలిక సాక్ష్యమొసంగుచు ఆరాత్రి తా నాయింటియందే పరుండియుండినదనియు, రాత్రిమెలకువవచ్చెననియు, తూడగ నిందితులిరువురు తనపెద్దమ్మగొంతునులుముచుండిరనియు, తరువాత పైన వ్రేలాడదీసిరనియు మొదలగు సంగతులు జెప్పెను. ఇంకను కొందరు స్త్రీలుకూడ విచారింపబడిరి.

భారతీయ చిత్రకళ

గ్రంథకర్త: తలిశెట్టి రామారావుగారు
బి. ఏ., బి. ఎల్.

ఇది ఆంధ్రగ్రంథమాలయందు పదుమూడవ గ్రంథము. ప్రాచీనకాలమునుండి భారతదేశమున చిత్రకళ పొందుచువచ్చిన మార్పులు, అభివృద్ధి, మొదలయినవిషయములు— హైందవ చిత్రలేఖనోదయము, బౌద్ధకాలమునాటి చిత్రకళ, అజంతవిధానము, బౌద్ధవిహారములందలి చిత్రకళ, మొగలు చిత్రకళావిధానము, రాజపుత్ర చిత్రములచైఖరి, నేటి చిత్రములు మొదలయినవానిని గూర్చిన చరిత్రాంశములు వివరముగా నీగ్రంథమున చర్చింపబడినవి. ఆయాకాలపు చిత్రవిధానములను దెలుపునట్టి త్రివర్ణ ఏకవర్ణచిత్రములు నలువది యందు గలవు. చిత్రకారులు, చిత్రకళాజిజ్ఞాసువులు, చిత్రకళాభిమానులు నగు నాంధ్రు లెల్లరు తప్పక చదువవలసిన గ్రంథము. వెల రు. ౧-౦-౦

తపాలు చార్జి ప్రత్యేకము.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
౬" తంబుశెట్టివీథి, చెన్నపురి.

కఫహరిచూర్ణము

దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము

డబ్బి 1-కి రు 0-8-0 తపాలఖర్చులు ప్రత్యేకము.

అమృతాంజనముడిపో, మద్రాసు.



"ఓవల్‌టైన్" రస్కులు
దంతములు వచ్చు బిడ్డలను
ఆరోగ్యముగ నుంచును

బిడ్డలకు దంతములు వచ్చునప్పుడు "ఓవల్‌టైన్" రస్కులు లాలసగుడు. ఇవి చిన్నదంతములు వచ్చునపుడు కలుగుబాధను చిగుళ్లద్వారా లోనికి ప్రవేశించి నివారణ చేయగలదు. ఇట్టి కష్టకాలము గడచినపిదప, శరీరారోగ్యమునకు బలయుక్తమైన నిద్రను పోగలవు.

"ఓవల్‌టైన్" రస్కులు, దంతములవారోగ్యముగను, దృఢముగ పెరుగుటకు చేయును. ఇవి సులభముగ జీర్ణము కాగలిగి బలమైన ఎముకలను, శరీరారోగ్యమును వృద్ధిచేయును.

"ఓవల్‌టైన్" రస్కులు, శ్రేష్ఠమైన గోధుమపిండితో తయారుచేయబడి, దీనికి "ఓవల్‌టైను"అను బలవర్ధకాహారముగూడ కొంత చేర్చబడుటవలన సువాసన బలముల చేకూర్చును. "ఓవల్‌టైన్"రస్కులు, బిడ్డలకింపైన సువాసన కలిసియున్నవి.

'OVALTINE' RUSKS

భోజనపదార్థము లమ్ము దుకాణములందును, అన్ని బజారులలోను 'ఓవల్‌టైన్' రస్కులు మీకు దొరకగలవు. ఏజెంటు: జేమ్సురైట్, 85 ఏ. రిప్పన్‌వీథి, కలకత్తా.

మరియు బొంబాయి, మద్రాసు, రంగూనులందుగూడ దొరకును. 8

ఆంధ్రవిజ్ఞానసర్వస్వము
(రెండవ ముద్రణము)

మొదటి సంపుటము

ఇందు 'అ' నుండి 'అధ్వర్య' వఱకు గల నాలుగువందల పదములకు సంబంధించిన విషయములు చక్కగా వివరింపబడినవి. అందముగ ముద్రితములయిన రంగుల బొమ్మలు ఎనిమిది, సాదాబొమ్మలు ౧౨౫ ఉన్నవి.

డెమ్మి నాలుగుపుటలసైజున ౬౦౦ పుటలు, మేలైనకాగితము. జంగాపుచేత చెక్కడపు అచ్చుకట్టు, పేరు మొదలయినవి కల చక్కని స్వదేశపు తోలుబైండు.

వెల పది రూపాయలు మాత్రము. తపాలు లేక, రైలుఖర్చులు ప్రత్యేకము.

తపాలు వ్యయము ఒకటిన్నర రూపాయ. రైలుద్వారా అయిన, ఖర్చు దూరమునుబట్టి ఎచ్చును, తగ్గనువచ్చును. రు ౧౧-౮-౦ మణీఆర్డరుద్వారా పంపినవారికి పుస్తకము రిజిస్టరు తపాలుద్వారా పంపబడును. వి. పి. గా పంపగోరువారు అయిదు రూపాయిలు అడ్వాన్సు పంపవలెను. చిరునామ (అడ్రెసు) స్పష్టముగా వ్రాయవలెను. రైలుద్వారా పంపగోరువారు తమగ్రామమునకు దగ్గరనుండు స్టేషన్ పేరు తెలుపవలెను.

మేనేజరు,
ఆంధ్రవిజ్ఞానసర్వస్వ కార్యాలయము,
నెంబరు 7, తంబుశెట్టివీథి, మదరాసు.

గజ్జికి తైలము

వెల డబ్బీ 1-కి రు 0-4-0. వి. పి. సహా 0-8-0

గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్నపిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ పోవును, జిల మొదలుగువవి నశించును. తప్పక పనిచేయును. మదరాసు అమృతాంజనం డిపో, బొంబాయి.

డెర్బీ స్వీపు డెర్బీ స్వీపు

మ్యూచుయల్ క్లబ్బువారిచే నడుపబడునది

ది 26—4—33 వరకు మామూలు టపాకు టిక్కెట్టు 1-కి రు 1—12—0

ఐరిష్ హాస్పిటలు ట్రస్టువారిచే నడుపబడునది

ది 12—4—33 వరకు మామూలు టపాకు టిక్కెట్టు 1 కి రు 7—12—0

ఈ పై రెండు క్లబ్బుల టిక్కెట్ల నిమిత్తమున్ను యీదిగువ అడ్రసుకు పొమ్ముతో ఆర్డర్లు పంపుకొనవచ్చును.

అధికారమును పొందిన ఏజెంటు:— టి. వి. రెడ్డి, రాజమండ్రి (తూర్పుగోదావరిజిల్లా)

మద్రాసులో అమ్మకపు ఏజెంటు:—సి. పట్టాభిరాం అండు కో., బ్యాంకర్సు & బ్రోకర్సు, 12, గోవిందప్పనాయకు వీథి, మద్రాసు.

ప్రభువులసభ జాయింటుకమిటీ తీర్మానము నామోదించుట

ఇర్విను ప్రభువుగారు శ్వేతపత్రమును సమర్థించుట: కమిటీలో భారతీయస్థానమును సూచించుట

లాయడు ప్రభువు శ్వేతపత్రమును పూర్తిగ నిరసించుట

లేబరు ప్రతినిధి నిర్బంధములను విడనాడవలెనని కోరుట

రీడింగు ప్రభువుగారి శ్వేతపత్ర సమర్థనము

జాయింటుకమిటీలో పార్లమెంటుసభ్యుల నామములు

ప్రభువుల సభ

ప్రభువులతీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడుట

మూడవరోజు చర్చ

లండను, ఏప్రిలు 6:—

జాయింటుకమిటీని గూర్చి దొరతనమువారి పక్షమున శాంకీప్రభువు ప్రభువుల సభలో నుపపాదించిన తీర్మానము యేకగ్రీవముగా నామోదింపబడెను. మూడవరోజుతో చర్చ ముగిసెను.

డఫ్రిను ప్రభువు

"శ్వేతపత్రమును అతి తీవ్రముగా విమర్శించుట సహజమే గాని, కార్యసాధకములను సూచనలతో గూడిన వినుర్నులుమాత్రమే గ్రాహ్యములగును. పోలీసు శాఖను భారతీయులకు వశపరచుటవలన కొన్ని చిక్కులు కలుగవచ్చును గాని రాష్ట్రములలో లా అర్డరును వశపరచుట, సెంటరులో ఆర్థికవిషయములలో బాధ్యతనొసగుట యిని రెండును భారతీయులకు ముఖ్యతమములు. రాష్ట్రీయవిషయములే భారతదేశమునందలి కోట్లకొలది ప్రజలకు ముఖ్యతమములు గాన సెంటరులో బాధ్యత నేర్పరచినచో మనము కోట్లకొలది ప్రజలకు ద్రోహము చేసినవారమగుదుము. ఒక్క రాష్ట్రములోనే యిండియాలో భాద్యతాయుత ప్రభుత్వ మేర్పడగలదని తలచుట గొప్ప పొరబాటు. భారతీయుల కనుభవము లేదు. పెక్కు వత్సరములవరకును ప్రభుత్వ విధానము స్థిరపడదు. కావున రాజప్రతినిధులయొక్కయు, గవర్నరుల యొక్కయు సలహాను భారతీయులు సంతోషపూర్వకముగానే స్వీకరించెదరు. ఆర్థిక మంత్రి అధికారాలపరిమితిని మెచ్చింపవలెనని యీ మధ్యనే భారతశాసన సభవారు కోరిరి. నూతన విధానము శాసనసాధనమగుటకిది శుభసూచన. నూతన విధానములో బాధ్యతాయుత ప్రభుత్వ బీజములన్నియు కలవు. ఇపుడు భారతీయులు తమ సమర్థతను ధృవపరుపవలసిన అవసరము కలిగినది. భారతీయులు సరిగా పరిపాలించినచో వారు దేనినైనను శాసింప గలుగుదురు. వారు సరిగా పరిపాలింపనిచో వారిని మనము కాపాడెదము. స్థితిగతులను బట్టి తగిన చర్య జరుపుటకు పార్లమెంటుకు అధికారమెప్పుడు నుండును. ఇండియామంత్రియును, రాజప్రతినిధియును మిక్కిలి సమర్థులు. బ్రిటిషు యిండియా ప్రజలకు ఆందోళనమువలన విసుకు కలిగినది. వారు శాంతిని కోరుచున్నారు. సంఘ సంస్కరణమునుసంఘాభివృద్ధినికలుగజేయవలెనని బ్రిటిషు యిండియా నాయకులు త్వరపడుచున్నారు. ఫెడరేషనులో చేరుటకు సంస్థానాధిపతులు సంసిద్ధులుగా నున్నారు. శ్వేతపత్రమును విమర్శించినవారు చేసిన సూచనలు అయిర్లండులోవలె యిండియాలోగూడ కలహములను రక్తపాతమును వృద్ధి నొందించునవిగానే యున్నవి గానికార్యసాధకములుగా లేవు. అని డఫ్రిను ప్రభువుపలికెను. సభ్యులుహర్ష ధ్వనులొనరించిరి. మొదటివరుసలో నున్న హెయిల్ల ప్రభువు లేచి చెనుకవరుసలో కూర్చున్న డఫ్రిను ప్రభువువద్దకు వెళ్లి అభినందించెను.

జట్లండు ప్రభువు

"కొన్నిటి విషయమున నా కాక్షేపణలు కలవుగాని మొత్తముమీద నేను దీని నామోదించెదను. స్వపరిపాలనమును కొనసాగించుటకు ఫెడరేషను ముఖ్యముగా నుండవలెను. మనము బాధ్యత నొసగక యిప్పటి విధానమునే కొనసాగించినచో ప్రజలామోదింపరు. సరియైన ప్రభుత్వ మేర్పడ బాధ్యత నేర్పరచినచో భారతప్రజ లామోదించెదరు. సరియైనప్రభుత్వముగూడ నేర్పడును. ఇపుడు యిండియాలో నున్న ప్రభుత్వవిధానములో బలమును స్థైర్యమును కలవని కొందరు తలచుచున్నారు. అది నాఅభిప్రాయము కాదు. ఈ విషయమున రాష్ట్రీయ ప్రభుత్వములవారి అభిప్రాయములే ముఖ్యతమములు. వారుగూడ పై అభిప్రాయము నామోదించి యుండలేదు. ఇండియాలో ప్రజలకు సంతృప్తి కలిగినచో గాని, అచట బ్రిటిషువారి వ్యాపారము కొనసాగదు. ఈవిషయమున నిపుణు యిండియా దొరతనమువారు బ్రిటిషు వర్తకుల కెట్టి సహాయమును చేయజాలి యుండలేదు. శ్వేతపత్రములోని సూచనల నన్నిటిని అమలులో పెట్టనిచో యిండియాలో ప్రజలకు సంతృప్తిలుగదు. సురేంద్రనాథ బెనర్జీగారు బెంగాలుకు మకుటములేని మహీపతిగా భావింపబడుచుండెను. అతడు ప్రభుత్వ సంఘసభ్యుడుగా నియమింపబడగానే అతని వైఖరి పూర్తిగా మారినది. అతడు తన బాధ్యతను పూర్తిగా నెరవేర్చెను. పన్నులను హెచ్చించుట, ప్రజల ఆగ్రహమును గూరియగుటయే యని అతడెరింగి యుండియును జంకకుండ దానిని కొనసాగించెను. రాష్ట్రములలోను, సెంటరులోనుగూడ బాధ్యత నేర్పరుచుటయే శ్రేష్ఠమైనపద్ధతి. రాజప్రతినిధికి బాధ్యతలు దుర్భరములగును. ఇండియాలో నెచట నేది చెడిపోయినను అతడే చక్కజేయవలసి యుండును. ఇంత గొప్ప భార మొకనిపైని వేయగూడదు. అల్పసంఖ్యాకులకు నష్టము కలుగకుండ చేయవలసిన ప్రత్యేక బాధ్యతనుగూడ గవర్నరు జనరలను గవర్నరులును వహింపవలసియున్నది. ఆయాశాఖలకు సంబంధించిన కార్యకర్తలు తమ శాఖలకు చెందిన విషయములను స్వయముగా రాజప్రతినిధికిని గవర్నరులకును తెలుపుటకు వారి కవకాశ మియ్యకపోయినచో రక్షణలు వ్యర్థమగును. రాజప్రతినిధికిని శాసనసంఘమువారికిని అభిప్రాయభేదము కలిగినపుడు ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధుల అభిప్రాయమును రాజప్రతినిధి తృణీకరింపవలసియున్నది. ఇది మంచి పద్ధతిగాదు. గాన దీనినిగూర్చి బాగుగా నాలోచింపవలెను. ఫెడరలుశాసనసభకు ప్రత్యక్షనియోజన మెటుల సాధ్యమగునో నేనుగ్రహింపజాలకున్నాను. ఒక్కొకరాష్ట్రము వేల్సుదేశముకంటె నుపెద్దది. అంతమంది వోటరులనందరిని అభ్యర్థి ఎటులసంతర్పింపగలుగును? దీనివలన ఎన్నికలలో పరియైనవారెన్నుకొనబడుట జరుగదు." అని జట్లండు ప్రభువు నుడివెను.

మిడిల్టను ప్రభువు

"రాష్ట్రములలో పోలీసు శాఖలు గవర్నరుల పరిశీలనక్రిందనే యుండవలెను. పోలీసు ఉద్యోగియొకడు మంత్రిగా నుండవలెను. శ్వేతపత్రమును పూర్తిగా నామోదించిననుగూడ భారతీయులకు సంతృప్తికలుగదని యీ సభవారందరునుగూడ తలచుచున్నారు. లా అర్డరులనుగూర్చి దొరతనమువారు మరల యోచింపవలెను." అని మిడిల్టను ప్రభువు నుడివెను.

లాయడు ప్రభువు

"ఈ శ్వేతపత్రములోని విషయములన్నిటిని యింకను సాకల్యముగా చదివినచో దీని ననుసరించి చట్టమును తయారుచేసి అమలులో పెట్టినయడల యిండియాలో శాంతియును సంతృప్తియును గూడ కలుగవను విషయమును రెండుపార్లమెంటు సభలవారును గూడ సరిగా గ్రహింపగలుగుదురుకాని అనుల్లంఘనీయములగు వాగ్దానములవలన వీరేమియును చెప్పజాలకుండనున్నారు. 1919 చట్టమునకు మాత్రమే మనము పూర్తిగా బాధ్యులము. తూర్పుదేశములలో ప్రజలకనుభవము లేని పార్లమెంటరీ విధానము నేర్పరచుటవలన మహానర్థము కలిగినది. సిరియాదేశమున ఫ్రెంచివారి పరిశీలనక్రిందనే పార్లమెంటరీ విధానమేర్పరుపబడినను అతిక్రమముగానె గవర్నరుకును పార్లమెంటుకును వివాదమేర్పడినది. పారసీకములోను సిరియాలోను గల ప్రభుత్వవిధానము దాదాపుగా నిరంకుశ విధానమే. ఇండియాలోగూడ నిట్టిస్థితియే కలుగగూడదు. ప్రజాసత్తాకమును ఆచటి పార్లమెంటరీ సంస్థలను నామమాత్రములుగా నుండగూడదు. మనమువారికి స్వపరిపాలన మియ్యనపుడు దానిని వారికిచ్చితిమని చెప్పి వారిని మోసపుచ్చుట మహాపరాధము. రక్షణలతో గూడిన స్వాతంత్ర్య విధానమును యిండియాలో నాలుగేండ్లపాటు నేను కొనసాగించితిని. ఈవిషయమున మీ అందరిలోను నాకే యెక్కువ అనుభవముకలదని నేను తలచెదను. ఇండియాలో మాంటు-ఫర్డు సంస్కరణముల నమలులో పెట్టుటయేగాక యీజట్టులోగూడ నీ విధానముతో మనము యిప్పటికిని కష్టములను పట్టుచునేయున్నాము. దీనివలన యిండియాలో శాంతి యెంతమాత్రమును యేర్పడదు. "ప్రభుత్వము బలయుతముగా నుండవలెననిన రక్షణలుండవలెను. భారతదేశమున గ్రామములలోని కోట్లకొలది ప్రజలకు సంబంధించిన సకలవిషయములను రక్షణలు లేకుండనే భారతీయ మంత్రులకు వశపరచెదనని హోరుగారు ప్రగల్భోక్తులను పలికిరి. 3000 లక్షలమంది గ్రామస్తులకు మాత్రము రక్షణ లక్కరలేదా? శ్వేతపత్రమువలన యిండియా బ్రిటనుదేశముల మైత్రి మరింత తగ్గిపోవును గాని హెచ్చదు. పోలీసుశాఖను సైనికశాఖను వశపరుపనిచో స్వపరిపాలనము కృత్రిమమే యగును. ఈ శాఖలను వశపరచినచో యెవ్వరికిని భద్రము కలుగదు. ఫెడరేషనులో చేరవలెనని సంస్థానాధిపతులను బలవంతపెట్టుట చాల హానికరము. కీ॥ రన్జీగారికిని విల్లింగ్డను ప్రభువుగారికిని అభిప్రాయభేదము కలిగినందులకు రన్జీగారిసరిగినవారి కరెవరికిని చాల సంతోషము కలుగక మానదు. లేబరుపార్టీవారు మరల ప్రభుత్వము నేర్పరచినచో వారివిధానమునంతను పూర్తిగా మార్చివేసెదరు. సంస్థానాధిపతులు సాక్షులను తొలగించెదరు. తజిఫ్పువారు స్వాతంత్ర్యమును స్వీకరించిరిగాని రక్షణలను తిరస్కరించిరి. ఇండియాలోగూడ జాతీయవాదుల ప్రోత్సాహమువలన నిట్టి స్థితియే కలుగగలదు.

జనవరి నెలలో అలహాబాదులో మితవాద నాయకులలో గొప్ప మేధావియును సమ్రాగారును పటేలుగారును తెలిపిన అభిప్రాయములిందుకు సాక్షాధారములు.

పైమను సంఘనివేదికలోని సూచనలపైన నాధారపడుటయే ఉత్తమ పక్షము. దానివలన మంచి ఫలితములు కలుగగలవు. రక్షణలు సమర్థములైనచో నిజమైన స్వపరిపాలనము లభింపగ అని లాయడు ప్రభువు నుడివెను.

రీడింగు ప్రభువు

"ఇండియాకు యిటివరకియ్యబడిన సంస్కరణములలో కొన్నిటిని రద్దుచేయవలెనని గాని యిటు పైని యెట్టి సంస్కరణముల నియ్యగూడదని గాని యీ సభలో నొక్కరును తెలిపియుండలేదు. ఇండియా పరిపాలనమున కొంత అభివృద్ధి కలుగవలెననయే అందరు నంగీకరించిరని దీనివలన తేలుచున్నది. రాష్ట్రీయ స్వపరిపాలనము నియ్యవలెననిగూడ నందరు నంగీకరించిరి. ఎంత త్వరలో నియ్యవలెను ఎంతవరకియ్యవలెను అను విషయములను గూర్చియే అభిప్రాయభేదములు కలిగినవి ఈ సభలో మాటలాడిన 24 మందిలోను 21 మంది ఇండియాలో నున్నతోద్యోగులుగా నుండిరి. లేదా విచారణ సంఘ సభ్యులుగా యిండియాకు వెళ్లియుండిరి. శాసనసభ్యులు రాజప్రతినిధికిని గవర్నరులకును తెలుపుటకు వారి కవకాశ మియ్యకపోయినచో రక్షణలు వ్యర్థమగును. రాజప్రతినిధికిని శాసనసంఘమువారికిని అభిప్రాయభేదము కలిగినపుడు ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధుల అభిప్రాయమును రాజప్రతినిధి తృణీకరింపవలసియున్నది. ఇది మంచి పద్ధతిగాదు. గాన దీనినిగూర్చి బాగుగా నాలోచింపవలెను. ఫెడరలుశాసనసభకు ప్రత్యక్షనియోజన మెటుల సాధ్యమగునో నేనుగ్రహింపజాలకున్నాను. ఒక్కొకరాష్ట్రము వేల్సుదేశముకంటెను పెద్దది. అంతమంది వోటరులనందరిని అభ్యర్థి ఎటులసంతర్పింపగలుగును? దీనివలన ఎన్నికలలో పరియైనవారెన్నుకొనబడుట జరుగదు." అని జట్లండు ప్రభువు నుడివెను.

మిడిల్టను ప్రభువు

"రాష్ట్రములలో పోలీసు శాఖలు గవర్నరుల పరిశీలనక్రిందనే యుండవలెను. పోలీసు ఉద్యోగియొకడు మంత్రిగా నుండవలెను. శ్వేతపత్రమును పూర్తిగా నామోదించిననుగూడ భారతీయులకు సంతృప్తికలుగదని యీ సభవారందరునుగూడ తలచుచున్నారు. లా అర్డరులనుగూర్చి దొరతనమువారు మరల యోచింపవలెను." అని మిడిల్టను ప్రభువు నుడివెను.

లాయడు ప్రభువు

"ఈ శ్వేతపత్రములోని విషయములన్నిటిని యింకను సాకల్యముగా చదివినచో దీని ననుసరించి చట్టమును తయారుచేసి అమలులో పెట్టినయడల యిండియాలో శాంతియును సంతృప్తియును గూడ కలుగవను విషయమును రెండుపార్లమెంటు సభలవారును గూడ సరిగా గ్రహింపగలుగుదురుకాని అనుల్లంఘనీయములగు వాగ్దానములవలన వీరేమియును చెప్పజాలకుండనున్నారు. 1919 చట్టమునకు మాత్రమే మనము పూర్తిగా బాధ్యులము. తూర్పుదేశములలో ప్రజలకనుభవము లేని పార్లమెంటరీ విధానము నేర్పరచుటవలన మహానర్థము కలిగినది. సిరియాదేశమున ఫ్రెంచివారి పరిశీలనక్రిందనే పార్లమెంటరీ విధానమేర్పరుపబడినను అతిక్రమముగానె గవర్నరుకును పార్లమెంటుకును వివాదమేర్పడినది. పారసీకములోను సిరియాలోను గల ప్రభుత్వవిధానము దాదాపుగా నిరంకుశ విధానమే. ఇండియాలోగూడ నిట్టిస్థితియే కలుగగూడదు. ప్రజాసత్తాకమును ఆచటి పార్లమెంటరీ సంస్థలను నామమాత్రములుగా నుండగూడదు. మనమువారికి స్వపరిపాలన మియ్యనపుడు దానిని వారికిచ్చితిమని చెప్పి వారిని మోసపుచ్చుట మహాపరాధము. రక్షణలతో గూడిన స్వాతంత్ర్య విధానమును యిండియాలో నాలుగేండ్లపాటు నేను కొనసాగించితిని. ఈవిషయమున మీ అందరిలోను నాకే యెక్కువ అనుభవముకలదని నేను తలచెదను. ఇండియాలో మాంటు-ఫర్డు సంస్కరణముల నమలులో పెట్టుటయేగాక యీజట్టులోగూడ నీ విధానముతో మనము యిప్పటికిని కష్టములను పట్టుచునేయున్నాము. దీనివలన యిండియాలో శాంతి యెంతమాత్రమును యేర్పడదు. "ప్రభుత్వము బలయుతముగా నుండవలెననిన రక్షణలుండవలెను. భారతదేశమున గ్రామములలోని కోట్లకొలది ప్రజలకు సంబంధించిన సకలవిషయములను రక్షణలు లేకుండనే భారతీయ మంత్రులకు వశపరచెదనని హోరుగారు ప్రగల్భోక్తులను పలికిరి. 3000 లక్షలమంది గ్రామస్తులకు మాత్రము రక్షణ లక్కరలేదా? శ్వేతపత్రమువలన యిండియా బ్రిటనుదేశముల మైత్రి మరింత తగ్గిపోవునుగాని హెచ్చదు. పోలీసుశాఖను సైనికశాఖను వశపరుపనిచో స్వపరిపాలనము కృత్రిమమే యగును. ఈ శాఖలను వశపరచినచో యెవ్వరికిని భద్రము కలుగదు. ఫెడరేషనులో చేరవలెనని సంస్థానాధిపతులను బలవంతపెట్టుట చాల హానికరము. కీ॥ రన్జీగారికిని విల్లింగ్డను ప్రభువుగారికిని అభిప్రాయభేదము కలిగినందులకు రన్జీగారిసరిగినవారి కరెవరికిని చాల సంతోషము కలుగక మానదు. లేబరుపార్టీవారు మరల ప్రభుత్వము నేర్పరచినచో వారివిధానమునంతను పూర్తిగా మార్చివేసెదరు. సంస్థానాధిపతులు సాక్షులను తొలగించెదరు. తజిఫ్పువారు స్వాతంత్ర్యమును స్వీకరించిరిగాని రక్షణలను తిరస్కరించిరి. ఇండియాలోగూడ జాతీయవాదుల ప్రోత్సాహమువలన నిట్టి స్థితియే కలుగగలదు.

జనవరి నెలలో అలహాబాదులో మితవాద నాయకులలో గొప్ప మేధావియును సమ్రాగారును పటేలుగారును తెలిపిన అభిప్రాయములిందుకు సాక్షాధారములు.

పైమను సంఘనివేదికలోని సూచనలపైన నాధారపడుటయే ఉత్తమ పక్షము. దానివలన మంచి ఫలితములు కలుగగలవు. రక్షణలు సమర్థములైనచో నిజమైన స్వపరిపాలనము లభింపగ అని లాయడు ప్రభువు నుడివెను.

రీడింగు ప్రభువు

"ఇండియాకు యిటివరకియ్యబడిన సంస్కరణములలో కొన్నిటిని రద్దుచేయవలెనని గాని యిటు పైని యెట్టి సంస్కరణముల నియ్యగూడదని గాని యీ సభలో నొక్కరును తెలిపియుండలేదు. ఇండియా పరిపాలనమున కొంత అభివృద్ధి కలుగవలెననయే అందరు నంగీకరించిరని దీనివలన తేలుచున్నది. రాష్ట్రీయ స్వపరిపాలనము నియ్యవలెననిగూడ నందరు నంగీకరించిరి. ఎంత త్వరలో నియ్యవలెను ఎంతవరకియ్యవలెను అను విషయములను గూర్చియే అభిప్రాయభేదములు కలిగినవి ఈ సభలో మాటలాడిన 24 మందిలోను 21 మంది ఇండియాలో నున్నతోద్యోగులుగా నుండిరి. లేదా విచారణ సంఘ సభ్యులుగా యిండియాకు వెళ్లియుండిరి. శాసనసభ్యులు రాజప్రతినిధికిని గవర్నరులకును తెలుపుటకు వారి కవకాశ మియ్యకపోయినచో రక్షణలు వ్యర్థమగును. రాజప్రతినిధికిని శాసనసంఘమువారికిని అభిప్రాయభేదము కలిగినపుడు ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధుల అభిప్రాయమును రాజప్రతినిధి తృణీకరింపవలసియున్నది. ఇది మంచి పద్ధతిగాదు. గాన దీనినిగూర్చి బాగుగా నాలోచింపవలెను. ఫెడరలుశాసనసభకు ప్రత్యక్షనియోజన మెటుల సాధ్యమగునో నేనుగ్రహింపజాలకున్నాను. ఒక్కొకరాష్ట్రము వేల్సుదేశముకంటెను పెద్దది. అంతమంది వోటరులనందరిని అభ్యర్థి ఎటులసంతర్పింపగలుగును? దీనివలన ఎన్నికలలో పరియైనవారెన్నుకొనబడుట జరుగదు." అని జట్లండు ప్రభువు నుడివెను.

మిడిల్టను ప్రభువు

"రాష్ట్రములలో పోలీసు శాఖలు గవర్నరుల పరిశీలనక్రిందనే యుండవలెను. పోలీసు ఉద్యోగియొకడు మంత్రిగా నుండవలెను. శ్వేతపత్రమును పూర్తిగా నామోదించిననుగూడ భారతీయులకు సంతృప్తికలుగదని యీ సభవారందరునుగూడ తలచుచున్నారు. లా అర్డరులనుగూర్చి దొరతనమువారు మరల యోచింపవలెను." అని మిడిల్టను ప్రభువు నుడివెను.

లాయడు ప్రభువు

"ఈ శ్వేతపత్రములోని విషయములన్నిటిని యింకను సాకల్యముగా చదివినచో దీని ననుసరించి చట్టమును తయారుచేసి అమలులో పెట్టినయడల యిండియాలో శాంతియును సంతృప్తియును గూడ కలుగవను విషయమును రెండుపార్లమెంటు సభలవారును గూడ సరిగా గ్రహింపగలుగుదురుకాని అనుల్లంఘనీయములగు వాగ్దానములవలన వీరేమియును చెప్పజాలకుండనున్నారు. 1919 చట్టమునకు మాత్రమే మనము పూర్తిగా బాధ్యులము. తూర్పుదేశములలో ప్రజలకనుభవము లేని పార్లమెంటరీ విధానము నేర్పరచుటవలన మహానర్థము కలిగినది. సిరియాదేశమున ఫ్రెంచివారి పరిశీలనక్రిందనే పార్లమెంటరీ విధానమేర్పరుపబడినను అతిక్రమముగానె గవర్నరుకును పార్లమెంటుకును వివాదమేర్పడినది. పారసీకములోను సిరియాలోను గల ప్రభుత్వవిధానము దాదాపుగా నిరంకుశ విధానమే. ఇండియాలోగూడ నిట్టిస్థితియే కలుగగూడదు. ప్రజాసత్తాకమును ఆచటి పార్లమెంటరీ సంస్థలను నామమాత్రములుగా నుండగూడదు. మనమువారికి స్వపరిపాలన మియ్యనపుడు దానిని వారికిచ్చితిమని చెప్పి వారిని మోసపుచ్చుట మహాపరాధము. రక్షణలతో గూడిన స్వాతంత్ర్య విధానమును యిండియాలో నాలుగేండ్లపాటు నేను కొనసాగించితిని. ఈవిషయమున మీ అందరిలోను నాకే యెక్కువ అనుభవముకలదని నేను తలచెదను. ఇండియాలో మాంటు-ఫర్డు సంస్కరణముల నమలులో పెట్టుటయేగాక యీజట్టులోగూడ నీ విధానముతో మనము యిప్పటికిని కష్టములను పట్టుచునేయున్నాము. దీనివలన యిండియాలో శాంతి యెంతమాత్రమును యేర్పడదు. "ప్రభుత్వము బలయుతముగా నుండవలెననిన రక్షణలుండవలెను. భారతదేశమున గ్రామములలోని కోట్లకొలది ప్రజలకు సంబంధించిన సకలవిషయములను రక్షణలు లేకుండనే భారతీయ మంత్రులకు వశపరచెదనని హోరుగారు ప్రగల్భోక్తులను పలికిరి. 3000 లక్షలమంది గ్రామస్తులకు మాత్రము రక్షణ లక్కరలేదా? శ్వేతపత్రమువలన యిండియా బ్రిటనుదేశముల మైత్రి మరింత తగ్గిపోవునుగాని హెచ్చదు. పోలీసుశాఖను సైనికశాఖను వశపరుపనిచో స్వపరిపాలనము కృత్రిమమే యగును. ఈ శాఖలను వశపరచినచో యెవ్వరికిని భద్రము కలుగదు. ఫెడరేషనులో చేరవలెనని సంస్థానాధిపతులను బలవంతపెట్టుట చాల హానికరము. కీ॥ రన్జీగారికిని విల్లింగ్డను ప్రభువుగారికిని అభిప్రాయభేదము కలిగినందులకు రన్జీగారిసరిగినవారి కరెవరికిని చాల సంతోషము కలుగక మానదు. లేబరుపార్టీవారు మరల ప్రభుత్వము నేర్పరచినచో వారివిధానమునంతను పూర్తిగా మార్చివేసెదరు. సంస్థానాధిపతులు సాక్షులను తొలగించెదరు. తజిఫ్పువారు స్వాతంత్ర్యమును స్వీకరించిరిగాని రక్షణలను తిరస్కరించిరి. ఇండియాలోగూడ జాతీయవాదుల ప్రోత్సాహమువలన నిట్టి స్థితియే కలుగగలదు.

జనవరి నెలలో అలహాబాదులో మితవాద నాయకులలో గొప్ప మేధావియును సమ్రాగారును పటేలుగారును తెలిపిన అభిప్రాయములిందుకు సాక్షాధారములు.

పైమను సంఘనివేదికలోని సూచనలపైన నాధారపడుటయే ఉత్తమ పక్షము. దానివలన మంచి ఫలితములు కలుగగలవు. రక్షణలు సమర్థములైనచో నిజమైన స్వపరిపాలనము లభింపగ అని లాయడు ప్రభువు నుడివెను.

పాన్సానుబీ ప్రభువు (లేబరుపార్టి నాయకుడు)

"మూడు కారణములవలన సెలక్టుకమిటీలో చేరుటకు లేబరు పార్టీవారు సమ్మతించిరి.

1. బిల్లును సిద్ధపరచుటలో పాల్గొనుట పార్లమెంటరీ లేబరు పార్టీవారి ముఖ్య కర్తవ్యము 2. కన్సర్వేటివుల ప్రతిఘటనమునకు దొరతనమువారు లొంగిపోకుండ చూడవలసిన బాధ్యత లేబరు పార్టీవారికి కలదు. 3. ఈ కమిటీలో యితర పార్టీలవారి ప్రతినిధులుండినను మానినను లేబరు పార్టీవారి ప్రతినిధులు ముఖ్యముగా నుండవలెను. లేబరు పార్టీవారే మరల ప్రభుత్వాధికారమును వహించెదరుగాన నిది ముఖ్యతమము. పైమను నివేదికపై నెంతమాత్రము నాధారపడగూడదు. రాజ్యాంగ విధానమును రాయుట మిక్కిలి కష్టము. బ్రిటనుదేశపు రాజ్యాంగవిధానమును వెనుక నిటుల వ్రాసియుండినచో దానిని పార్లమెంటువారు రెండవసారి చదివియే యుండిరు. భారతీయులు నూతన రాజ్యాంగవిధానమును కోరవలెసువారు దానినికొనసాగింపవలెను. లేని పోరాజ్యాంగ విధాన మేదియునుగూడ పనిచేయదు. "మంచి పరిపాలనము స్వపరిపాలనముతో నెన్నదును సమానము కాదు." అని కాంబెలు బానరుమానుగారు వెనుక చెప్పియుండిరి. తమ స్వపరిపాలనా విధానమును భారతీయులే సిద్ధపరుపవలెను. పునాదులు బలమైనవిగా నుండవలెను గాని శిఖరములు సాగసు ముఖ్యమైనదికాదు. ఇదివరకు వాగ్దానము చేసియున్న రీతిని అధినివేశ స్వపరిపాలనమును నెలకొల్పుట మనకు ముఖ్య కర్తవ్యమైయున్నది. ఏకోయొక తేదీని కొన్ని షరతులక్రింద అధినివేశన స్వపరిపాలన మియ్యబడునని నే నాశించితిని. గాని అది వివరింపబడలేదు. ఫెడరేషను యెపుడు యేర్పడునోగూడ నిర్ధారణగాలేదు. రక్షణలు చాల హెచ్చుగానున్నవి, శాసనసభల అధికారములు చాల తక్కింపబడినవి. స్త్రీలకు వోటింగు హక్కులనుగూర్చి మరల యోచింపవలెను. ఇండియాలో రాజకీయ నేరములకొరకు ముఖ్య నాయకులను యువకులను చెరసాలలలో బంధించి యిచట క్రొత్తరాజ్యాంగవిధానమును సిద్ధపరుచుట లన యిండియాలో అనుకూల పరిస్థితు లేర్పడజాలవు. ఇర్విను ప్రభువుగారు ఇండియాలో రాజప్రతినిధిగా నున్నపుడు చాల బాగుగా పనిచేసిరి. ఆయన మరి 5 యేళ్లు యిండియాలో నున్నచో ఆయన ప్రయత్నములన్నియును నెరవేరి యుండును. ఆయన యింగ్లాండు వచ్చిన పిమ్మటనే యిండియాలో కఠినవిధానము ప్రారంభింపబడెను. ప్రజలు భయభ్రాంతులై యుండినపు డేదియును సాధ్యపడదు. సమాధానపద్ధతివలననే మంచి ఫలితములు కలుగును గాని మరి దేనివలన కలుగదు" అని పాన్సనుబీగారు నుడివిరి.

ఇర్విను ప్రభువుగారి ప్రసంగము

ప్రభుత్వము తరపున ఇర్విను ప్రభువు జవాబు చెప్పుచు, జాయింటు పార్లమెంటరీ కమిటీకివచ్చు భారత ప్రతినిధులు వోటు చేయుటకుగాని రిపోర్టులో సంతకము చేయుటకుగాని హక్కు గల్గియుండరనియు, వారి సహాయము నే విధముగా నుపయోగించుకొనవలసినది కమిటీవారే నిర్ణయింపవలెనియు తెలిపిరి. భారత ప్రతినిధులు విదిగా విమర్శించుటకు ఆక్షేపించుటకు అవకాశము గల్గియుండుటకాక యని కోరిరి.

కేంద్రమున బాధ్యతపనికిరానివారి వాచమునకు జవాబిచ్చుచు, స్వానుభవమును వివరించిరి. భారతదేశము పోవుటకు పూర్వము, విరిషు హోమ్‌రూల్ నధిక్షేపించుచున్న కన్సర్వేటివు వాదులలో తా నొకడుగా నుండెను. ప్రభుత్వమున తొలుత తాను పనిచేసినది విస్టన్ చర్చిలుగారి క్రిందనే కాని భారతదేశము పోయినపైనుక తన భావములు కొంత మారవలసి వచ్చెను. భారతాశయముల నంగీకరింపవలెనని గాని, వాటికై ప్రయత్నింపవలెనని గాని తనకు మొదట ఉద్దేశ్యము లేదు. భారతదేశమున రాజకీయపరిజ్ఞానము చాల హెచ్చుగా నుండెను. రాజకీయజీవనమున పలువురు ఆరితేరియుండిరి. ప్రపంచమునకు మాన మొసంగితిమని గర్వపడుచున్న రాజకీయాశయములు వారిలో ప్రబలియుండెను.

అంతేకాక పరిశ్రమావసరములకు మించిన విద్యావ్యాప్తివలన, పలువురు విద్యావంతులు నిర్వ్యాపారులై రాజకీయమును ప్రవేశించిరి. దేశభాషలందు పత్రికలును నీతినియమము లేక ప్రభుత్వమును దూషించుచుండెను.

రాజకీయపరిజ్ఞానము గల భారతీయులు అల్పసంఖ్యాకులని ఇర్విను అంగీకరించెను కాని యిది అధిక సంఖ్యాకులకు తారతమ్యముగా గాదు. వీరికి వారికి విభేదములేదు. అందువలననే కాంగ్రెసువాదులే గాక, మనకు నమ్మకమైన భారతమిత్రులుగూడ హిందూదేశము స్వపరిపాలనవంకముందుకు జరుగవలెననియే కోరుచున్నారు.

అంతట ఇర్వినుగారు ప్రకృత రాజ్యాంగమును వర్ణించిరి. శాసనసభలు చాలవఱకు ఉద్రేకమును చల్లార్చునవైనను ప్రభుత్వముతో సంఘర్షణ హెచ్చుచునే యుండెను. తాను భారతదేశములో నున్న స్వల్పకాలములో ఇక రాజ్యాంగము పని చేయలేదను స్థితి వచ్చినదని తనకు తోచెను.

సైమను రిపోర్టును గ్రహింపవలసినదని లాయడు ప్రభువు చేసినసూచనను విమర్శించుచు దానివలన బలవత్తరమైన కేంద్రప్రభుత్వము సిద్ధింపదని చెప్పెను.

భారతరాజ్యాంగాభివృద్ధిని మనము చేయుట అవసరమనుబట్టి, సందర్భముల అగత్యమునుబట్టియే కాని పూర్వవాగ్దానము లేవో కలవనికాదు. ప్రత్యక్ష సందర్భములవలననే బాధ్యత నొసంగుటకు మే మంగీకరించితిమి.

మాంటుఫర్డుసంస్కరణములు విఫలమైన పనువాదనను ఇర్వినుగారు రంగీకరింపలేదు. వర్ణవైషమ్యము లెక్కువైన వనియు, కొన్నికొన్ని చోట్ల ప్రభుత్వాంగములు దుర్బలమైనవనియు నంగీకరించినను, అట్టి దేదేశమునను జరిగియుండెడిదే. మాంటుఫర్డు సంస్కరణములు తాత్కాలికములు. తమ ప్రయోజనము నవి లేస్సగా నెఱవేర్చెను.

సంస్కరణములవలని లాభము లేమనగా క్రొత్త పార్టీ లేర్పడుట పంజాబు, మదరాసు రాష్ట్రములందు క్రొత్త పార్టీలు కాంగ్రెసునుగూడ నిర్జించినవి. ఏ యొక్కరో చేసిన తప్పులవలన ప్రకృతసందర్భములు జనించినవి గా వనియు స్వతస్సిద్ధములే వనియు ఇర్వినుగారు చెప్పిరి.

ఇంకను భారతదేశము స్వయముగా చూచుకొనలేని విషయములందు బ్రిటిషుదేశము సాయపడుచుండుటకు తగిన సంరక్షణలతో హద్దులు స్పష్టముచేసిన బాధ్యతతో ఫెడరేషను నెలకొల్పుట పైమను రిపోర్టునకు బలము చేకూర్చుటే గాని, అన్యథాగాదని ఇర్వినుగారు చెప్పిరి. ఇంతకు మించినవిధానము నేర్పఱచుట దుస్సాధ్యము. జాయింటు పార్లమెంటరీ కమిటీవారు చేతనైనంతవఱకు దీనికి మెఱుగు పెట్టవచ్చును. ప్రభుత్వము శ్వేతపత్రములో కొన్ని నిశ్చయములను బ్రకటించినందువలన అంతరాయముల నధిగమింపక పోలేదు. వర్ణ వైషమ్యములు గాని, సైన్యవిషయమున భారతదేశము నిస్సహాయత గాని మఱచిపోలేదు. కాని భారతదేశము స్వపరిపాలనాశయముల సఫలీకరించుకొనుటకు గల అంతరాయములనుతొలగించుటకు మనము సాధ్యమైనంతవఱకు తోడ్పడవలెను.

సంరక్షణలు నిష్ఫలములని బ్రిటిషువారు విమర్శించుచున్నారు. సంరక్షణలు బాధ్యతను దిగమింగుచున్నవని భారతీయులు విమర్శించుచున్నారు. గవర్నరు-జెనరలు మాటిమాటికిని తన ప్రత్యేకాధికారములు వినియోగింపడని రీడింగు చెప్పినదానితో ఇర్విన్ యేకీభవించెను. మామూలుగా మంత్రులను గవర్నరు-జెనరలు విశ్వసించును. తమ కత్యంత హితైషియగు గవర్నరు-జెనరలుతో మంత్రులను అనవసరముగా తగవులాడరు. గవర్

న్యాయస్థానవార్తలు

హిందూసమిష్టి కుటుంబము

ఋణదాతా బాధ్యతలు

న్యా॥ సర్ రామేశం, కార్నిషుగార్ల యెదుట

(హైకోర్టు)

మదరాసు, ఏప్రిలు 7:—

మదరాసు, ఏప్రిలు 7:—

న్యాయమూర్తులు సర్ రామేశము, కార్నిషు గార్లీ దినమున నొక అప్పీలునందు తీర్పుచెప్పుచు, హిందూ కుటుంబమునందు మైనరు యొక్క సంరక్షకునకు ఋణ మొసగినపుడు, సదరు మొత్తము కుటుంబావశ్యకతలకు నిజముగ నవుసరమైనదని విశ్వసించినంత మాత్రమున జాలునా యను విషయమును గురించి చర్చించిరి.

ఈదావాయందు కృష్ణాజిల్లా డోకిపర్రు వాస్తవ్యుడు వీరమాచనేని వెంకటకృష్ణయ్య ప్రతివాదులు 8 పైర్లు డిప్యూటీకలెక్టరు కి॥ శే॥ మైదవోలు సుబ్బారావు పంతులుగారి 1 భార్య సుందరమ్మ 2 మైనరు కుమారుడు బుచ్చిపాపయ్య పంతులు మైదవోలు సుబ్బారావుపంతులును, 1 వ ప్రతివాదియు గలసి, వాదికి కొంతకాలము నకు పూర్వ మొక ప్రామిసరీనోటును వ్రాసిఇచ్చిరి. పిమ్మట సుబ్బారావుపంతులు మరణించెను. అతను మరణించిన ఆరవరోజులకు 1 వ ప్రతివాది వాదినుండి రు 2000 లు తిరిగి అప్పుదీసుకొని ప్రామిసరీనోటును వ్రాసిఇచ్చెను. సదరు ప్రామిసరీనోటునందు మైనరు బుచ్చి పాపయ్యపంతులుకు సంరక్షకురాలు సుందరమ్మ వ్రాసిఇచ్చినటులు వ్రాయబడెను గాని, చివరకు సంతకముమాత్రము మైదవోలు సుందరమ్మ అని మాత్రమే యుండెను. ఆ ఋణము చేయుటకు గల్గిన అవసరము నువివరించుచూ (1) చిల్లర అప్పులు తీర్చుటకు (2) డాక్టరుఫీజుల చెల్లించుటకు (3) ఉత్తరక్రియల ఖర్చులకు కావలసి వచ్చెనని, నోటునందు దుదహరింపబడెను. పై రెండు ప్రామిసరీ నోటులమీద వాది దావా తెచ్చెను.

బందరు సబార్డినేటు జడ్జి దావాను విచారించి తీర్పు చెప్పుచు, మొదటి ప్రామిసరీ నోటు మొత్తమునకు ప్రతివాదిమీద 2 వ ప్రతివాది యొక్క పితార్జితపు ఆస్తిమీద డిక్రీఇచ్చెను. 2 వ ప్రామిసరీనోటు మీద 1 వ ప్రతివాది తన పేరును మాత్రము సంతక మొనర్చెనేగాని మైనరునకు సంరక్షకుని హోదాలో వ్రాసిఇచ్చి యుండమిచే 1 వ ప్రతివాదిపైన మాత్రమే డిక్రీఇచ్చిరి. మైనరు ఆస్తిమీద డిక్రీయివ్వలేదు. కాని సదరు ఋణమొత్తము కుటుంబ ఆవశ్యకతలకొరకు కవసరమని ప్రతివాది తెలిసిన వాక్యములను వాది విశ్వసించెనని న్యాయస్థానము అభిప్రాయమును దెలిపిరి ఇందు పైన వాది హైకోర్టునకు అప్పీలుచేసి, రెండవఋణము కుటుంబవ్యయములకొరకు గావింపబడెను కనుక రెండవ ప్రతివాది ఆస్తిపైగూడ డిక్రీ యిప్పించవలసినదని గోరిరి.

న్యాయమూర్తులీ దినమున అప్పీలులో తీర్పు చెప్పుచు, కుటుంబపు ఆస్తిపై డిక్రీ యొసగుటకు ముందు రెండు ముఖ్య విషయములను గమనింపవలెనని నుడివిరి 1 కుటుంబావశ్యకత యుండెనని గాని లేక 2 ఋణదాత ముందుగా స్వయముగ పరిశీలించి కుటుంబావశ్యకతలకా ఋణ మొత్తము వసరమని నమ్మియుండవలెను. ప్రస్తుత దావాయందు వాది, ఋణమొసగుటకు పూర్వము అవిధముగ పరిశీలించినటుల ఋజువుగా లేదు. ప్రతివాది చెప్పిన విషయముల నమ్మినంత మాత్రమున అతనిబాధ్యత వదలిపోలేదు. ప్రతివాది చెప్పిన వ్యయములలో కొన్ని కేవలము కల్పితములై యుండవచ్చును, కనుకవాది స్వయముగా విచారించి, అటుపిమ్మట మాత్రమే ఋణమొసగి యుండవలెను. పైరెండు పరతులలో నేదియు, ప్రస్తుత దావాయందు ఋజువురాలేదు. అనినుడువుచు న్యాయమూర్తులు అప్పీలును ఖర్చులతో సహా త్రోసివేసిరి.

భీమునిపట్టణము

పరశురామప్రీతి

భీమునిపట్టణమునకు సుమారు 7 మైళ్ల దూరమున నున్న అవనాపను గ్రామము 1 వ తేదీని పూర్తిగా కాలిపోయినది. సుమారు 800 ఇండ్లు కాలిపోవుటచే ప్రజలకు చాలనష్టము కలిగినదని తెలియుచున్నది. ఆగ్రామమున గల పెంకుటిండ్లు తప్ప తక్కినవన్నియు అగ్నిహోత్రుని పాలిట బడెను. ప్రజలు యెండలకు తాళలేక నిలువనీడ లేక చాల యిబ్బందిపడుచున్నారు.

బదలాయింపు

ఈపట్టణమున సుమారు 3 సంవత్సరములనుండి సబరిజిస్ట్రారుగా పనిచేయుచున్న వి. నాగన్న నాయుడుగారు గుంటూరుజిల్లా పొన్నూరుగ్రామమునకు బదలీచేయబడిరి. వారిస్థానే వచ్చిన వై. నారాయణరావునాయుడుగారు 1 వ తేదీని చార్జి పుచ్చుకొనిరి.

(స్వకీయ విలేఖరి)

స్త్రీలకు వోటింగు హక్కు

భావి భారతరాజ్యాంగ మందు స్త్రీలయొక్క స్థానము

శ్రీమతి డా॥ ముత్తులక్ష్మి రెడ్డిగారుమాకిట్లు వ్రాయుచున్నారు:—

రాష్ట్రీయ శాసన సభలకును ఫెడరలు శాసన సభలకును కూడ స్త్రీలయొక్క వోటింగు హక్కు నధికము చేయుటకు శ్వేత పత్రముయొక్క సూచనలోధియను కమిటీయొక్క సిఫార్సు కంటె నెక్కువ సంకుచితము గాకున్నది. అఖిలభారతీయ మహిళా సంఘములు మూడును కూడ యుక్త వయస్కులను వోటింగు హక్కును సమష్టి నిగౌణక వర్గములను ప్రత్యేక స్థానములందక పోవుటకును, బహుకంయగారోరియుండెను. ఇప్పుడు స్త్రీలకు వోటింగు హక్కునకు పురుషులకు వలెనే అస్తియును, విద్యా సంపాదనమును ఆధారము చేయబడుటకు సూచింపబడుట మాత్రమేగాక, పురుష వోటర్ల సంఖ్యకును, స్త్రీ వోటర్ల సంఖ్యకును మధ్య గల తారతమ్యము సుతరాగ్రించుటకుగాను స్త్రీ వోటర్ల సంఖ్యను అధికము చేయుటకు ప్రస్తుత రాష్ట్రీయ శాసనసభలకు వోటర్లయొక్క భార్యలుకూడ భావిరాష్ట్రీయ శాసన సభలకు వోటర్లగుటకు అర్హత పొందుదురు.

మరియు బ్రిటిషు ప్రధానామాత్యుని సాంఘిక నిర్ణయమును, భారత మహిళా సంఘములన్నియును పెక్కుపార్శ్వ నిరసించి నప్పటికిని. ప్రస్తుత సూచనయందు స్త్రీలు వివిధసంఘములుగా విధింపబడిరి. ఇది నిజముగా లోధియను కమిటీ యెదుట సాక్ష్యమిచ్చిన స్త్రీలందరిచేతను స్పష్టముగా ప్రకటింపబడిన కోర్కెకు విరుద్ధముగా నున్నది.

ఇటీవల బొంబాయిలో సమావేశమయిన మూడు మహిళాసంఘములు యొక్క ప్రతినిధులను, శ్వేతపత్రముయొక్క సూచనలను జాగ్రత్తగా పరిశీలించిన పిదప వాటిని నిరసించుచు తంతివార్తలను ప్రధానమంత్రికిని, ఇండియామంత్రికిని పంపుటమాత్రమేగాక, యీ మూడు మహిళాసంఘముల పక్షమున శ్రీమతి సరోజినీదేవి, బీగంపా నవాజు గార్లచేత రెండవకొండుటేబిలు సభ ఎదుట పెట్టబడిన తమ మొట్టమొదటి విజ్ఞప్తియందుగల సూచనలకనుగుణ్యము గా కొన్ని ప్రత్యామ్నాయ సూచనలను కూడ గావించిరి.

సూచనరాజ్యాంగమందు స్త్రీలయొక్క స్థానమును, ఓటింగు హక్కును అధికముచేయుటకు బ్రిటిషు మహిళా సంఘములయొక్క ప్రయత్నములకు మాకృతజ్ఞతను దెలుపుచున్నాము. కాని, నిజమైన బాధ్యతాయుత జాతీయ ప్రభుత్వము క్రింద మాత్రమే యెట్టిసంఘసంస్కారముగాని సాంఘిక పునరుద్ధరణగాని. బాధ్యపడగలదను ప్రత్యయమును మేము వినయపూర్వకముగా వారియొక్క దృష్టికి తెచ్చుచున్నాము.

భావిరాజ్యాంగమునందు పురుషులకైనను నిజమైన బాధ్యతయును, పారస్వత్వములును, లేనపుడు, యికస్త్రీలకు అట్టి బాధ్యతను, పారస్వత్వములను, అనుభవింపగలుగుట కెంతమాత్రము నేర్పడదు. శాసనసభలు ప్రజలకు పూర్తియగు బాధ్యతలను పొందియున్నపుడు మాత్రమే స్త్రీలవోటింగు హక్కునకు నిజమైన విలువ యుండగలదు.

శ్వేతపత్రము ప్రకారము, గవర్నరు జనరలు రిజర్వుడు శాఖలపై తనకు గల యధికారమును ప్రత్యేక బాధ్యతలను పొందియుండుట మాత్రమేగాక అవసరసమయములందు మంత్రులనుండేగాని లేక శాసనసభలనుండి గాని యెట్టి సలహాయును గైకొనకుండ చట్టములను గావించుటకు ప్రత్యేకాధికారములను పొందియుండును. ఇట్టి చట్టములు గవర్నరుజనరలు చట్టము లనబడును. కొన్ని అతిముఖ్య విషయములందు గవర్నరుజనరలు మంత్రులకుగాని శాసన సభలకుగాని బాధ్యత వహింపడని శ్వేతపత్రమునందు స్పష్టము చేయబడినది.

అతడు వైటుహాలునుండి సరాసరిగా తన యధికారమును పొందును. తాను గైకొను నెట్టి చర్యకైనను బ్రిటిషు ప్రభువునకును బ్రిటిషు ప్రభుత్వమునకును, పార్లమెంటునకును, బాధ్యత వహించును. భారతదేశమునకు 6000 మైళ్లదూరము దున్నట్టి ప్రజలు గవర్నరు జనరలుయొక్క చర్యపై తీర్పుగావింపవలెను గాని, అతని పరిపాలనముతో ప్రత్యక్ష సంబంధమును గలిగియున్నట్టియు, అతని చేతనమును చెల్లించుచున్నట్టియు, భారతదేశప్రజలు అతనిచర్యపై తీర్పుగావింపజాలరు.

రాష్ట్రీయ గవర్నరులకు గవర్నరు-జనరలుయొక్క యధికారము వంటి ప్రత్యేక బాధ్యత లాసగబడును. ఇంతేగాక ప్రస్తుతగవర్నరులకు లేనట్టి యొక నూతనాధికారమును అనగా ఆర్డినెన్సు గావించు అధికారము కూడ నొసగబడును.

మరియు, సంస్థానాధిపతులు ఫెడరలు శాసన సభలయొక్క క్రింది సభకు మూడవవంతు సభ్యులను తమ సంస్థానములనుండి నామినేటు చేయవచ్చును. అనగా 375 లో 125 గురు సభ్యులు సంస్థానాధిపతులచేత నామినేటు చేయబడినవారై యుందురు. ఉన్నతసభకు కూడ నిదేవిధముగా 260 లో 100 గురు సభ్యులు సంస్థానముల నుండి నామినేటు చేయబడినవారై యుందురు. సంస్థానాధిపతులు ఏ కొద్దిమందిమాత్రమో తప్ప తక్కినవారందరును తమ సంస్థానములను నిరంకుశముగా పరిపాలించువారే యను సత్యమును మేము మన్నటికిని మరవజాలము. ఇది భారతదేశమునకు బాధ్యతాయుత ప్రభుత్వమా? లేక తరచుగా వాగ్దానము చేయబడినట్టి డొమినియను స్టేటుస్సా? లేక గవర్నరు-జనరలు గవర్నరులు సంస్థానాధిపతులు వారి ప్రతినిధులతో కూడిన నిరంకుశ ప్రభుత్వమా?

ఇండియామంత్రి కార్యాలయము లన్నే యుంచబడును. "ఇతరమంత్రులకోబాటు తానుకూడ తన శాఖోద్యోగులనుండి పొందెడి సహాయమునకు తోడుగా కొద్దిమందిప్రత్యేకసలహాదార్ల సహాయ తనయధీనమందుంచుకొనుటతనయొక్క విధియనునట్లు ఇండియామంత్రికి బాధ్యతలు లేకపోగబడును." అని 67-వ పేరాలో చెప్పబడినది. మరియు 72-వ పేరాలో చెప్పబడినప్రకారము ఇండియను సివిలు సెర్వీసు, పోలీసు సెర్వీసు, మతశాఖలకు ఇండియామంత్రిచేత నియామకములు గావింపబడును. నూతన రాజ్యాంగచట్టము అమలు జరుపబడిన పిదప ఐదేండ్లు పూర్తి కాగానే, అటుతరువాతనుండి ఇండియను సివిలు సెర్వీసు, పోలీసు సర్వీసులకు నియామకములగూర్చి ఇండియా ప్రభుత్వముయొక్క సలహాతో నొక స్టాట్యూటరీ విచారణ జరుపబడును. అట్టి విచారణయొక్క ఫలితములపై నిర్ణయము గావించుటకు బ్రిటిషుప్రభుత్వమునకును, పార్లమెంటునకును, పూర్తి యధికారముండును.

స్టాట్యూటరీ రైల్వేబోర్డుగూర్చి సూచనలను రాజ్యాంగచట్టమందు "ప్రధాన హక్కులు" చేర్పబడకపోవుటయును, చాల అసంతృప్తికరముగా నున్నవి.

నూతన పరిపాలనాయంత్రముయొక్క ఖర్చు అధికమై, దానితోబాటు సామాన్య ప్రజలపై పన్ను అధికము చేయబడును గాని దేశ పరిపాలనమునందు ప్రజల కట్టి బాధ్యతగాని, నిజమైన అధికారము గాని యొసగబడదు.

ప్రపంచములో స్వేచ్ఛ యనుభవించుచున్న యితర దేశములందు స్త్రీలు విద్యయందును, సంఘములో నుచితస్థానము పొందుటయందును, ప్రజాహిత జీవితములో పాల్గొనుటయందును చాల ముందంజవేయుచున్నారని భారత మహిళామణులు బాగుగా గ్రహించియే యున్నారు.

భారతదేశములో పూర్వాచారములకు లోబడియున్నట్టి కొద్దిమంది వ్యక్తులుమాత్రమే తప్ప తక్కిన పురుషు లందరును తమకు గల సామాన్య హక్కుల నన్నిటిని తమ స్త్రీలకుకూడ యొసగుటకు సిద్ధపడియే యున్నారని ప్రజాహిత జీవితమందు మాకు గల యనుభవమే చెప్పుచున్నది. ఇందుకు నిదర్శనముగా నూంటుఫర్డు సంస్కరణములు వచ్చినపిదప దేశములో రాష్ట్రీయశాసనసభ లన్నియుకూడ తమ స్త్రీలకు వోటింగు హక్కు నొసగుట మాత్రమేగాక స్త్రీలనుండి యెట్టి స్వప్రయత్నము లేకుండనే వారు శాసనసభలలో స్థానమునాక్రమించుటకుకూడ అర్హతనిచ్చిరి. స్వపరిపాలన మనుభవించుచున్నట్టి ప్రాన్సజపాను మున్నగు నాగరిక దేశములలో స్త్రీలకు యింకను యివ్వబడకున్నట్టి పౌరసత్వములను నేడు భారతనారీమణులందర్గును పొందియుండుట గల్పింపవలసిన విషయమై యున్నది. కాబట్టి భారతదేశమందు మేము ముఖ్యముగా పడుచున్న కష్టము పురుషులు తమ హక్కులను మాకొసగుట కిష్టపడకపోవుటగాదు. పురుషులు తమ స్త్రీలకు యివ్వగలుగుటకు మొట్టమొదట తమకు గల హక్కులే అతి స్వల్పమై యుండుట మాకు ముఖ్యకష్టమైయున్నది.

మేము పురుషులనుండి మా హక్కులను కోరినపుడు "స్త్రీలు బానిసలై యున్నచోట, పురుషులెట్లు స్వేచ్ఛ ననుభవింపగలరు?" అని వారిని తిరుగా ప్రశ్నించుచుంటిమి. కాని శ్వేతపత్రమును చదివిన పిమ్మట మేము యీ ప్రశ్నను తిరుగవేసి "పురుషులు బానిసలైయున్నచోట స్త్రీలెట్లు పూర్వాచారశృంఖలములనుండి విముక్తిచేయబడగలరు?" అని ప్రశ్నింపవలసియున్నది. టర్కీదేశమందు స్త్రీలు ఘోషా పద్ధతి, బహువివాహత్వము, సంకి యెంత త్వరగా విముక్తులై, తమ హక్కులను సంపాదించి, యిపుడు తమ పురుషునితో సమానస్థానమును, స్వేచ్ఛను అనుభవించుచున్నారో, మనము చూచుచునే యున్నాము. ఒకప్పుడు చాల వెనుకబడియుండబట్టి చీనాదేశస్త్రీలుకూడ యిప్పుడు తమహక్కులను సంపాదించిరి. పిరికిప్పుడు వివాహవయస్సు అధికము చేయబడినది. బహుపత్నీత్వము శాసనము వలన నిషేధింపబడినది. చీనాదేశస్త్రీలు యిప్పుడు పోలీసు దళమందును, సైనికశిక్షణమందును చేర్పుకొనబడుచున్నారు. జపానుదేశ స్త్రీలు వోటింగు హక్కును పొందకపోయినను స్వాతంత్ర్యమును నుభవించుచున్నట్టి యూరపుదేశస్త్రీలతో సమాన స్వేచ్ఛ ననుభవించుచున్నారు.

కాబట్టి వ్యక్తికాసమునకును, జాతి వికాసమునకును స్వేచ్ఛయును బాధ్యతయును, అత్యంతావశ్యకములనియు, భారతదేశమందు సంపూర్ణబాధ్యతాయుతమగు ప్రభుత్వముక్రింద మాత్రమే స్త్రీపురుషులుసుఖములను పరిపూర్ణనికాసము చెందగలరనియు, మేము నిశ్చయముగా నమ్ముచున్నాము.

భీమునిపట్టణము పురపాలకోన్నత పాఠశాల

పాతవిద్యార్థిసంఘ వార్షికోత్సవము

భీమునిపట్టణము పురపాలకోన్నత పాఠశాల పాతవిద్యార్థిసంఘ వార్షికోత్సవము యీ నెల 30 తేదీని జరుపుటకు నిశ్చయించడమైనది. కావున పాతవిద్యార్థులెల్లరు సంవత్సరము చందారు 1 యీ దిపన సంపాకముచేసినవారికి పంపించ ప్రార్థితులు.

బలభద్రుని గురయ్య
సంయుక్త కార్యదర్శి.

ఆంధ్రక్రైస్తవ కన్వెన్షన్ దర్శించుటకు వచ్చువారి సౌకర్యార్థమై మరి రెండు దినములకు పొడిగింపబడినది.

సాయంత్రం 6-30.] ఏప్రిల్ 9-వ తేది ఆదివారము వరకు రాత్రి 9-30.]

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ

మెట్రో—గోల్డ్విన్—మేయరు కంపెనీవారిచే తయారుచేయబడిన

అడవుల యిడుములు (ట్రెడర్ హారన్)

క్రైస్తవ పాదిరీ సాహసచరిత్ర

క్రైస్తవ పాదిరీదొరసాని ఆఫ్రికాలోని అడవులలో తనముద్దుబిడ్డను గోల్పోవుట

అడవిజాతులకు ఆమె నాయకురాలగుట అంధకారబంధురమైన

ఆఫ్రికాఖండపు దుర్గమారణ్యము లన్నియు తెరమీద కన్పించును.

భారత శాసనసభ

క్రిమినలు లాసవరణచట్టము ఆమోదింపబడెను

ఢిల్లీ ఏప్రిల్ 7:—

నేడుదయము భారతశాసనసభయందు రాష్ట్రీయ క్రిమినలు లాసవరణచట్టము 48-30 వోట్లతో ఆమోదింపబడినది.

ఉనయం సభసమావేశమయినవెంటనే సి. ఎం. టివారిగారు గైనిగారి స్థానేసభ్యులుగ నియమింపబడినవారు రాజభక్తిప్రమాణము గైకొనిరి.

వైమానికసంఘములకు సహాయము

ప్రశ్నోత్తరముల సమయమున ఎం. సి. రాజాగారు విమానదళములకు ప్రభుత్వమువారు ధనసహాయము చేయుటను గూర్చి కొన్ని ముఖ్యమగు ప్రశ్నల వేసిరి. సర్ ఫ్రాంకు నాయిసుగారు ప్రత్యుత్తరము జెప్పుచు, వైమానికసంఘములు యుద్ధసమయమున తోడ్పడుటకు ఉద్దేశింపబడలేదనియు, ప్రజలు విమానములపై ప్రయాణము చేయుటకు అలవాటుపడుదు రనియు, అందుకు ఇవి తోడ్పడునను తలంపుతోనే ధనసహాయము చేయుచున్నా రనియు, భారతీయులకు విమానము నడపుశిక్షణ యొసంగబడుననియు, ప్రభుత్వసహాయమును పొందుచున్న వైమానికసంఘములందు పిలటు శిక్షణ నొసంగు ఉపాధ్యాయులు ఆర్గురు ఆంగ్లేయులు నియమింపబడిరనియు, నల్గురు సహోద్యోగులు భారతీయులు గలరనియు, వారు పై ఉద్యోగమునకు నియమింపబడుగల రనియు దెలిపిరి. ఆర్గురు నేల ఇంజనీరులు భారతీయేతరులు గలరు. వారి సహాయులను అప్రెంటిసు ఇంజనీరులు భారతీయులు గలరు. పై ఉద్యోగములకు తగినభాధ్యతగలవారు దొరకరు. వైమానికసంఘములకు [illegible] భారతీయేతరులే. (అ.ప్రె)

గ్రామోద్యోగ సోదరులకు మనవి

మహాశయులార!

ఆంధ్రదేశ గ్రామోద్యోగ సోదరుల కష్టనిష్ఠురములను, సాధక బాధకములను ప్రభుత్వమువారికి దెలిపి సానుకూల మొనర్పవలెను నుద్దేశముతో "గ్రామోద్యోగి" యను పేరుతో నొక పత్రికను ప్రారంభించినారము. ఆయా మండలములలోని గ్రామోద్యోగ సోదరు లెల్లరును బత్రికాగ్రాహకు లయి తమతమ కష్టసుఖములను దప్పక పత్రికకు దెలుపుచుండవలెనని కోరుచున్నారము. గ్రామోద్యోగులకు సంబంధించిన సమస్త విషయములను నిర్భయముగ ప్రచురించి తద్విషయపారశ్యతకు దోడ్పడుటయె మా పత్రికోద్దేశముగావున సోదరులెల్లరును నప్పటప్పటి వ్యాసముల నంపి మాయుద్దేశముల సఫలమొనర్ప వేడుచున్నారము.

సాహిత్యవిశారద,
కోన వెంకటరాయశర్మ,
సంపాదకుడు.

వసంతవాడ (ఏలూరుతాలూకా)

పంచాయతీ ఎలెక్షనులు

ది 30-3-33 న మా గ్రామములో మ॥ రా॥ శ్రీ పిల్లారిశెట్టి బాబురావునాయుడుగారిచే పంచాయతీ ఎలెక్షనులు జయప్రదముగ జరుపబడినవి. ఈ క్రిందివారే కాంగ్రేసుగ మెంబర్లుగ నెన్నుకోబడిరి.— 1. సామవేదం సత్యనారాయణమూర్తి (ప్రసిడెంటు) 2. పరిశే సుబ్బారావు (వైసుప్రసిడెంటు) 3. జమ్మిశెట్టి వెంకట్రామయ్య, 4. నూలు సత్యనారాయణ, 5. భావరాజు సత్యనారాయణ, 6. నెర్సు పుల్లాయి, 7. జోగివెంకాయ, 8. వేములపల్లి సత్యనారాయణ, 9. సమ్మెంగి అప్పన్న, 10. కానుమోలు సుబ్బారాయుడు, 11. మహమద్ యిస్మాయిల్ సాహెబు, 12. పోలి పెద దానెన్న, 13. నెర్సు శ్రీరాములు, 14. వీరవల్లి వెంకటస్వామి, 15. కొసనం శ్రీరాములుగార్లు.

(గ్రామవారి)

ఫ్రెంచి జమీనికరాలు హిట్లు అనునామె నేడు రంగూనుమీదుగా బాంకాకు వెళ్లెను. కలకత్తాలో బయలుదేరి బాంకాకు వెళ్లెను.

చీరాల

(స్వకీయవిలేఖరి)

బీదలకు విందు

చీరాల, ఏప్రిల్ 5:—

మాగ్రామ ఫరపాలక సంఘోద్యోగులు కొంత ద్రవ్యమును వసూలుచేసి మొన్న గరల్ స్కూలులో బీదలకు గొప్పవిందు చేసిరి. షుమారు 2 లేక మూడువేలమంది కడుపార భుజించి సంతుష్టులైరి.

శ్రీరామనవమి ఉత్సవములు

నిన్న యీగ్రామములో పలుచోట్ల సీతాకళ్యాణములు జరిపిరి. గ్రామసంతయు శోభాయమానముగా నుండెను. ప్రతిపందిరిలోను భజనలు తరంగములు. పండరీభజనలు జరుగుచున్నవి.

తెనాలి తిరునాళ్లు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, ఏప్రిల్ 5:—

నిన్న శ్రీరామ నవమి సందర్భమున శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం, అతి వైభవంగా, అమితానందంగా, బహుజయప్రదంగా జరిగింది. 50 వేల స్త్రీ పురుషజనం పగలు 10 గంటల కల్లా బజారులన్నీ కిటకిటలాడేట్లు నిండారు.

గాంధిచౌకు మొదలుకొని గాడిభావివరకు బ్రహ్మాండమగు పందిళ్లు వేశారు.

ప్రతి పందిరియందును ప్రసిద్ధిగాంచినవారిచే పాటకచేరీలు, నాగస్వర వాయిద్యములు, హరికథాకాలక్షేపములు, జరుగుచున్నవి. ఇవిగాక బహుప్రక్క సినిమావారు, మరొకప్రక్క సర్కసువారు, యింకొకప్రక్క [illegible] ఆటలమీద ఆటలు ప్రదర్శిస్తున్నారు. మొత్తంమీద తెనాలి యీ మూడుదినములు ఆనందతరంగాల్లో తేలిపోతున్నది.

హోలీ ఇస్మాయిలు సేటుగారు ఒసంగిన విందునకు హైదరాబాదు యువరాజుగారు నవాబు అజంజాగారును ఆయనయొక్క తుర్కీ రాజవంశీకురాలైన భార్యయును మైసూరు దివాను మీర్జా ఇస్మాయిలుగారును ఆయన భార్యయును మైసూరు రాజకుమారా దేశరాజఅర్సుగారును మరికొందరు ప్రముఖులును ఆ విందునకు వచ్చిరి.

నెల్లూరు ఆఫీసర్లక్లబు ఆదివారము 9 తేదీ సాయంకాలము సెలకొల్పబడును. మాస్టర్ మాన్ ఐ. సి. యస్. కలెక్టరుగారు అధ్యక్షతవహించెదరు. జిల్లాజడ్జి భుజంగరావుగారు అతిథులకు విందొసంగెదరు.

ఫ్లారెన్సులో జరుగనున్న అంతర్జాతీయ గాయక సభకు ధర్మపురి మహారాజాసాహెబుగారి ప్రతినిధిగా కన్నయలాలు వకీలుగారు పంపబడిరి. వీరు గత ఆదివారం ఓడయెక్కి వెళ్లిరి. ధర్మపురి మహారాజాగారు రచించిన "సంగీతభావ"యను పుస్తకము ఆసభలో నివేదించెదరు. పాశ్చాత్య సంగీత సర్వస్వమ్ము లిపిని భారతదేశపు సంగీతమునకు ఉపయోగింపదలంచిరి.

ఈ సభ ఫ్లారెన్సులో ఏప్రేలు నెలాఖరున జరుగును.

అగర్తాలాకు ఉత్తరముగానున్న నొక గ్రామంలో నొకతావున సంస్థానాధికారులు త్రవ్వగా నచట గుహలు కన్పించెను. ఒక గుహలో సిమెంటుకంకరతో కట్టబడిన గోడలవంటి గోడలు కన్పించెను. కొన్ని మట్టిపాత్రలు కన్పించెను. అందులో అస్థులు, భస్మము, తావళము కన్పించెను. ఈ భస్మము ఒక బౌద్ధ సన్యాసిదై యుండవలెను. తార విగ్రహము కాన్పించెను.

తిప్పేర జిల్లాయొక్క పూర్వ చరిత్రనుబట్టి చూడగా అశోకునికాలము నాటివాడగు నరంగిక మహారాజా కాలమునుండి యీ ప్రాంతమున బౌద్ధ ప్రచారము జరిగెనట.

రాజసాహి జిల్లాలో నీమ్లాయను గ్రామంలో 20 చేతులు గల సింహవాహిని యను దేవతా విగ్రహము 20 చేతులు గలది దొరికెను.

గణేశ విగ్రహము ప్రక్కన అదిపడియున్నది.

రాజమండ్రి

(స్వకీయ విలేఖరి)

వైశ్యవింతతూద్వాహము

వితంతు శరణాలయ బాలికయగు శ్రీమతి రాజమ్మ అనునామెకును శ్రీయుత కారుమూరి వీరన్నగారికిని 24-3-33 తేది సాయంత్రము 4 గంటలకు ఆనందోద్యానమున (శరణాలయ భవనమున) శాస్త్రోక్తపద్ధతిని చేబోలు చంద్రశేఖరంగారి పౌరోహిత్యమున పెద్దల సమక్షమున వివాహము జరిగినది. ఈ వివాహము జూచుటకు వైశ్యులలోని స్త్రీపురుషులు నేకులు వచ్చిరి. వివాహసమయమున స్వదేశీ డేబురుమాళ్లు పంచిపెట్టబడినవి. మరునాడు (మధ్యాహ్నము 3 గంటలకు) టీపార్టీ జరిగినది. సాయంకాలము బాండు వాద్యముతో మోటరుకారుపైని యూరేగింపు జరిగినది వైశ్యులలో వైకుంఠరావుగారు శాస్త్రిగారు మరికొందరు పూనుకొనిరి. ఈ వివాహసందర్భమున వైశ్యులలో గొంత సంచలనము గలిగినదని చెప్పవచ్చును. నరులకు జాలరుమంది సాయపడిరి.

కె. యస్. వి. శాస్త్రిపతి.

నంద్యాల

(స్వకీయవిలేఖరి)

శ్రీ రామనవమి ఉత్సవములు ఆపుదల

నంద్యాల, ఏప్రియల్ 5:—

శ్రీ ముఖ సంవత్సరము యుగాది పండుగనాడు శ్రీ రామనవమి వుత్సవములుగాని నంద్యాలలో జరుగలేదు. మహమ్మదీయ వైమమ్యముల వలన ఏటాటి సభలుగాని భజనలుగాని దేవతా వుత్సవములుగాని జిల్లా సూపరింటెండెంటుగారి లైసన్సు లేకనే జరుపకూడదని సెక్షను 144 క్రింద నంద్యాల జాయింటు మేజిస్ట్రేటుగారు 2-4-33 వ తేదీన వుత్తర్వుచేసిరి. హైరోడ్ వీధిలో మామూలు మార్గమున పోవుటకు జిల్లా సూపరింటెండెంటు అనుమతి యివ్వనందున హిందువులు తమ వుత్సవములు మానివేసిరి. ఇటీవల సెషన్ కోర్టువారు టెంపరరీ ఇంజంక్షన్ ద్వారా వ్యాజ్యము తీర్మానము అగునంతవరకు ప్రతివాదులు గావుండే మహమ్మదీయులు క్రొత్త మసీదుకడ్డ హిందువుల వుత్సవములను ఆక్షేపణ చేయకూడదని ఉత్తర్వు ఇచ్చియుండినందువల్ల ప్రభుత్వము వారు నిరాటంకముగా తమ ఉత్సవములు జరిపించుదురని హిందువులు భ్రమపడి జిల్లాఅధికారులను పెక్కుమార్లు సందర్శించిరి. కాని టెంపరరీ ఇంజంక్షన్ వారి కంతే ముఖ్యము గాదనియు కోర్టులోని వ్యవహారము ఫైనల్ అగు నంతవరకు అధికారులు ఉత్సవములు జరిపించుట అసంభవమనియు తెలిపిరి.

శ్రీరామకృష్ణ పరమహంస సమాహితీ వ్యాయామమండలి

నంద్యాల శ్రీరామకృష్ణ పరమహంస మారుతివ్యాయామమండలివారి చతుర్థ వార్షికోత్సవము నిన్నటిదినం సాయింత్రం 5 గంటలకు రాజశ్రీ యస్. ఎ. రాజగోపాలాచారి అయ్యంగారు గారి అధ్యక్షతక్రింత మండలి ఆవరణములో జరిగినది. రాజశ్రీ రాజపెద్దసుబ్బరాయుడు చెట్టిగారు వారి కనివేదికను చదివిరి. వ్యాయామపోటీపరీక్షలయందు గెలుపొందినవారికి రజితపతకములును ఖద్దరు వస్త్రములును బహుమతిగా యివ్వబడినవి. బ్రహ్మశ్రీ మహానందయ్యగారు శ్రీమారుతి ధ్వజారోహణము జరిపిరి వ్యాయామమును గూర్చి యుశ్రీరామకృష్ణుని జీవితమునుగూర్చియు పెక్కుమంది వుపన్యసించిరి. సభవారి కందరికి చందనతాంబూల పానకపణ్యారములు ఇవ్వబడినవి.

సహగమనము చేయుటకై హమీర్పూరు జిల్లాలో నొక స్త్రీ భర్త శవము కాలుచున్నప్పుడు అతితిపై పెక్కెను. ప్రక్కనున్నవారు చూచి ఆమెను నిరుత్సాహపరచి వెనుకకులాగి యుండకపోవుట నేరమని కేసు చేయబడెను. ఆత్మహత్య గావించుకొనుచున్న వానిని ప్రక్కనున్నవాడు నివారించుటకు బాధ్యుడగునా లేదా యనునిమయము అలహాబాదు హైకోర్టులో విచారణలో నున్నది.

వార్తావళి

దేశీయవార్తలు

కలకత్తాలో బక్రీదు ఉత్సవ సందర్భమున కొట్లాట జరిగెను 7

భారత శాసనసభలో రాష్ట్రీయ క్రిమినలు లా సవరణ చట్టము ఆమోదించబడెను 5

సంయుక్తరాష్ట్రముల క్రొత్త గవర్నరు చట్టూరి నవాబుగారు ఉద్యోగము స్వీకరించిరి 7

విదేశవార్తలు

ప్రభువుల సభలో జాయింటు కమిటీ తీర్మానము ఆమోదించబడెను 4

జాయింటు కమిటీ బ్రిటిషు సభ్యుల పేర్లు దెలిసెను 4

వి. జె. పటేలుగారికి అస్వస్థముగనున్నది 7

నాలుగుదేశముల ఒడంబడికను జర్మనీ నిరాకరించెను 7

స్థానికవార్తలు 8



ఆంధ్రపత్రిక

1933 సం॥ ఏప్రిలునెల 7-వ తేది

శుక్రవారము

ముగింపు

(:)

ప్రభువులసభలో జాయింటు కమిటీ గూర్చి ప్రభుత్వమువారు ప్రతిపాదించిన తీర్మానమేక్రమముగ నామోదింపబడుట వింతగాదు. ఇటుల జరుగునని మొదటనే భావింపబడెను. ప్రభుత్వమువారు అత్యంతమగు జాగరూకతతో ప్రవర్తించిరి. శ్వేతపత్రము గూర్చి చర్చకుగాని నిర్ణయమునకు గాని వీరు అవకాశమిచ్చియలేదు. జాయింటు కమిటీని నియమించు సూచనమాత్రమే చర్చింపబడెను. ఇందులు కన్నిపక్షముల వారును సుముఖులేయని తెలిసిన విషయమే. ఇంతవరకు రౌండుటేబిలు సమావేశమున పార్లమెంటు నిరాకరించిన లేబరు పక్షమువారు గూడ జాయింటుకమిటీలో జేర నిశ్చయించుటచే, యీ విషయమై ఎట్టి ప్రాతికూల్యము లేదని తెలిసియే యుండెను. శ్వేతపత్రమును మార్చుట కవకాశముండునని, ప్రభుత్వతీర్మానము మూలమున గన్పట్టెను. ఇట్టియూహను సాంకీ॥ ప్రభువుగారు గూడ బలపరచిరి. మార్పు జరుగుచో, శ్వేతపత్రము నది నింకను సంకుచితపరచునుగాని దానిని విశాలపరుపజాలదు. ప్రభువులసభలోను కామన్సు సభలోను జరిగిన చర్చబట్టి ఒక్క విషయము పరిస్ఫుటమయినది. డైహార్డులకును, ప్రభుత్వపక్షము వారికిని మధ్య ఎంచదగిన భేదము గనుపించదు. డైహార్డులు తమభావముల నెక్కువ పరుషముగ దెలిపినను, ఆచరణయందు ఉభయులును ఏకీభావముతోనే జూపుచున్నారు. ఇంతకుపూర్వము డైహార్డు పక్షమువారికిని, ప్రభుత్వమునకును మధ్య తీవ్రమగు విభేదములును పోటీయు గలవని యూహించినవారి కిది యంతయు వట్టి యార్భాటము తప్ప నిజము గాదనితేలెను. భేద మేల యుండవలెను? ఉభయులును ఆచరణలో నొక్కరీతినే మెలగుచున్నారు గద.

చర్చిల్ గారు జాయింటుకమిటీలో చేరజాలమని తెలిపినమాట నిజమే. కాని, డైహార్డుపక్షమువారు జాయింటుకమిటీని బహిష్కరింపలేదు. వారికి సభ్యత్వ సంఖ్య లింకను చాలవని, గగ్గోలుపెట్టబడుచున్నది. చర్చిల్‌గారి అనుచరులగు క్రాడక్కు, కడోగను, సాలిసుబరీ ప్రభువుగార్లు మున్నగువారు సెలెక్టుకమిటీలో చేరెదరు. చర్చిల్‌గారు వెలుపలనుండి శ్వేతపత్రమును నిష్ఫలముగావించు యత్నములనుగావించి, ఆందోళన సలుపుచుందురు. కాంగ్రెసుప్రతినిధుల నసలే ఆహ్వానింపరట. కామన్సుసభలోకన్నను, ప్రభువులసభలో డైహార్డు లెక్కుడు స్వేచ్ఛగ విజృంభించిరి. ఇది సహజమే. ప్రభువులసభలో వీరికెక్కుడు అనుకూలవాతావరణము గలదు. బొంబాయి గవర్నరుగనుండి, పిమ్మట ఈవిధ్వు హైకమిషనరు పదవినుండి ఉద్యోగభ్రష్టులుగావింపబడిన లాయడుప్రభువుగారు డైహార్డువాదమును దెలిపి, శ్వేతపత్రమును పూర్తిగ నిరసించిరి. శ్వేతపత్రము భారతదేశములో సంతృప్తినిగలిగింపదని, వీరు నెల్లడిజేసిరి. భారతదేశమునకు బ్రిటీషువారు వాగ్దానములగావించిన విషయము అసత్యమనియు, 1919 సంవత్సర ప్రకటన మొక్కటిమాత్రమే వాగ్దానమనియు, పార్లమెంటరీ ప్రభుత్వమును స్థాపించుచో హిందూదేశమునందు సంక్షోభముగలుగుననియు, మున్నగు తీవ్రవాక్యములను వీరు దెలిపిరి. శ్వేతపత్ర మంగీకరింపబడినను, హిందూదేశము తృప్తి జెందదని తెలుపుటలో వీరు సత్యమునే నచించిరి. ప్రభుత్వమువారు తా మియ్యదలంపని అధికారములను తా మిచ్చుచున్నటుల దెలుపుటకన్నను దోసము వేరుండదని, డైహార్డులు తెలుపుటలో సత్యమునే బలుకుచున్నారు. బూటకసంస్కరణములకన్నను, ఎట్టి సంస్కరణముల నీయకుండుటయే మేలగును.

శ్వేతపత్రములోని స్వపరిపాలనము నిరాధారమని దెలుపుటలో అసత్యము గనుపింపదు. డైహార్డు ప్రభువులు సైమను కమిషనునే కొనసాగింపవలెనని గోరుచున్నారు. కాని శాంకీప్రభువుగారు దెలిపిన సంగతులుగాంచిన, యీవిషయమున వీరు భీతిజెంద బనిలేదు. తుదకు సైమనుకమిషను సూచనలే అమలులోకి వచ్చుచో వింతగలుగదు. రీడింగుప్రభువుగారి శ్వేతపత్ర సమర్థనము ఆకునకందని పోకను పొందని రీతిన నుండెను. లేబరుపక్ష ప్రతినిధియగు పాకనబీ ప్రభువుగారు, లేబరుపక్షమువారు సెలెక్టు కమిటీలో పాల్గొన నిశ్చయించిరని, దెలిపి అందుకుగల కారణములను సూచించిరి. కాని జాయింటుకమిటీలో వీరు ఎంచదగిన మార్పులగావింపగలుగుదు రను నమ్మకము గనుపింపకున్నది. ఒక్కసంగతిని మాత్రము వీరు విదితము గావించిరి. ఏరాజ్యాంగవిధానమయినను, ప్రజల యభిమానమును చూరగొననియెడల, అది తిన్నగ కొనసాగదని, వీరు తేటపరచిరి. ప్రజేచ్ఛను సఫలపరచుటకుగాని, వారి యభిమతమును బడయుటకుగాని, ప్రభుత్వమువారు తగినకృషి జరుపలేదు. కనీస ధర్మమగు కాంగ్రెసు నాయకుల విడుదలయినను వీరు జరిపియుండలేదు. దేశమునందు అనుకూల వాతావరణమును గలిగించు ప్రయత్నమును వీరు సాగింపలేదు. మీదుమిక్కిలి నిర్బంధ తీవ్రత రానురాను బలమగుచు ప్రజలలో నిరాశ బుట్టించుచున్నది. డఫ్‌రిను ప్రభువుగారు శ్వేతపత్రమును ఆమోదించుచున్నటుల గనుపించినను, డైహార్డు వాదమునే అనుసరించిరి. భారతీయులు దుష్పరిపాలనకు బూనుచో, బ్రిటీషువారు వెంటనే జోక్యము కలుగజేసికొనవచ్చునని, వీరు అభయమిచ్చిరి.

డైహార్డులు గాని, ప్రభుత్వపక్షవాదులుగాని, భారతీయాభిప్రాయమును కనుగొని దానిని సఫలపరచుట కెట్టి ప్రయత్నములగావింపకున్నారు. బ్రిటీషు అధికారములు నిలచుటకు మార్గమేమిటో, బ్రిటీషులాభములు చెక్కుచెదరకుండనిలచుటకు మార్గ మేమిటో మాత్రమే వీరు ఆలోచించినటుల గనుపించును. ఆ విషయమున వీరిలోవీరికి యీషద్భేదములు కలవుగాని, హిందూదేశాభిప్రాయమును పరిగణింపకుండుటలో నెట్టి భేదములు కనుపింపవు. ఇట్టి సందర్భములలో పార్లమెంటుసభలలో జరిగిన చర్చ, హిందూదేశములో నే పక్షమువారికిని తృప్తినొసగజాలదు. జాయింటు కమిటీ ఏర్పడినపిమ్మట జరిగెడి తంతువలనగూడ ఎట్టి యుత్సాహము జనింపబోదు. శ్వేతపత్రము విశాలవంతమగునను నమ్మకము కలుగదయ్యెను. జాయింటుకమిటీ చర్చవలన, శ్వేతపత్రమునందున్న గోడు గూడ తొలగునను సభిప్రాయము సామాన్యముగ వ్యాపింపకమానదు. హిందూదేశమును సంతుష్టిపఱచుటకు అమూల్యావకాశమును ఇంగ్లండు కోల్పోయెనని చరిత్రకారుడు లిఖింపకమానడు. హిందూదేశములో కాంగ్రెసుపక్షమువారు మాత్రమేగాక, మితవాదులును, తదితర సహకారవాదులును, హిందువులును, మహమ్మదీయులును, సంస్థానప్రజలును మున్నగువా రెల్లరునుగూడ అసంతృప్తి జెందియున్నారనుట నిర్వివాదాంశము. అధినివేశస్వాతంత్ర్య వాగ్దానము తప్పక చెల్లునటుల లేబరుపక్షమువారు పాటుబడెదరని, పాకనబీగారు చాటిరిగాని, వీరు తమ కోర్కెను జాయింటుకమిటీ ద్వారా నెటుల నెరవేర్చికొనగలరో తెలియదు. స్వపరిపాలనమున కొక కాల నిర్ణయముగాని, షరతులుగాని విధింపబడలేదని, లేబరుప్రతినిధి మిగుల గుందెను.

నిజమేమన శ్వేతపత్రమంతయు అస్పష్ట సూచనలతో నిండియుండి, ప్రధానవిషయములను వదలివైచెను. రక్షణలును మినహాయింపులును మాత్రము బలపరుపబడెను. హిందూదేశమునందు నూతన సంస్కరణములను కనుకూల వాతావరణము గలిగింపవలెననిన, నిర్బంధములను విడనాడవలెనని, పాకనబీప్రభువుగారు కోరిరి. కాని, యీ విషయము జాతీయప్రభుత్వమువారి దృక్పథమును జొచ్చినటుల గనుపింపదు. నిర్బంధములద్వారా అశాంతిని దొలగింపవచ్చు ననుభావముమీరి నావహించియున్నటుల దోచును. కాని, వీరి కోర్కె నెరవేరుట దుర్లభమని, ఇంగ్లండులోగూడ ప్రజ్ఞులు గ్రహించుచున్నారు. ఇర్విను ప్రభువుగారు రాజప్రతినిధిగ నుండగ, నిర్బంధవిధానము కొనసాగజాలదని, గ్రహించియే, దానినంతరింపజేసి గాంధి-ఇర్విను ఒడంబడికను ఏర్పరచికొనిరి. కాని పిమ్మటిపాలకు లీమార్గమును మూలత్రోసి, కఠిన నిర్బంధముల నవలంబించి, దేశమును మరల విషమస్థితిలోకి దెచ్చిరి. మహాత్మునికి సంప్రతింపుకు గూడ అవకాశమీయకపోయిరి. ఇర్విను ప్రభువుగా రీసమయమున జాతీయప్రభుత్వమునందు మంత్రిగనుండి ముచ్చటింపవలసివచ్చుటచే, ప్రభుత్వవైఖరిని సమర్థింపక తీరదయ్యెను. జాయింటుకమిటీ కాహ్వానింపబడెడి భారతీయులు రిపోర్టుపై సంతకము జేయుటకుగాని, దానిపై వోటుజేయుటకుగాని సాధ్యపడదని, ఇర్విను ప్రభువుగారు స్పష్టముగ దెలిపిరి. ఇటుల జరుగుచో, భారతీయుల నాహ్వానించినప్రయోజన మేముండును? వీరు ఉత్సవ విగ్రహములవలె కమిటీలో కూర్చుండి చూచుచుండవలసినదేనా? ఇట్టి నియామకము వలన, భారతీయుల కేమాత్రము ప్రయోజనముండదు.

భారతీయుల సలహా గైకొనబడుననుట వ్యర్థవాదము. వీరి సలహాలననుసరించు బాధ్యత జాయింటుకమిటీకి లేనపుడు, వీనినిగైకొని ప్రయోజన మేముండును? ఆవిషయ మెటులున్నను, ఇర్విను ప్రభువుగారు దెలిపిన హిందూదేశానుభవములు కన్సర్వేటీవు పక్షమున కంతకును బనికివచ్చును. భారతదేశమునకు వెడలకముందు, ఇర్విను ప్రభువుగారు డైహార్డు కన్సర్వేటీవు పక్షమువారట. ఐర్లెండుకు హోంరూలును ప్రసాదింప గూడదని, గగ్గోలు బెట్టిన పక్షములోని వారట. చర్చిల్‌గారిక్రింద వీరును బనిచేసిరి. కాని హిందూదేశమునకు వెడలినపిమ్మట, తమ యభిప్రాయము మార్పుజెందెనని, ఇర్విను ప్రభువుగా రంగీకరించిరి. భారతీయుల అశాంతి మిక్కుటముగ నున్నదని వీరు గ్రహించిరి. కాంగ్రెసు పక్షమువారే గాక తదితరులు గూడ తమ వ్యవహారములను స్వయముగ నిర్వహించుకొనవలెనను కోర్కెను గాఢముగ వెలిబుచ్చినటులవీరు కనిపెట్టిరి. ప్రస్తుత రాజ్యాంగ విధానము ఆచరణయోగ్యము కాదని, వీరికి స్పష్టమయ్యెనట. భారతీయులకు బాధ్యతను ప్రసాదించినచో, పరిస్థితులు చక్కబడునని, వీరు గ్రహించిరి. ఇర్విను ప్రభువుగారి ప్రసంగము వారి సహజ సమర్థతను జూపుచున్నదిగాని, ఆచరణయోగ్యముగాని, ప్రస్తుత రాజ్యాంగ విధానము కన్నను, శ్వేతపత్రవిధానమెక్కువ ఆచరణ యోగ్యముగ నున్నదనుట కెటుల సాధ్యమగునో దోచకున్నది. రక్షణలును, అసాధారణాధికారములును, ప్రత్యేక బాధ్యతలును మున్నగున వన్నియు గలసి, రాజ్యాంగ విధానమును నిష్ఫలము గావించుటకే దోడ్పడును గాని, బాధ్యతను శాంతిని పెంపొందించుటకు ఏమాత్రము తోడ్పడజాలవు.

ఇంతియగాక గాంధి-ఇర్వినుబడంబడికలో హిందూదేశమున కనుకూలించు రక్షణ లనుపదము చేర్పబడెను. శ్వేతపత్రమునందు ఆంగ్ల భారత రక్షణ లనుపదములు చేర్పబడెను. ఈ రెంటికిని గల వ్యత్యాసము మిక్కుటము. ఇర్విను ప్రభువుగా రీ మార్పుతో నెటుల సరిపెట్టుకొనిరో తెలియదు. ప్రస్తుత రక్షణలను వీరు నిర్హేతుకముగ సమర్థించిరి. ఇంతియగాక అశాంతిని పోద్రోలుటకు, సమాధాన మార్గమత్యవసరమని ఎంచి, నిర్బంధ విధానమునంతను ఒక్కమారుగ పెరికివైచిన ఇర్వినుప్రభువుగారు మరల నిర్బంధములను ప్రయోగించుపద్ధతితో నెటుల సరిపెట్టుకొనిరో యూహింప వీలులేకున్నది. మొత్తముమీద ఇర్వినుప్రభువుగారును డైహార్డుల వితండవాదమునకు ప్రత్యుత్తరమిచ్చుటకే ప్రయత్నించిరిగాని, భారతీయ దృక్పథమును గ్రహించుటకు గాని, భారతీయాభిప్రాయమును సంతృప్తిపరచుటకు గాని, తిన్నగ యత్నింపరయిరి. ఆర్థికరక్షణలను వీరు సమర్థించిన విధముగాని, ఆర్థికశాఖలో విశేషభాగము బాధ్యతవహింపదనువాదమును ఖండించిన విధముగాని భారతీయులలో నెట్టివిశ్వాసము గలిగింపజాలదు. డైహార్డువాదమును ఖండించు కార్యము, ఇర్వినుప్రభృతుల కవసరము గావచ్చునుగాని, భారతీయులకు దీనితో సంతగ ప్రసక్తిలేదు. డైహార్డువాదము నిక్కాలమున ఏరును విశ్వసింపరు. భారతీయులు పూర్ణస్వపరిపాలనము కోరుచున్నారుగాని, స్వల్పసంస్కరణములను గాదు. సంస్కరణముల నసలే ప్రసాదింపగూడదను పక్షము ఇంగ్లండులో నున్నను, వారి వైఖరిని హిందూదేశములో పాటించువా రుండరు. అందుచే వీరికిని ప్రభుత్వపక్షమువారికిని మధ్య జరిగిన వాగ్వివాదము, భారతీయులకు వ్యర్థముగ దోచును. దీనిని పలువురు కేవలప్రహసనమని గూడ భావించుచున్నారు. ఇట్టిస్థితిలో భారతీయులలో నే పక్షమువారికిని తృప్తినొసగని సంస్కరణములను ప్రవేశపెట్టి, జాయింటుకమిటీలో ప్రవేశమీయబడు స్వల్పసంఖ్యాకు లగు భారతీయులకుగూడ ఓటింగుహక్కును గాని, నివేదికపై సంతకముజేయు హక్కునుగాని ప్రసాదింపక, సంకుచిత రాజ్యాంగవిధానమును నిర్మించి అదియే అత్యుత్తమమని దెలిపి, డైహార్డులను ప్రతిఘటించి ప్రభుత్వమువారింతటి విశాలసంస్కరణముల నిచ్చుచున్నటుల దెలిపి సంతసించువారి ప్రసంగములు భారతీయులలో నేపక్షమువారికిని విశ్వాసము గలిగింపజాలవని, దెలుపనక్కర లేదు.

రుష్యాపై ప్రతీకారము

రుష్యాపై ప్రతీకారపు చట్టమును, కామన్సుసభవా రామోదించియుండుట వింత గాకున్నను, లేబరుపక్షమువారు దీనికి ప్రతికూలముగ వోటుజేసియుండిరనియు, లిబరలుపక్షమువారు తటస్థులుగ నుండిరను విషయమును మరువగూడదు. రుష్యా దోస మొనర్చినను, బ్రిటీషు నిర్బంధితుల విచారణ ముగియువరకును, బ్రిటీషుప్రభుత్వమువారు వేచియుండిన మేలైయుండెడివి. తప్పంతయు రుష్యాపై మోపిన బాగుండెడిది. ఈ లోపలనే తొందరపడి, రుష్యాసరకులను నిరోధించుటకు చట్టమును నిర్మించి ప్రతీకారము సలుపుటవలన, ఇంగ్లండు రుష్యాలకుమధ్యగల సంబంధము మరింత విషమమగుచో వింతయుండదు. ప్రపంచార్థిక సమావేశము నకిట్టి ఎడబాటు, తోడ్పడుననితలంప వీలులేదు. చట్టము తాత్కాలికమే యయినను, దీని ఫలితము ఎట్టి యనర్థములకు దారిజూపునో జెప్ప వీలులేదు. ఇంతయగాక ఒక ప్రభుత్వమువారి ఆంతరంగిక వ్యవహారములలో మరియొక ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనుచున్నారను విమర్శనము సకవకాశము గలుగును. ఇట్టి చర్యలను ఇతరదేశముల ప్రభుత్వములవారుగూడ ప్రారంభించుచో, ఆశ్చర్యముండదు. నూతన చట్టము మూలమున భావి పరిణామ మెటులుండునో యూహింప వీలులేకున్నది.

మద్యపాన నిషేధాంతము

మద్యపాననిషేధమును ప్రవేశపెట్టి దానిని దీక్షతో కొనసాగించిన అమెరికా సంయుక్తరాష్ట్రములు 19 వ తేది రాత్రినుండి దీనిని విడనాడుట, ప్రపంచ శ్రేయోభిలాషులకు విషాదము గలిగింపకమానదు. అమెరికా నిదర్శనమే, ఇతర దేశములనుగూడ నిందుకు పురికొల్పుచున్నది. రూజువెల్టుగారి పరిపాలనలో జరిగిన మొదటి ముఖ్యకార్యము మద్యపాననిషేధాంతమగుట, మిగుల శోచనీయము. అమెరికాను ప్రస్తుత సమయమున ఆర్థికదుస్థితి ఎదుర్కొని యుండవచ్చును. కాని, మద్యపానమును తిరిగి కొనసాగించుట వలన, ఆర్థికస్థితి చక్కబడు ననునూహ్య భ్రమదప్ప వేరుగాదు. నలువదియారు రాష్ట్రములలో 19 వ తేది రాత్రినుండి మద్యపాన నిషేధాంతము ప్రకటింపబడినది. ఇకనుండియు ఉపాహారగృహములలోను, భోజనశాలలలోను, క్లబ్బులలోను, బీర్ సారాయియు, పోర్టుమద్యమును స్వేచ్ఛగ ప్రవహించును. పదునాల్గు సంవత్సరములు మద్యపాననిషేధమును దీక్షతో సాగించిన అమెరికా యింత కాలమునకు ఇట్టి అద్భుత సంస్కరణమును విడనాడుట, ప్రపంచదురదృష్టము తప్ప వేరుగాదు. కాని యింతకాలము వరకయినను ఈ సంస్కరణమును ధైర్యముతో కొనసాగించి, ప్రపంచమునకు మార్గము జూపిన అమెరికా సంయుక్తరాష్ట్రములకు నాగరిక ప్రపంచము కృతజ్ఞతను దెలుపకమానదు. త్వరలో అమెరికా మరల మద్యపాన నిషేధ సంస్కరణమునకు బూనుకొని, ప్రపంచ శ్రేయమునకు తోడ్పడు గాకయని కోరదము. భారతవర్షమునకు స్వరాజ్యము లభించుచో, భారతీయులు అమెరికాలో గలిగిన నిరుత్సాహమును పాటింపక, మద్యపాన నిషేధమునకు ముఖ్యముగ బూనుట, అవసరకర్తవ్యమగును. దేశ స్వాతంత్ర్యము లభించులోపల, భారతభూమియందు మద్యపాన నిషేధ సంస్కరణము ప్రారంభమగునని గాని, కొనసాగునని గాని తలంప వీలులేదు. అధికారవర్గమువారు మద్యపాన నిషేధన కేమాత్రము ప్రోత్సాహ మొసగక, పెక్కు అడ్డంకుల గలిగించుచున్నారు. వివిధ శాసనసభలును అంగీకరించిన మద్యపాన నిషేధాదర్శమును ఆచరణలోకి దెచ్చుటకు ప్రారంభమయినను జరుగలేదు. ఇంతకుపూర్వము రివిన్యూ నష్ట మొకసాకుగ జెప్పబడెను. అమెరికాయే యిట్టి యాదర్శమును విడనాడినపుడు భారతదేశ మింకను దీనిని పట్టుకుని వ్రేలాడి ప్రయోజన మేమని, అధికారవర్గమువారుమరియొక సాకు జెప్పుట కవకాశ మేర్పడినది. అయినను, భారతదేశము స్వాతంత్ర్యము బడసిన పిమ్మట యీ యాశయమును ఎట్టి కష్టముల మధ్యనయినను కొనసాగించుటకు బూనుకొని, ప్రపంచమునకు మార్గము జూపవలెను. అమెరికాకన్నను, హిందూదేశమున మద్యపాన నిషేధమును కొనసాగించుట కెక్కుడు అమూల్యావకాశములు గలవు. హిందూమతము మహమ్మదీయ మతమును మద్యపానమును దోసముగ భావించుచున్నవి. మద్యపాన విముఖతను వ్యాపింపజేయుటకు సంస్కర్తలు ప్రబలమగు కృషి సలిపియుండిరి. అందుచే ప్రజల కథికారము లభించినపిమ్మట, యీసంస్కరణమును మనస్ఫూర్తిగ సాగించుటకు భారతీయులు బూనుకొనవలసిన యవసరము గలదు. అమెరికా నిదర్శనము, భారతీయులలో నిరుత్సాహము గలిగింపకుండునని నమ్మెదము.

వార్తలు--విశేషములు

సంయుక్తరాష్ట్రముల గవర్నరుగారు సర్ మాల్కంహేయిలీగారు సతీసమేతులరై ఇంగ్లాండునకు బోవుటకై బొంబాయి వెళ్లిరి.

* * *

లాహోరులో టాంగాబండి గుర్రము బెదరి నందున యొకపిల్లవాని మీదుగా బండిపోయెను. ఆపిల్లవాడు మరణించెను.

* * *

జంతుహింస నివారణసంఘమువారు బెంగుళూరులో వార్షికసభ జరిపిరి. 2188 వీధికుక్కలను విద్యుచ్ఛక్తి ప్రసాదమువల్ల చంపివేసిరి.

* * *

అహ్వానసంఘముయొక్క అధ్యక్షులుగా యస్. పి. సన్యాలుగారును, బాబు విష్ణుగారును కార్యదర్శిగారును ఎన్నుకొనబడిరి.

* * *

తిరువాన్కూరు దివాను అగుటి. ఆస్టిను గారు నేడు తిరువనంతపురము నుండి కన్యాకుమారి వెళ్లిరి. అట నొకరోజు ఉండి కొత్తాయం వెళ్లెదరు. అట నొకరోజుండి మన్నారు వెళ్లెదరు.

* * *

జపాను సరకులు పోటీవల్ల స్వదేశి మిల్లుసుడ్ల వ్యాపారము క్షీణించుచున్నది. అట్టి పోటీ వ్యాపారమునకు ప్రతిక్రియ చేయవలెననియు విజ్ఞాపించదలంచిరి.

* * *

ఎవరెస్టు శిఖరారోహణమును రెండవమారు జరుపుటకు లేదీ నిర్ణయము కాలేదు. వానగాలి అమితంగా వీచుచున్నది. అందువల్ల వీలుగాకయున్నది.

* * *

అఖిలభారత తపాలా బంట్రోతులసభ కాశీలో యీ నెల 15, 16, 17 తేదీలయందు అసెంబ్లీ సభ్యులను అయోధ్యాదాసుగారి అధ్యక్షతను జరుగును.

* * *

కుక్కలకు విద్యున్మారణయంత్రము ఇండియాలో రెండుచోట్లనే కలదు. ఆరెంటిలో ఒకటి బెంగుళూరులో కలదు. ఇది చాల హింసారహితమైన పద్ధతియట.

* * *

హైదరాబాదు యువరాజుగారు బక్రీదు నమాజులను బెంగుళూరులో జరిపిరి. 30వేల మహమ్మదీయులు నవాబుగారి పెద్దకుమారునిసన్మానించిరి. ప్రత్యేక తివాసులు వారికొరకు పరచబడెను.

* * * *

పంజాబు రాష్ట్రమునకు క్రొత్తగా గవర్నరు పదవిని స్వీకరించుటకై సర్ హెర్బర్టు విలియం ఎమర్సనుగారు సతీసమేతులరై బొంబాయిరేవులో దిగిరి. బొంబాయి గవర్నరుగారు వారికి స్వాగత మొసంగిరి. నేటిరాత్రి లాహోరుకు బయలుదేరెదరు.

* * *

మైసూరు హైకోర్టులో పరిష్కారము కావలసిన కేసులు హెచ్చుగా నున్నందున 4వ జడ్జిని నియమించవలయునని నాయర్లు దివాను మీర్జా ఇస్మాయిలుగారికి ప్రధాన న్యాయమూర్తి కి విన్నవించిరి. మనసబుగా నున్నవారిలోనే ఒకరిని నియమింపగోరిరి.

* * *

లాహోరులో వాహిదాను అను నామెయును ఆమె భర్తయును దొంగ నాణెములను ముద్రించిరి. ఈ నాణెములను మంచి నాణెములతో కలిపి చలామణీచేయుటకై బజారులో తిరిగిరి. కాని విఫలులైరి. వీరిని పోలీసువారు పట్టుకొనిరి. వీరి యిండ్లను సోదాచేయగా నాణెములను ముద్రించుట కుపకరించు పరికరములు దొరికెను.

* * *

అఖిలభారత మిల్లు యజమానుల రాయబారవర్గ మొకటి వైస్రాయిగారిని సందర్శించుటకు ఢిల్లీ వెళ్లుచున్నది. శనివారమునాడు వైస్రాయిని సందర్శించెదరు. సేట్ చినునలాలు పరేఖుగారు (అహమ్మదాబాదు మిల్లు యజమానుల సంఘాధ్యక్షుడు) ఆయన కార్యదర్శి జి. ఐ. పటేలుగారు సేట్ నర్సిలాలుగారు నేటిరాత్రి ఢిల్లీకి పయనమై వెళ్లిరి.

మద్యపాననిషేధాంతము

అమెరికాలో 19 తేదీ అర్ధరాత్రి అంతరించును

న్యూయార్కు, ఏప్రిల్ 6:—

19 తేదీ అర్ధరాత్రి అమెరికాలో మద్యపాన నిషేధము అంతరించును. 46 రాజ్యములలోను కొలంబియా జిల్లాలో నున్న హోటళ్లు ఫలహారపు టంగడులందు కూడ మద్యపాననిషేధము అంతరించును. పసుపాల్గేండ్లనుండి వీరు, సారాయి కన్పించుటలేదు. నాటికి నేడు మరల ఇవి అనర్గళముగసాగును. లేపటివరకు న్యూయార్కు సారాయి గిడ్డంగులు సారాయిని జారీచేయరు.

(రూ. ప్ర. తం. కా. రై.)

విదేశాంగవ్యవహారములు

డలాడయరు ఇటలీబ్రిటనులను కొనియాడుట

ప్యారిస్, ఏప్రిలు 6:—

విదేశాంగ వ్యవహారములనుగూర్చి ఫ్రెంచి పార్లమెంటులో చర్చించుచు డలాడయరుగారు బ్రిటనును ఇటలీని ఎంతయోకొనియాడెను. బ్రిటిషు ఆయుధవిసర్జనవిధానమునకు ఫ్రెంచి ప్రభుత్వము వారు సవరణలను ప్రవేశపెట్టెదరు. బ్రిటిషు ప్రయత్నములు సఫలీకృతమగుగాకయని ఫ్రెంచివారు కోరుచున్నారు. ఫ్రాంసుపట్ల ముస్సోలినీగారు చూపిన మర్యాదకు డలాడయరుగారెంతయు సంతసించిరి. నాల్గు ప్రభుత్వముల ఒడంబడికవలన చిన్న రాజ్యములకు ఒత్తిడి కలుగదనిరి. అట్టిరాజ్యములపై పెద్దరాజ్యములు అధికారమును చెలాయించవనిరి. క్రొత్త ఒడంబడికను దేనిని చేసికొన్నను అయ్యది సంధి ఒడంబడిక ననుసరించియుండవలె ననిరి. ఆయా జాతుల ద్వేషము అత్యాశయు కప్పబడకుండవలెను. అనగా స్వలాభముతోగూడుకొన్న ఒడంబడికగ నుండరాదనిరి. కొన్నిజాతులలో ప్రబోధ మేర్పడి జాతీయభావముకలుగుటచే ఆజాతులకీ ఒడంబడికవలన నిజమగుశాంతి చేకూరునాయని సంశయించు చున్నారు. (రూటరు)

అంతర్జాతీయ ఆర్థిక విధానము

వాషింగ్టన్, ఏప్రిల్ 6:—

నియమింపబడిన మరతులకు లోనై రూజువెల్టుగారు అంతర్జాతీయ ఆర్థికవిధానమును పూర్తిగ సాగించుటకు ఆయనకుఅధికార మొసగబడెను. పరస్పర సుంకములను విధించవలెననిరి. ఆర్థిక సభనుగూర్చి ఇతర ప్రభుత్వముతో అవర్గళముగ వ్యవహరించుటకు కూడ అధికార మొసగబడెను.

(రూ. ప్ర. తం. కా.)

సిగరెట్టుకొంపను కాల్చుట

సిగరెట్టును కాల్చుచు బ్యాండు మనిషి పారవేయుటచే టూలూజులోనున్న రేడియో బ్రాడ్‌కాస్టింగు భవనము తగులడెనట.

(రూ. ప్ర. తం. కా.)

యూదులు

హిట్లరు భావములు

బెర్లిన్, ఏప్రిల్ 6:—

జర్మనీలో విద్యార్థికులుగనున్న యూదుల ప్రాబల్యమును అంతరింపచేసి జర్మనీ విజ్ఞానమువంతముగ చేయబడును. యూదుల ప్రాబల్యమునకు స్వస్తిచెప్పవలెను. యూదుల బహిష్కరణము రద్దయినను యూదుల దుకాణములు కంపెనీలు బహిష్కరింపబడుచునే యున్నవి. యూదులదుకాణములు వైద్యుల దుకాణములు చాలవరకు మూయబడెను. ప్రతికార్యాలయమున పనివాండ్రను తొలగించిరి. యూదులనుండి పిల్మ్లను కొనదలచుకొనలేదని సినిమాభామందులు నిశ్చయించుకొనిరి. ఈపరిస్థితులన్నియు చక్కబడువరకు ఒకమాసము వరకు పిల్మ్లను కొనదలచుకొనలేదు. (రూ. ప్ర. తం.)

ఫ్రెంచిప్రభుత్వము

విశ్వాసతీర్మానము

డలాడయరుగారు ఫ్రెంచిపార్లమెంటులో విదేశాంగ వ్యవహారములను చర్చించినపిదప పార్లమెంటు ప్రభుత్వమునందు విశ్వాసము తమకుగలదని తీర్మానించిరి. 430 అనుకూలురు 107 ప్రతికూలురు. (రూటరు)

రుమేనియా విదేశాంగమంత్రి

రుగ్బీ, ఏప్రిల్ 6:—

రుమేనియా విదేశాంగమంత్రి మాన్సూరు టిటిలేస్కోగారు లండను నిన్న చేరిరి. నేటి మధ్యాహ్నము సైమనుగారిని కలిసికొందురు. నాల్గుప్రభుత్వముల ఒడంబడికనుగూర్చి చర్చింతురు.

(రూ. ప్ర. తం. కా. రై.)

అవిసిగింజల పంట

బూనసైర్సు, ఏప్రిల్ 5:—

బూనసైర్సు అవిసిగింజల పంట 1933 సంవత్సరములో 6700 వేల మెట్రిక్ టన్నులు పండునని అంచనావేసిరి. (రూ. ప్ర. తం కా. రై.)

కామన్సుసభ

రష్యా దిగుమతుల చట్టము చర్చింపబడుట

మాస్కో అరెస్టుల పూర్వ వృత్తాంతము

రుగ్బీ, ఏప్రిల్ 6:—

నిన్నరాత్రి కామన్సుసభ జరిగెను. రష్యా దిగుమతులు నిషేధింపబడవలెనను చట్టమునుగూర్చి చర్చ జరిగెను. సర్ హెర్బర్ట్ శామ్యూల్ వాల్టర్ రన్సిమన్‌గార్లు చర్చలో పాల్గొనిరి. రష్యా దిగుమతుల నిషేధపు చట్టమునుగూర్చి చర్చ జరుగుచున్న సమయమందు రష్యాలో గావింపబడిన బ్రిటిష్ యింజినీర్ల అరెస్టుల విషయమైకూడ చర్చ జరిగెను. సంగతి సందర్భము లెట్లుజరిగెనో సభలో తెలియజేయబడెను.

విద్యుచ్ఛక్తి యంత్రమును నడిపించుటకై మెట్రోపాలిటన్ విక్కర్స్ కంపెనీవారు నిపుణులైన యింజనీర్లను రష్యాకు పంపించిరి. రష్యాలో వారికి అయిదేండ్లవరకు పనిగలదు, కొన్నినెలల క్రిందట రష్యా ప్రభుత్వమువారు టర్బోజనరేటర్లకు ఆర్డరునిచ్చియుండిరి ఒకనాడు రాత్రి అనగా మార్చి 11 వ తేదీన ఆగ్పూ పోలీసువారు యింజనీర్ల వసతిగృహమును సోదాచేసి మాంక్‌హౌస్, థారన్‌టన్‌గార్లను అరెస్టుచేసిరనియు, వారిరువురు ఖైదిలో నుండబడిరనియు దెలియుచున్నది. మరునాడు యం కుమ్మీ, మాడ్డొనాల్డుగార్లు కూడ అరెస్టుచేయబడి జైలులో నుంపబడిరి. అరెస్టుచేయబడినవారెవరు విదేశ ప్రభుత్వమువారి అధికారమును ఠిక్కరింపలేదు. యిదేసమయమందు 35 మంది రష్యాదేశస్థులకు ఉరిశిక్ష విధింపబడుటయేగాక, వారు ఉరిదీయబడిరని దెలియుచున్నది. సస్యమును పాడుచేసిరను నెపముమై నాలుగుదినముల క్రింట 45 మంది రష్యాదేశస్థులు అరెస్టుచేయబడినట్లు దెలియుచున్నది. బ్రిటిష్‌వారిని అరెస్టుచేయవలసిన అగత్యమేమి యని బ్రిటిషు రాయబారి నెంటనే వాకబుచేసెను. చాలకాలమునుండి స్నేహభావమున మెలంగుచున్న బ్రిటిషు యెలెక్ట్రికల్ కంపెనీవారి యింజనీర్లను అరెస్టుచేయవలదని బ్రిటిష్‌రాయబారి రష్యాప్రభుత్వము వారిని కోరెను. మాస్కోలోనున్న విద్యుచ్ఛక్తి కార్యాలయములను ధ్వంసము చేయవలదిరను నెపముపై యింజనీర్లు అరెస్టుచేయబడిరని రష్యావారు దెలుపుచున్నారు, తాము చేసిన తప్పిదమును ఒప్పుకొనవలసినదని మ్యాంక్‌హౌస్‌గారిని రష్యావారు కోరిరి. తాము అచ్చటచేసినపనిని కంపెనీవారికి యెరింగించుటకై తాను సంవత్సరమునకు రెండుమూడు పర్యాయములు యింగ్లాండునకు బోవుచుండెడివాడనని మ్యాంక్‌హౌస్‌గారు నుడివిరి. రష్యావారితో గల స్నేహభావమును యెప్పటికి నిలుపుకొనవలెననియే బ్రిటిషువా రాశించుచున్నారని సర్ జాన్ సైమన్‌గారు నుడివిరి. అయితేఅట్టి స్నేహభావమును రష్యావారు పాటించినట్లు గానవచ్చుటలేదని తానభిప్రాయపడు చున్నాననియు, అట్టి అభిప్రాయమే శ్వేతపత్రమునకూడ సూచింపబడియున్నదనియు సైమన్‌గారు నుడివిరి. చిక్కులలో నున్న యింజినీర్లకు తామెట్టి సాయమైనను చేయజాలక పోయినప్పటికి ప్రభుత్వమువారిని మాత్రము తగిన చర్యను తీసికొనవలసినదని కోరుట సమంజసమని సైమన్‌గారు కామన్సు సభ్యులకు విన్నవించిరి. (రూ. ప్ర. తం)

రష్యా దిగుమతుల నిషేధ చట్టము

మూడవసారి ఆమోదింపబడుట

లండన్, ఏప్రిల్ 6:—

కామన్సుసభవారు రష్యా దిగుమతి నిషేధచట్టమును మూడవసారి ఆమోదించిరి. 291 మంది అనుకూలురు 41 ప్రతికూలురు. లిబరల్సుకూడ అనుకూలముగనే వోటు చేసిరి. మూడుసెలలవరకే దీనిని అమలు జరిపెదమని ప్రభుత్వము అభయమిడుటచే లిబరల్సు వోటు చేసిరట. అరస్టుచేయబడిన బ్రిటిషులు వ్యవహారములో తప్పు ఇతర సమయమున ఈ చట్టమును అమలు జరుపువారము కామనిరి. అసలీచట్టమును అమలు జరుపుటకు అవసరము లేకుండుగాక యని సైమనుగారాశించుచున్నారు. కాని అదంతయు సోవియటు ప్రభుత్వముపై ఆధారపడి యున్నదనిరి. ఈ బ్రిటిషు ఇంజనీరుల తరపున వాదించుటకు రాబర్టుటర్నరుగారు నేడు మాస్కోకుపయనముచున్నారు. (బ్రి. అ. సై.)

రష్యాలో అరెస్టయిన బ్రిటిషు వ్యక్తులు

మాస్కో, ఏప్రిల్ 6 :—

రష్యాలో అరెస్టయిన అయిదుగురు బ్రిటిషులకు జామీను ఇవ్వబడెను. వీరిపై మోపబడిన ఆరోపణలను లేపు పరీక్షించుకొనవచ్చునని అధికారులువారికి తెలియజేసిరి. తమన్యాయవాదిని వాదించుటకు నియమించుకొనవచ్చుననిరి. న్యాయస్థానమువారు నియమించు న్యాయవాది తమతరఫున వాదించుటకు వీరు అంగీకరించరట. తమ సహచరులు నియమింపనున్న వర్గమునుండి ఒకరిని నియమించెదరట. ఆవిధముగా లేపు నిర్ణయము జరుగును. (రూటరు)

వి. జే. పటేలుగారు

చాలా అస్వస్థులుగ నుండుట

లండన్, ఏప్రిలు 6:—

వి. జే. పటేలుగారికి చాలా జబ్బుగా నున్నది. గుండెజబ్బు ఏర్పడెనట. డా॥ డి. ఎన్. దత్తు, ఇంకొక ఆంగ్లవైద్యుడు చికిత్స నొనర్చుచున్నారు.

(రూటరు)

నాల్గుప్రభుత్వముల ఒడంబడిక

జర్మనీ పూర్తిగ నిరాకరించుట

బెర్లిన్, ఏప్రిలు 6:—

ఫ్రెంచి బ్రిటిషు ప్రభుత్వములవారు సవరణచేసిన నాల్గు ప్రభుత్వముల ఒడంబడికను జర్మనీ ఎంతమాత్రము అంగీకరింపజాలదని జర్మను ప్రభుత్వము ప్రకటించెను. ముస్సోలినీ విధానమునకు ఎన్నియో మినహాయింపులను మరతులను వీరు కల్పించిరి. అసలు ముస్సోలీ విధానమెట్టితో తెలియకుండ ఈ సవరణలను అల్లిరనుచున్నారు. ఈ ఒడంబడికసందర్భమున ఇటలీతో జర్మనీ ఉత్తరప్రత్యుత్తరములను జరుపుచునేయుండెను. ముస్సోలీని విధానమును ఇంతగా మార్చివేయుట పాడిగాదనిరి.

(రూ. ప్ర. తం. కా.)

రష్యాలో అరెస్టుకాబడిన బ్రిటిష్ యింజినీర్లు

ఏప్రిల్ 10-వ తేదీన కేసువిచారణ ప్రారంభమగును

లండన్, ఏప్రిల్ 6 :—

రష్యాలో అరెస్టుకాబడిన బ్రిటిష్ యింజినీర్లపై తేబడివలకు ఏప్రిల్ 10-వ తేదీన విచారణ జరుగుననియు, మెట్రోపాలిటన్ విక్కర్స్ కంపెనీవారికి సలహాలనొసగు న్యాయవాది రాబర్ట్ టర్నర్‌గారు యీనాడు రాత్రి మాస్కో నగరమునకు కేసువిచారణ సందర్భమున బోవుచున్నారనియు, యింజినీర్ల తరపున వాదించుటకు బారిస్టర్లను నియమింపవచ్చునని మాంక్ హౌస్‌గారికి అధికార మివ్వబడెననియు దెలియుచున్నది. బ్రిటిష్ బారిస్టర్ వాదించుటకు వీలులేదనియు, ప్రేక్షకులలో నొకరుగ వుండవచ్చుననియు లిట్వినోఫ్‌గారు మెట్రోపాలిటన్ విక్కర్స్ కంపెనీవారికరింగించిరి.

ఇట్టి ప్రత్యుత్తరము చాలమందికి అసంతృప్తిని కలిగించెను. బ్రిటిష్‌బారిస్టర్ల సలహాలను యింజినీర్లు పొందగలుగుటకై యత్నములు సలుపబడుచున్నవి. బ్రిటిషుయింజినీర్లు సోవియట్ రాజకీయమున యెట్టిజోక్యము కలుగజేసికొనకూడదని యిదివరలో ఆజ్ఞాపింపబడెననియు బ్రిటిషు యింజినీర్లు తప్పు చేసిరని తమకు తోచుచున్నదనియు మెట్రోపాలిటన్ విక్కర్స్‌కంపెనీ అధ్యక్షులకు సర్ ఫ్రేలిక్సిపోల్ గారు లండన్‌నగరమున నుడివిరి.

బెయిలీస్టివర్ట్‌గారి తరపున పిటిషన్ దాఖలు చేయబడెను. సైనికవిచారణకర్తల తీర్పునకు యీ పిటిషన్ అప్పీల్ కానేరదనియు, హైకోర్టులో పునర్విచారణ చేయబడగలందులకై కారణములు మాత్రము పిటిషన్‌లో సూచింపబడెననియు దెలియుచున్నది. (రూ. ప్ర. తం.)

లండన్, ఏప్రిలు 6:—

నేడు రష్యాదిగుమతుల నిషేధచట్టము పూర్తిగ కామన్సుసభలో ఆమోదింపబడును. ఈ చట్టము మూడుసెలలు అమలుజరుగును. ఆపిదప దానిని మరల ప్రవేశపెట్టనిచో అది అంతరించినదే యనుకొనవలెను. ఒకవేళ మరల అమలుజరిపితిమేని అయ్యది పార్లమెంటుసమ్మతిని బడయవలెను. మాస్కోలోనున్న బ్రిటిషువ్యక్తుల అరెస్టు సంబంధములోనే ఈ చట్టము అమలుజరుపబడునని రున్సిమనుగారు ప్రత్యుత్తరము నిడిరి.

ఈ చట్టము అరస్టుచేయబడిన బ్రిటిషులకు అనుకూలముగ పరిణమించుటకు బదులు వారికి ప్రతికూలముగ ఏర్పడునని కార్మికపక్షముతరఫున సర్ స్టాఫర్డు క్రిప్సుగారనిరి. ప్రభుత్వమువారీ చట్టమును ప్రవేశపెట్టుటకంటె రష్యా ప్రభుత్వమునకు కబురుచేసిన బాగుండునని సర్ హెర్బర్టు శ్యామ్యూలుగారుకూడ నుడివిరి. కాని ఈ చర్చవలన బ్రిటిషు యభిప్రాయము సోవియటు ప్రభుత్వమునకు తెలియగలదనిరి. ఒకవంక ప్రాపంచిక వాణిజ్యమును సరుకుల మారకముచే పెంపొందజేయ సంసిద్ధులుగ నుండగా ఈ చట్టమును అమలుజరుపుటకు అవసరము కనిపించదనిరి.

రున్సిమన్‌గారు

ఈ చట్టమును కొంతకాలమువరకే అమలు జరుపుటకు ఆలోచించెద మనిరి. ఇట్టి ఆరోపణలనుచేయుట రష్యనులకు ఆచారమైనది. తుదకు ఆరోపణ లేమియు రుజువగుటయే లేదు. ఒక్క ఆరోపణగూడ రుజువుగాలేదు. అందుచే ప్రభుత్వమువా రీవిచారణవిషయమై ఆతురతను చూపుచున్నారు. ఆక్షేపణలనుచేసి ప్రయోజనములేదు. ఎట్టి చర్యను తీసికొన్న రష్యాకు సహకారము అంటునో అట్టిచర్యనే తీసికొనెద మనిరి.

(బ్రి. అ. ప్రె.)

రూజువెల్టు మగ్గొనాల్డుగార్ల ఆహ్వానము

వాషింగ్టన్, ఏప్రిల్ 7:—

ఎవరే సంగతులను సమంజసముగ తెలిపి కార్యసాధనములను సూచించుచో వాటినన్నిటిని ఆలోచించెద మని రూజువెల్టుగారు ప్రకటించిరి. కనడా ప్రధానామాత్యునకుకూడ ఆహ్వానము పంపబడు ననుచున్నారు. ఆయాదేశముల ప్రతినిధులతో ప్రత్యేకముగ రూజువెల్టుగారు చర్చించుట కిష్టపడెదరుగాని, రౌండుటేబిలుసభవారి కిష్టము లేదట. (రూటరు)

ఫ్రెంచిపార్లమెంటు

బొన్నోరుగారు జర్మనీపై ఆరోపణలు గావించుట

లండన్, ఏప్రిలు 6:—

రాజకీయసంఘములను పోలీసులో చేర్చుట వెర్సెయిల్సు ఒడంబడికకు విరుద్ధమని పాల్ బోన్కోరుగారు పార్లమెంటులో నుడివిరి. ఈ విషయమై జనీవాలో ప్రస్తావింప దలచుకొన్నారము. లోకర్నో ఒడంబడికసంతకదారులతో ఆలోచించు చున్నారము.

ఆయుధవిసర్జనసభకు జర్మనీ ఇటలీ వర్గమువారు అడ్డుతగులుచున్నారు. ఇట్లు సాగుచో లేపు యూరపులో యుద్ధము తటస్థించును. బ్రిటిషువా రెంతయు త్రికరణశుద్ధిగ పనిచేయుచున్నారు. ఇటలీ సూచించిన నాల్గుప్రభుత్వముల ఒడంబడికయే శాంతిసాధకముగ నున్నది. అందరును సహకారము సల్పి దీనిని కొనసాగించవలెను.

(రూ. ప్ర. తం.)

అమెరికాలో పనిచేయు గంటలు

వారమునకు 34 గంటలుకంటె ఎక్కువగా పనివాండ్రు పనిచేయరాదని అమెరికను సెనటువారు శాసించిరి. దీని నుల్లంఘించి పనిచేయువారి సరకులను రవాణాచేయరాదనిరి. కల్లిపోవు సరకులకు ఈ శాసనము వర్తించదు. (రూటరు)

ఫిన్లండులో బోల్షివికు కుట్ర

హెల్సింగ్స్‌ఫోర్సు ఏప్రిల్ 6:—

ఫిన్లండులో బోలిషివిజమును ప్రవేశపెట్టుటకు కుట్రను పన్నిరని న్యాయస్థానమున వారిచే 74 మంది కమ్యూనిస్టులు చెనాల కంపబడిరి.

(రూ. ప్ర. తం కా. రై.

సెంట్రల్ యేషియా సంఘమువారి సమావేశము

లండన్, ఏప్రిల్ 6:—

సెంట్రల్ యేషియా సంఘమువారు లండన్ నగరమున సమావేశమైరనియు, సూయజ్ కెనాల్ బాకీని తగ్గించవలయునని సర్ ఆర్నాల్డ్ విల్సన్‌గారు తమ ఉపన్యాసమున కోరిరనియు, యీజిప్టు ప్రభుత్వమువా రాశించినట్లు కెనాల్ కంపెనీవారు చట్టములను మార్పుదలచేయవలసియుండునని కూడ విల్సన్‌గారు సూచించిరనియు దెలియుచున్నది. ఇట్టి మార్పుదల జరిగినచో హిందూదేశము, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, బ్రిటిష్ అధినివేశములు, తూర్పు ఆఫ్రికాలవారి ప్రతినిధులుకూడ పాలకవర్గమున వుండగలుగుటకు అవకాశమేర్పడునని తలంపబడినది. (రూ. ప్ర. తం.)

జర్మనీప్రభుత్వము-బంగారు ప్రమాణము

జర్మనీవారు బంగారు ప్రమాణమును వదలివేయవచ్చునను సమాచారము రూజ్‌వెల్టుగారు బంగారు యెగుమతుల నిబంధనలను తగ్గించినదానికిని, బ్యాంకుఆఫ్ ఇంగ్లాండువారు మితిమీరిన బంగారమును నిలువచేసినదానికిని పోల్చబడుచున్నది.

(రూ. ప్ర. తం.)

బంగారు యెగుమతులపై నిబంధనలు

వాషింగ్టన్, ఏప్రిల్ :5—

బంగారు యెగుమతులపై యిదివరలో గావింపబడిన నిబంధనలను కొంతవరకు రూజ్‌వెల్టుగారు తగ్గించిరని దెలియుచున్నది. (రూ. ప్ర. తం.)

స్టాక్‌మారకము

లండను, ఏప్రిల్ 6:—

యీనాడు స్టాక్‌మారకమున రాగిధరలు కొంచెము పెరిగెను. చమురు ధరలు బెట్టు సరిగనుండెను. లోహముల ధరలు బెట్టు సరిగనుండెను దూది. రాగిధరలు కొంచెము పెరిగెను. వాల్‌స్ట్రీట్ ధరలు స్థిమితముగా నుండెను.

(రూ. ప్ర. తం.)

సార్వభౌముడు ఈస్టరు సెలవులను విండ్సరు కోటలో గడపెదరు. అచ్చోటికి బయలుదేరిరి.

(బ్రి. అ. సై.)

బ్రిటిషు ఊక్కు ఇనుము పరిశ్రమలను పెంపొందజేయుటకు ముఖ్యమగు ఏర్పాటులు సూచింపబడెను. (బ్రి. అ. సై.)

బక్రీదు పండుగ

కలకత్తా అల్లరిలో 13మహమ్మదీయులకు ముగ్గురు హిందువులకు తీవ్రగాయములు

కలకత్తా ఏప్రియల్ 6:—

నగరమునకు 7 మైళ్లదూరమున దక్షిణముగా నున్న బేహాలలో నేటిఉదయము కొందరు పంజాబీలు గ్రామస్థులతో కలసి బలినిచ్చుఆవులను తీసుకొని పాపూరుమసీదుకు వెళ్లుచున్న మహమ్మదీయులను అడ్డగించిరి. బేహాలపోలీసుస్టేషను పాలనక్రింద నున్న గోల్సాపూరుమసీదులో ఆవులబలి నివ్వకూడదను నిషేధపుటుత్తరువును నిన్న ప్రకటించినటుల తెలియుచున్నది. ఆవుల బలికి పాపూరు మసీదులో నేర్పాటులచేసిరి. మహమ్మదీయులు గోల్సాపూరు మసీదులో ప్రార్థనలు సలిపి ఆవులబలినిమిత్తము పాపూరుమసీదుకు వెళ్లుచుండిరి. దారిలో కలహము ప్రాప్తమైనది. 7 గురు మహమ్మదీయులకు ఇద్దరు హిందువులకు గాయములు తగిలెను.

సాయంకాలము 3 గంటలకు మతల కొందరు మహమ్మదీయులు మరిరెండు ఆవులను వెంటబెట్టుకొని వెళ్లుచుండగా ప్రక్కసందులనుండి వీరిపై రాళ్లవర్షము కురిసెను. అంతటితో కలహము సంప్రాప్తమైనది. 5 గురు మహమ్మదీయులు గాయపడిరి. పోలీసు సూపరింటెండెంటు, జిల్లా మేజస్ట్రేటుగార్లు అల్లరితావునకు వచ్చి శాంతి నెలకొల్పి సైనికులను కాపలాయుంచిరి. రాత్రి 8-20 గంటలకు విచారింపగా బేహాలఅల్లరి సందర్భమున 13 మహమ్మదీయులు ముగ్గురు హిందువులకు తీవ్రగాయములు తగిలినటుల తెలియుచున్నది.

ప్రస్తుతము శాంతి చేకూరినది. అల్లరితావులందు ఆయుధ పోలీసువారు కాపలాయుండిరి. గాయపడినవారినందరిని ఆసుపత్రికి తీసుకొనివెళ్లిరి.

బక్రీదు శాంతముగా జరిగెను

బొంబాయి, ఏప్రిల్ 6:—

బక్రీదుప్రార్థనలు శాంతముగా జరిగినవి. నగరమునందు పెక్కుప్రాంతములందు అపరిమిత జనసమూహములు చేరి దైవప్రార్థనలుగావించిరి. అన్నింటికంటె నెక్కువమంది ఎస్ప్లనేడు మైదానమునందు సమకూడిరి.

లక్నో, ఏప్రిల్ 6:—

బక్రీదు శాంతముగా జరిగెను.

రంగూన్, ఏప్రిల్ 6:—

బక్రీదు శాంతముగా జరిగెను. (అ. ప్రె.)

బక్రీదు పండుగ

కాశీ ఏప్రిల్ 6:—

కాశీలో బక్రీదుపండుగ శాంతముగా జరిగెను.

(అ. ప్రె.)

కాంగ్రెసు కార్యక్రమమునకు అరెస్టు

కాశీ, ఏప్రిల్ 6:—

కాంగ్రెసు కార్యక్రమమందు పాల్గొనిన నేరమునకు కొందరిని నేటి సాయంకాలము అరెస్టు చేసినటుల తెలియుచున్నది. (అ. ప్రె.)

* * *

లండన్, ఏప్రిలు 6:—

మహమ్మదీయుల బక్రీదు పండుగ పాజహాను మసీదులో దివ్యముగ సాగెను.

స్వీదనులోనున్న ముసల్మానులను వ్యక్తిపరముగ ముసల్మానుమతస్థులుగ తలంచవలెననియు, బహిరంగముగ క్రయిస్తవులుగ గణన చేయవచ్చుననియు. ఇతర మతస్థులకన్న సివిలు హక్కులను కూడ స్వీడను ముసల్మానులు కీయవలెననియు స్వీడనుమంత్రికి అర్జీపెట్టుకొనిరి. మసీదులోగూడ ప్రార్థనలు జరిగెను.

జిన్నాగారందు ఈప్రకారము ఉపన్యసించిరి: భారతదేశములో రాజకీయ ఆర్థికాభివృద్ధి సాగుచున్నది. ఇండియా నూతనోత్తేజమును గాంచుచున్నది. నిజమగు స్వపరిపాలనము నీయలేని శాంతి తృప్తి యుండజాలవు. సామ్రాజ్యములో బ్రిటిషు పరిపాలనమా? భారతీయుల పాలనమా? యను విషయముగ పరిస్థితు లేర్పడినవి. శ్వేతపత్రము భారతీయులకండ్లకు గంతలుకట్టినది. భారతీయుల సహృదయమే బ్రిటనకు మంచి రక్షణము. అంతియ గాని శ్వేతపత్రసూచనలు రక్షణములు కాజాలవు. భావిభాగ్యోదయముండదు. భారతీయులు న్యాయమును కోరుచున్నారు. స్వపరిపాలనమును, నిజరూపమును గోరుచున్నారు. ఛాయ కూడదనుచున్నారు. సంస్కరణములను పనిచేయుటకు, మితవాదులను చేరదీయుటకు వీలుగనుండునటుల స్వపరిపాలనము నొసగవలెను. శ్వేతపత్రము ఆశాభంగముగ నున్నదని శ్యాండ్మన్‌గారు (పార్లమెంటు సభ్యుడు) నుడివిరి. కాని చాల శీఘ్రముగనే పురోవృద్ధి సాగుచున్నదనిరి.

ప్రొఫెసరు రంగాగారి విడుదల

కలకత్తా, ఏప్రిల్ 6:—

ప్రొఫెసరు రంగాగారిని డంపం చెరసాల నుండి విడుదలచేసిరి.

ఎ. వి. థక్కరుగారు

మహాత్మునితో సంభాషణ

పూనా, ఏప్రిల్ 6:—

ఎ.వి. థక్కరుగారు డిల్లీ, బొంబాయిల మధ్యనున్న పెక్కుతావులను సందర్శించి నేడు పూనా విచ్చేసిరి. చెరసాలలో గాంధిగారితో సంప్రదించిరి. (అ. ప్రె.)

సం॥ రాష్ట్రముల క్రొత్త గవర్నరు

చటారినవాబుగారు పదవి స్వీకరించుట

లక్నో, ఏప్రిల్ 6:—

గవర్నరు సర్ మల్కాం హేయిలీగారు ఏప్రిలు 6 వ తేదీన మధ్యాహ్నము సంయుక్తరాష్ట్రములు ఆగ్రా, అయోధ్యల గవర్నరు పదవిని విడచిపెట్టిరి. కెప్టను నవాబు మహమ్మదు సర్ మహమ్మదు అహమదు సయ్యదుఖానుగారు కె. సి. ఎస్. ఐ., కె. సి. ఐ. ఇ., ఎం. ఎస్. ఇ. నేడు గవర్నరు పదవిని స్వీకరించిరి.

లేపు రాజభక్తి ప్రమాణము గైకొందురు. ప్రధాన న్యాయమూర్తి సర్ షా మహమ్మదు సులేమానుగారు లేనందున అలహాబాదు హైకోర్టువందు సీనియరుజడ్జి ప్రమాణమును క్రొత్త గవర్నరు వద్ద గైకొనును. (అ. ప్రె.)

తిరువాన్కూరు రిట్రెంచిమెంటుకమిటీ రిపోర్టు

15 లక్షలు ఖర్చు తగ్గించు సూచనలు

తిరువనంతపురము, ఏప్రిల్ 7:—

తిరువాన్కూరు రిట్రెంచిమెంటు కమిటీని 1931 వ సం॥ అక్టోబరు నెలలో నియమించిరి. వీరు తమ రిపోర్టును పూర్తిచేసిరి. 15 లక్షలు ఖర్చు తగ్గించు సూచనలు సంస్థానమువారికి తెలియజేసిరి. వీటిలో కొన్నింటిని ప్రభుత్వమువారు ఆచరణలోనుంచిరి. కమిటీవారు తమపూర్తి నివేదికను ప్రభుత్వమువారికి అందజేయునప్పటికి ప్రభుత్వమువారు అప్పటికప్పుడే 8 లక్షల వరకు రిట్రెంచిమెంటుకు అనుకూలాభిప్రాయమొసంగిరి. ప్రస్తుత వేతనముల విధానమును విమర్శించవలెనని కమిటీవారు సలహానిచ్చిరి. వీటిమూలమున సం॥నకు 4 లక్షలు ఆదాయ ముండునని భావింపబడెను. (అ. ప్రె.)

మహారాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి అరెస్టు

యస్. జి. రనడేగారు

పూనా, ఏప్రిల్ 6:—

మహారాష్ట్ర కాంగ్రెసు సంఘమున కిదివరలో కార్యదర్శిగానున్న యస్. జి. రనడేగారిని క్రిందటి మంగళవారము దూలియా చెరసాలనుండి విడువల చేసిరి. పూనాకలెక్టరుగారి ఉత్తరువు ననుసరించి, నిషేధపు టుత్తరువు ఉల్లంఘించిన నేరమునకు వీరిని మరల అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

కడపటివార్తలు

క్రీడాభిమానులకు

జట్ప్రోలు కప్ ఫుట్ బాల్ పందెములు

దాసుస్మారకజట్టు, పచ్చయ్యప్ప జట్టును ఓడించుట

జంబ్లానా కప్పును బడసిన పచ్చయ్యప్ప కళాశాలజట్టు జట్ప్రోలుకప్ ఫుట్ బాల్ పందెముల నూనవ రౌండులో బెజవాడ సి. ఆర్. దాసు మెమోరియలు క్లబ్బుజట్టుచే 3-1 గోలులతో ఓడింపబడుట ఆశ్చర్యము కలిగించెను. పచ్చయ్యప్ప జట్టువారు ఓడిపోయినవనవారు అత్యద్భుతముగ ఆడిరి. వారికి అవృష్టములేమిచే వారు పోటీయందు ఓడింపబడిరి. ఇదే దాసుస్మారకజట్టు వారే గత సంవత్సరమున కూడా పచ్చయ్యప్ప జట్టుతో రెండు మారులు ఆడినతరువాత వారిని ఓడింపగల్గిరి. ప్రారంభములో బెజవాడ జట్టువారు (గత సంవత్సరపు విజయులు) బాగుగ ఆడుచూ పచ్చయ్యప్ప జట్టు గోలును ముట్టడించిరి. కైసారిసింగుగారు కడుపు మర్దతతో ముట్టడిని వారించిరి. అర్ధగంట విశ్రాంతికి కొన్నినిమిషముల పూర్వము యం. వెంకటేశ్వరరావుగారి మూలమున బెజవాడవారు మొదటి గోలును గావించిరి. 1-0.

రెండవ అరగంటలో 7నిమిషముల అట సాగక పూర్వమే పచ్చయ్యప్పజట్టువారు రాధాకృష్ణన్ గారి మూలమున ఒకగోలు గావించి సమానులైరి. ఆటముగియుటకు 10 నిమిషములుండినపుడు పచ్చయ్యప్పఆటకాడు బంతిని చేతితో తాకినందులకు పెనాల్టి యొసగబడెను. దీనిమూలమున మాధవరావుగారు 2వ గోలును గావింపగల్గిరి. దైర్యమును విడనాడక పచ్చయ్యప్ప బాలురు మిక్కిలి పట్టుదలతో బెజవాడ వారి గోలును ముట్టడించిరి. కాని వారి ప్రయత్నములన్నియు విఫలమాయెను. ఆట ముగియుటకు రెండునిమిషము లుండగా బెజవాడ ఆటకాడు యం. వెంకటేశ్వరరావుగారు 3 వ గోలును గావించి విజయము నమ్మకమను నట్లుగాజేసిరి.(3-1)

జట్టుపేర్లు

సి. ఆర్. దాసుస్మారకజట్టు బెజవాడ కే. మాధవరావు, యస్. రాఘవేంద్రరావు, యం. మాధవరావు, పి. విశ్వేశ్వరరావు, బి. వి. నీలాద్రిరావు, కే. నారాయణరావు, భువనగిరరావు, కే. రంగారావు, పి. నాగేశ్వరరావు, పి. వెంకటేశ్వరరావు; యం. వెంకటేశ్వరరావుగార్లు.

పచ్చయ్యప్పజట్టు:—కైజర్ సింగు, వెంకటేశన్ రంగస్వామి; జగన్నాథన్, రాజగోపాలన్, బాలకృష్ణన్, పంచరత్నం, రత్నాలాల్, విశ్వేశ్వరరావు, రాధాకృష్ణన్, రామయ్యగార్లు.

ఆంధ్రదేశ ప్రథమ క్రైస్తవ సమావేశము

బెజవాడలో 7, 8, 9 తేదులందు జరుగును

బెజవాడ, ఏప్రియల్ 5:—

ఆంధ్రదేశ ప్రథమ క్రైస్తవసమావేశము బెజవాడలో ఏప్రియల్ 7, 8, 9 తేదులందు జరుగును. సమావేశమందు ప్రతిరోజును 5 గురు సుప్రసిద్ధ ప్రముఖులు ఉపన్యసించెదరు. ఆంధ్రక్రైస్తవులలో ఐకమత్యము పెంపొందించి కలసిమెలసి వర్తించుటకు అనుకూలవాతావరణ మేర్పడుటయే సమావేశ ముఖ్యోద్దేశము. (అ. ప్రె.)

సవర్ణ హిందూలు హరిజనుల రామభజన

నాయకులు సదాశివయ్యగారు

కొప్ప (మైసూరు), ఏప్రిల్ 4:—

చిక్కమగలూరులో గణేశదేవాలయమునకు శంఖుస్థాపన చేయుచు సర్ మిర్జా యిస్మాయిలుగారు హరిజనోద్ధరణకు కొన్ని సూచనలు గావించిరి. మహాత్ముని కృషికి వీరు చాల మెచ్చుకొనిరి. ఉత్సాహపూరితమగు వీరి ఉపదేశ వాక్యముల మూలమున ప్రేరేపింపబడినవారై సదాశివయ్యగారు (సవర్ణ హిందూ యువకులు) 100 మంది హరిజనులతో కలసి సవర్ణుల వీధులవెంట రామభజన సాగించిరి. రామభజన కెట్టిఆటంకమును గలుగలేదు. వీరి శాంతవాతము సవర్ణుల చిత్తములను మార్చివైచినది. భజనపరులపట్ల ఆదర్శమును వెల్లడించుచు సవర్ణులందరు శాంతముగా దృశ్యమును వీక్షించిరి. (అ. ప్రె.)

ఆక్స్ఫర్డు ప్రభునిస్మారక చిహ్నము నిర్మించుటకు సార్వజనీనమగు పార్లమెంటుకు ఉత్తరువు చేసెను. (బి. అ. వై.)

చీనా ఓడ దొంగలచే పట్టుపడిన బ్రిటిషు ఉద్యోగులను వారు బాధ పెట్టలేదనియు, సంకెళ్లు వేయలేదనియు తెలియుచున్నది. (బి. అ. వై.)

స్కాట్లండుచర్చి జనరలు అసెంబ్లీ లార్డుహైకమిషనరుగ జాన్ఘాచర్ గారు నియమింపబడిరి. (యూ. ప్ర. తం.)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 8-వ తేదీని సాయం. 6-51 గం.
9-వ తేదీని సాయం. 6-51 గం.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీతకార్యక్రమము

రేపు 8 వ తేదీని సాయం. 5-30 గం. శ్రీ. యస్. వి. రామన్ గారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము)

రాత్రి 8-30 గం. నుండి 10 గం. వరకు శ్రీ. యస్. యం. ఆయ్యంతియ్యా బి. యస్. సి. గారు హిందూస్థానీ సంగీతము (గాత్రము)

9 వ తేదీని సాయం. 5-30 గంటల నుండి 7-30 గంటలవరకు మాస్టరు వి. జే. వర్మాగారు దక్షిణదేశపు సంగీతము (మురళీ)

భగవద్గీత ఉపన్యాసములు.—బ్రహ్మశ్రీ సోమదేవశర్మగారు జ్ఞానయోగము గూర్చి రాబోవు 9 వ తేదీని ఉదయం 8-15 గంll పగడాలవీధి నెం 110 గృహములో ఉపన్యసింతురు.

జాతీయవారము:—మద్రాసు మహాజన సభ యాజమాన్యమున రేపు సాయం 6 గంll చూలైలో జాతీయ వారపు ఉత్సవమును జరుపుటకై బహిరంగసభ జరుపబడును. శ్రీ. జి. వెల్వపతి చెట్టిగారు అధ్యక్షత వహింతురు. పురప్రముఖులనేకులు స్వదేశిని గూర్చి ఉపన్యసింతురు.

శ్రీ రాధాకృష్ణ ఆంధ్ర భక్తసమాజము:—శ్రీమద్భాగవతము సీరీస్:— మదరాసు నారాయణమొదలివీధిలో నందు కలిరామన్న శెట్టిగారి సత్రమునందు శెంగళూరు బ్రహ్మశ్రీ విద్వాన్ హెబ్బణి కృష్ణభాగవతులవారి చే 1933 సంll ఏప్రిల్ నెల 8 వ తేదీ శనివారం సాయంకాలము 5 గంటలకు "ఉషాకళ్యాణము" అనుచరిత్ర కాలక్షేపము జరుపబడును.

మద్రాసు కార్పొరేషను ప్రకటన:—చూలైలోని ప్రాత స్మశానఘట్టము 1-4-33, తేదీనుండి మూసివేయబడెననియు, నూతనస్మశాన ఘట్టము అదేస్థలమున ఈశాన్య మూలయందు స్థాపింపబడియున్నదని యిందు మూలమున ప్రజలకు కార్పొరేషను ఆరోగ్యాధికారి దెలుపుచున్నారు.

కుప్పం బాలికాపాఠశాల వార్షికోత్సవము

కుప్పం, ఏప్రిలు 5:—

కుప్పంబాలికా పాఠశాల ప్రథమ వార్షికోత్సవము ఇ. ఫాక్సుసగారి అధ్యక్షతను జయప్రదముగ నిన్న జరుపబడెను. పాఠశాల సాంవత్సరిక నివేదిక చదివిన తరువాత అధ్యక్షురాలు ఉపన్యసించిరి. పాఠశాల బాలికలు, రామాయణమునుండి కొన్ని రంగములను నటించి సభ్యులానందింపజేసిరి. బహుమతులు పంచిపెట్టబడి అధ్యక్షురాలికి వందనములతో సభ ముగింపబడెను.

ఆరోగ్య ప్రచారకోపన్యాసములు:—ఈక్రింది కార్యక్రమము ననుసరించి మాజిపులాంతరు సహాయ్యముతో ఆరోగ్య విషయిక ఉపన్యాసము లొసగబడును.

ఉత్తరకేంద్ర:—రేపు 8 వ తేదిని సాయం. 6 గం. "స్ఫాటకము" జెస్సెనీవీధి, పార్కుటవును మన్నడి వైద్యశాలలోలు, 52, ఆర్మీనియను వీధి.

దక్షిణకేంద్ర:—"టీకాలు" (సినిమా) చెంగల్వరాయ నాయకరుగారి అనాథ శరణాలయము, వేపేరి "స్ఫాటకము" బాలయ్యనాయుడు వైద్యశాల, వేపేరి కైలాసంచేరి బార్బర్సు బ్రిడ్జి స్మశాన ఘట్టము సమీపమున.

రాకపోకలు

మద్రాసు, ఏప్రిలు 7:—

సర్ అల్లాడి కృష్ణస్వామిఅయ్యరుగారు నేడు దయమున బొంబాయిమీదుగా ఇంగ్లాండునకు వెళ్లిరి.

పర్లాకిమిడి రాజాగారు నేడుదయమున సింహళమువెళ్లిరి.

గౌll వి. బ. యస్. కుమారస్వామి రెడ్డియార్ గారు ఉదకమండలమునుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

గౌll పి. టి. రాజన్ గారు నిన్నరాత్రి గుంటూరుకువెళ్లిరి.

డాll టి. యస్. తిరుమూర్తిగారు వాల్తేరు నుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

వి. బ. ఏ. కే. రాజాఅయ్యరుగారు ఉదకమండలమును డి నేడుదయమున చెన్నపురికి తిరిగి వచ్చిరి.

వి. బ. ఎ. అప్పారావుగారు పిళ్లయు యల్. సి. గారు నిన్నరాత్రి గుంటూరువెళ్లి.

వి॥ బి॥ యస్. గోపాలస్వామి అయ్యంగారు ఉదకమండలమునుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

నూతన గవర్నమెంటు ప్లీడరు

శ్రీ కే. యస్. కృష్ణస్వామి అయ్యంగారు నియమింపబడుదురు

ఉదకమండలము, ఏప్రిలు 7:—

సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యంగారు ఇంగ్లాండునకువెళ్లి మూడు నెలలకాలము అచట యుండు సమయమున వారిస్థానే అడ్వకేటు జనరలగ గవర్నమెంటు ప్లీడరగు శ్రీ సి. వెంకట్రమణరావు నాయుడుగారు తాత్కాలికముగ నియమింపబడుటచే కాళీపడిన గవర్నమెంటు ప్లీడరు పదవికి శ్రీ కే. యస్. కృష్ణస్వామి అయ్యంగారు మద్రాసు అడ్వకేటు నియమింప బడిరని తెలియుచున్నది.

సైకిలుదొంగ పట్టుపడుట

మద్రాసు, ఏప్రిల్ 7:—

కుప్పుస్వామి గ్రామణి అనునతడు నిన్న సాయంకాలము పైనాబజారు రోడులో సైకిలు మీద వెళ్లుచుండగా పోలీసులు అనుమానముపై యాతనిని అరెస్టు గావించిరి. సైకిలు దొంగసొత్తు యని తరువాత తెలియవచ్చినది. నేరస్థుడు రిమాండులో నుంచబడియున్నాడు. (అ. ప్రె.)

కత్తిపోటు గాయములతో ఆసుపత్రిలో చేర్చబడుట

మద్రాసు, ఏప్రియల్ 7;—

లాయిడ్సురోడు నివాసియగు గంగాధరనాయుడు అనునతడు తీవ్రమగు కత్తిపోటు గాయములతో నిన్న రాయపేట ఆసుపత్రిలో చేర్చబడెను. ఇతడు కొట్లాటలో గాయములను బడసినటుల తెలియుచున్నది. పోలీసులు విచారణగావించుచున్నారు. (అ. ప్రె.)

వాతావరణ స్థితి

1933 సంll ఏప్రిల్ నెల 7-వ తేది
శుక్రవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	సమంధరు 1-వ తేదినుండి వర్షము	సామాన్యము కన్న ఎక్కువ, లేక వర్షము
గోపాలపూర్	85	78	—		— 0.1
విశాఖపట్టణము	89	79	—		— 0.1
కాకినాడ	99	79	—		— 0.1
మచిలీపట్టణము	93	77	—		—
కర్నూలు			—		
బళ్లారి			—		—
కడప			—		
నెల్లూరు	97	77	—		
కడలూరు	93	78	—		
వెల్లూరు	101	76	—		— 0.1
సేలము	99	79	—		— 0.3
కోయంబుత్తూరు	95	70	—		— 0.1
తిరుచునాపల్లి	99	79	—		
నాగపట్టణము	94	79	—		
మధుర	100	81		0.1	— 0.1
పాంబన్	91	77	—		— 0.3
పాలంకోట	91	77	—		— 0 3
తిరువేంద్రము	86	60		1.9	+ 1.1
కొచ్చిన్	88	80	—	0.1	— 0.3
మంగళూరు	91	79	—		
మెర్కారా	83	63	—		— 0.3
మద్రాసు	93	77	—		
బెంగుళూరు	98	71	—		— 0.1
కూనూరు	75	57	—		
కొడైకెనాల్	68	54	—		— 1.0
కాలికట్టు	91	80		0.3	+ 0 2
కొలంబో	85	76		1.5	+ 0.1

పూనా ఏప్రిల్ 7:—

అస్సాంలోను, ఉత్తర బర్మా, బొంబాయి దక్కన్ లలోను కొద్ది వర్షపు తుంపరలు పడెను. దక్షిణ బెంగాల్ మైసూర్ మలబారులలో కొద్ది వర్షము కురిసినట్లు తెలియుచున్నది. భామోలో ½ అంగుళము, సిబి సాగర్ లో 4 అంగుళము డిబ్రూగర్ 2 అంగుళములు సిల్చార్ చెర్రాపుంజిలలో 1 అంగుళము చొప్పున, బెల్గాం లో 2 అంగుళము కడగ్ లో 1 అంగుళము, వరకు వర్షించెనని తెలియుచున్నది. పరిహోద్దరాష్ట్రములలో అకస్మాత్తుగ మేఘము లేర్పడవచ్చునని సూచింపబడినది. అస్సాంలోను, తూర్పు ఉత్తర బెంగాలులలోను కొద్ది వర్షపుతుంపరలు పడవచ్చునని సూచింపబడినది. తూర్పు బెంగాలులోను అస్సాంలోను రాబోవు 24 గంllలలో బాగుగ వర్షింపవచ్చునని హెచ్చరింపబడినది. (అ. ప్రె.)

అమృతాంజనము
అన్నినొప్పులకు దివ్యామృతము
అమృతాంజనండిపో, బొంబయి, మద్రాసు.
అమృతాంజనము శతకము. 0-1-0.

కాకినాడ ఆనంద హిందూపాఠశాలా విద్యార్థులు సాంవత్సరికోత్సవసందర్భమున ఆడిన "మేవాడ్ పతన్"—నాటకదృశ్యము.

కర్ణాటక సంగీతము

(శ్రీపాద రామమూర్తిగారు)

పుట్టుక-వ్యాప్తి

సంగీత విషయములో యిటీవల, అయిదారు సంవత్సరములనుండి జనులు మనుపటికంటె ఎక్కువ శ్రద్ధ వహించుచున్న సంగతి అందరకు విశదమే. మద్రాసు అన్నామలై సర్వకళాశాలల వారు, వారివిద్యాధిభానములో సంగీతమునకుకూడ చోటిచ్చి దానిని పట్టపరీక్షకు సజ్జుట్టగా ఏర్పరచి, ఉపాధ్యాయులను నియమించుట, యిట్టి శ్రద్ధకు కొంచము కారణభూతమైయుండవచ్చును. "హిందూ" "స్వదేశమిత్రన్" "ఆంధ్రపత్రిక" మొదలగు వార్తాపత్రికలలో సంగీతమునుగురించి తరుచుగా ప్రచురింపబడుచున్న వ్యాసములు చర్చలు, యింగువిషయమై చదువరులకున్న ఉత్సాహమును తేటపరచుచున్నవి, గాన విద్య విరివిగా వ్యాపించుచున్న ఈ సమయములో, కళలలో నెల్లలలితమగు యీ సంగీతకళ యింతవరకు వహించియున్న వన్నెతగ్గనీయక, ఉన్నతాదర్శములను విడనాడక, విద్వత్సమ్మతమైన ప్రమాణములను నిలబెట్టుటకు సంగీతాభిమానులందరకు పాటుపడవలసిన విధియైయున్నది. గనుక ఈ పత్రికలో ఆంధ్రసంగీత విద్వాంసులు, విమర్శకులు, కళాభిమానులు తరుచు వ్యాసముల మూలముగా వారి యభిప్రాయములను ప్రకటించుచున్నయెడల, ఆంధ్రదేశములో సంగీతవిద్యను ఉన్నతదశకుదెచ్చి సాహిత్యములో వలె సంగీతములోకూడ మనదేశము మంచిపేరుపొందుటకు తోడ్పడినవా రగుదురు. నాట్యకళలో ఆంధ్రులకున్న పేరు సంగీతకళలో యీ ప్రాంతములలో (చిన్నపట్టణమునకు చుట్టుపట్ల) అంతగా లేనట్లు కనబడును. ప్రస్తుతము వాడుకలోనున్న ఉన్నతసంగీతమున కంతకు మూలాధారులైన త్యాగరాజ, క్షేత్రజ్ఞాది ఆంధ్రమహామహులను ఆదర్శములుగా నుంచుకొని ఉత్సాహముతోను సహజమైన పట్టుదలతోను పనిచేసినయెడల ఆంధ్రుల కిటీకష్టసాధ్యముకాదు. కాబట్టి యిందువిషయమై చర్చలకు ఆధారముగా, నాకు తోచినకొన్ని సంగతులు చదువరులకు యిందుమూలముగా విన్నవింప బూనితిని. యిదివ్రాయుటలో, పండితులకుగాని గాయకులకుగాని ప్రసంగించుట నాఉద్దేశముకాదు. శ్రోతలవృక్షపమునుండి, గాయకులను తరుచువినుట వల్ల ఏర్పడిన ఊహలను, సంగీతవిద్యాభివృద్ధికి తోడ్పడు నుద్దేశముతో, పైకిర్తి కక్రింద వెలిబుచ్చ దలచుకొన్నాను.

పునాదులు

సంగీతము వేదములంత పురాతనమైనదనియు, చాలా కాలము వేదములంత పవిత్రముగా నెన్నబడు చుండెననియు పూర్వగ్రంథములద్వల్ల తెలియవచ్చుచున్నది. చాలా పూర్వము సంగీతపద్ధతిని గురించి చరిత్రాంశములను చెప్పుచుటవల్ల విశేష ప్రయోజన ముండనియు యిప్పుడు వాడుకలోనున్న సంగీత పద్ధతికి పీఠవేయబడిన పునాదుల నుండి విమర్శనలు నడిపిన యెడల ఉపయోగముగా నుండునని యుద్దేశముచేత సుమారు పదునారవ శతాబ్దమునుండి ప్రారంభించెదను. ఏలనన, రత్నాకరాది పూర్వ గ్రంథములలో చెప్పబడియున్న రాగములు వగైరాలు ప్రస్తుతము వాడుకలో లేవని అందరూ అంగీకరించిన విషయమే. తరువాత శాస్త్రపరిభాష ప్రయోగించక, సాధ్యమైనంతవరకు సామాన్య చదువరులకు విశదమగురీతిగా వ్రాయుటకు ప్రయత్నించెదను. మన సంగీతమునుగురించి యోచించినయెడల, అసంఖ్యములవలె మూడు సంగతులు స్పష్టమగును. ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళరాజ్యములలో యీ సంగీతము ప్రబలముగానున్నను, దీనిపేర కర్ణాటక సంగీతమనియే వాడబడుచున్నది. యిట్టిపేరు గలిగియున్నను, చోళదేశమునబడు తమిళ రాజ్యమందే విశేషాభివృద్ధి జెందెను. కాని అరవదేశములో విజృంభించినను, యీ సంగీతము ఆంధ్రశరీరము గలది ఏలనన, గానభాష, ఉన్నత సంగీతములో చాలవరకు తెలుగైయున్నది. హిందూస్థానీ దేశీయులు మన సంగీతమును, దక్షిణ సంగీతమని చెప్పుకొందురు. కాని దక్షిణదేశము మహారాష్ట్రదేశ సంగీతమునకు మన సంగీతమునకు చాలా భేదమున్నట్లు పామరజనులకే స్పష్టమగును. 'సంగీత రత్నాకర' గ్రంథకర్తయైన శార్ఙ్గదేవుడుకూడ వింధ్యకు దక్షిణమున వెలసినవాడే. అతని సంగీతమునుకూడ దక్షిణ సంగీతమే యనవలెను. కాని పదరు గ్రంథములలోని రాగస్వరూప మెటులుండునో తెలుసుకొనుటకు మనకాధారమేమియు లేకపోయినను మన కర్ణాటక సంగీతముపలె నుండియుండవనుట నిజమేయని తోచును. గనుక యిప్పుడువాడుకలో నున్న గీత వర్ణ కీర్తనాది పద్ధతులు శ్రీ పురందరాదివాగ్గేయకారుల చే నేర్పరుపబడి ముఖ్యముగా కర్ణాటక రాజులచే పోషింపబడుటచే మన సంగీతమునకు కర్ణాటక సంగీతమని పేరు వచ్చియుండును. యిప్పుడు మనము వినుచున్న వర్ణములు కీర్తనములు కర్ణాటకులవల్ల రచింపబడెనని నేను చెప్పుటలేదు. వీటిని గానముచేయు పద్ధతులకు పునాదులు కర్ణాటకులచే నేర్పరుపబడియుండవచ్చునని నా యభిప్రాయము. ప్రధమాభ్యాస గీతములు (లంబోదర మొదలగునవి) పురందరదాసు రచించినవే. యిట్టి కర్ణాటక సంగీతముయొక్క ప్రథమ నిర్మాణములో ఆంధ్రు లెంతవరకు పాల్గొనిరో యను విషయము రాబోవు మాసమున చర్చింపబడును.

* * *

మాగంటి వెంకటసుబ్బరామయ్యగారు

కన్యాశుల్కమునందలి గిరీశం

అభినవాంధ్రకావ్యములలో గురజాడ అప్పారావుపంతులుగారు రచించిన కన్యాశుల్కము మొట్టమొదటిది. కన్యాశుల్కమునందలి కళావిజ్ఞానవైపుణ్యములు నూతనవాఙ్మయరచనయు నేటి కాంగ్రెసవీరాగ్రగణ్యుల మన్ననల పాత్రము లైనవి. ప్రతిభాప్రదీపన ప్రకరణములు కన్యాశుల్కమునందనేకము లున్నవి. ఇతర నాటకములందలి భావసౌన్యములను, రసాభాసములను శుష్కసంభాషణములవలెకాక, కన్యాశుల్కమునందలి వాక్యరచనాచాతుర్యము, చాకచక్యము తోడను, భావబంధురమగును, ప్రతిపదమునందును జీవకళయుట్టిపడునట్లు రచింపబడిన సంభాషణ మర్యాద లంపరిని మోహింపజేసినవి. ఇప్పటికి గిరీశం, ఆంధ్రయువకులందరికిని పరమాప్తుడు, ఆదర్శప్రాయులైనాడు; అతనిమాటలు ధరించిన వేషములనసేసు లనుకరించుచుండిరి. అట్టి మూర్తి రంగస్థలమున ఎట్లు విరాజిల్లునోయని అందరు కుతూహలాయత్త చిత్తులై యుండిరి.

సాహిత్య అభినవ గిరీశం మాగంటి వెంకట సుబ్బరామయ్యగారు తెల్లనిపంచ, ప్లాన్లేన్ మర్టు సర్జికోటు, రిస్టువాచి, కళ్లజోడు, చేతికర్రతో అహర్నిశం సిగరెట్టు విడువకుండా త్రాగుతూ ప్రవేశించి, సాయంకాలమైంది.....అప్పారావుగారు చిత్రించిన గిరీశంయొక్క లేతవయస్సు క్రీగంటిచూపులు వాక్చమత్కృతి వ్యంగ్యస్ఫురణమును, సుబ్బరామయ్యగారియందు మూర్తీభవించి యున్నవని చెప్పుట కెట్టిసందియమును లేదు. గిరీశం ధనులెటరునట్లు కన్యాశుల్కము, విడ్రోమారేజి, రిలిజియస్, సోషల్ రిఫారమ్సు గుతించి యిచ్చు ఉపన్యాసములను విపదభీషణ శంఖమును పూరించినట్లు సుబ్బరామయ్యగారు తమసహజ గంభీరస్వరముతో దిక్కులు పిక్కటిల్లునట్లు చేస్తారు. తణుకు బెణుకు లేకుండా, తెలిసినంతవరకు సంస్కృత, ఇంగ్లీషు కొటేషనుల ఏకరవుపెట్టుటలో సుబ్బరామయ్యగారు సమర్థులు. పిన్నవయస్కులయ్యు, గిరీశం మొక్క పాత్రౌచిత్యము, పాత్రశోభనము సుబ్బరామయ్యగారు అసాధారణ ప్రజ్ఞతో ప్రదర్శించెదరు. మిక్కిలి కష్టతరమైన గిరీశం పాత్రను అత్యద్భుతముగ నిర్వర్తింప గలిగెడువారు. విద్యార్థులలో వీరుతప్ప ఎవరును లేరని ఘంటాపథముగ చెప్పిన ఎంతమాత్రము అతిశయోక్తి కానేరదు. ప్రేక్షకులలో ఎవరేవిధముగా గిరీశమును తమ మనస్సునం దిడుకొని యాందురో, అవిధముగా అందరికి నచ్చునట్లు వీరు ప్రదర్శించి, మెప్పించెదరు. సుబ్బరామయ్యగారు కన్యాశుల్కమును తమ ప్రయోగజ్ఞానములో ప్రేక్షకుల ననేకముఖములగ నడిపించగల ధీమంతులు.

సుబ్బరామయ్యగారు ఈ గిరీశంపాత్రమ ఆంధ్రదేశము నందలి అన్నిప్రదేశముల యందును ప్రదర్శించి, నాటకరంగమునందు మిన్నయై నాట్యకళోద్ధారణమునకు గడంగి, తమ యశశ్చంద్రికలను నలుదెసల వెదజల్లి విద్యార్థినాట్యమండలికి కీర్తినితీసుకు వచ్చెదరని నమ్ముచున్నాను.

వీరికి సర్వదా ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగుమని సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాను.

ముదునూరి వేంకటకృష్ణారావు.

* * *

ఏకపాత్రాభినయ

తణుకు 29-3-33:—

నిన్నసాయంకాలము 7 గంllలకు హార్డింజి టాకీహాలులో మహారాజశ్రీ ఎ. ఎమ్. ఎస్. టాగర్ ఎమ్. ఏ. బి. ఎల్. డిస్ట్రిక్టు మునిసిపుగారి ఆధిపత్యమున యువకులును, యుత్సాహపూరితులు నైన శ్రీయుత్ వై. ఆర్. మూర్తి బి. ఏ. గారి చే ఇంగ్లీషునను, తెలుగునను గూడ ఏకపాత్రనటన జరుపబడెను. ఎడిషనల్ మునసబుగారును, మరియు యూరిపెద్దలును గూడ శ్రీ మూర్తిగారి భావప్రకటన జూచుటకై యరుదెంచిరి. ఇంగ్లీషునందు జరిగిన పడకగది రంగము అతి ఆకర్షపూరితముగను, భావసహితముగను ప్రదర్శింపబడినది. శ్రీ పురుషవిభేదము మూర్తిగారు తమ కంఠమాధుర్యముచే తను, ముఖమునందును మిక్కిలి చతురతతో ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననకు గురియైరి. హామ్లెట్ సందిగ్ధావస్థ రంగమునందు నటకునిచే ప్రదర్శింపబడిన భావములు స్వభావసిద్ధములును, అనుభవప్రాయములను అగుటచే ప్రేక్షకులు మెచ్చిరనుటలో ఆశ్చర్యమేమియు నుండజాలదు. 'మాల్వాలియా ప్రేమలేఖ' రంగమున హాస్యరసము యుట్టిపడినది. తెలుగున 'బాహుకునిజూచు' రంగము చాల అత్యద్భుతముగ యొప్పినది వరవిక్రయమున 'కాలింది హృదయవేదన'చే శ్రీమూర్తిగారు సభ్యుల నాకర్షించుకొని రనుటలో అతిశయోక్తి యుండజాలదు. ఇట్టి చిన్నతనమునే యిట్టి నటనాచాతుర్యమును గన్పరచుచున్న శ్రీ మూర్తిగారిని ఆంధ్రులెల్లరును ప్రోత్సహించెదరు గాక.

పై. సత్యనారాయణ.

దివి తాలూకా జమీందారి రైతుమహాసభ

ఘంటశాల, ఏప్రియల్ 2:—

ఈ రోజున పైనభకు యెస్టేటులోని అన్ని గ్రామములనుండి సుమారు 600 మందికి పైగా రైతు సోదరులు వచ్చిరి. వచ్చినవారి కండితీర్చి ఆహ్వాన సంఘము వారు భోజనాది సకలపొయములు చేకూర్చిరి.

సాయంకాలము సుమారు 2½ గంటలకు శ్రీ చుండూరు నాగభూషణము గారి సత్రములో మ-రా-శ్రీ కానూరి వెంకటాచలపతియ్యగారి అధ్యక్షతన క్రింద సభ జయప్రదముగా జరుపబడెను.

సభాప్రారంభమున శ్రీయుతు రామిరెడ్డి సుబ్బారెడ్డిగారు మృదుమధుర కంఠముతో హిందీలో దైవప్రార్థనసల్పిరి. తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులగు మరాగాలపాటి వెంకటసుబ్బయ్యగారు సభబరుపుటకు గల ముఖ్యోద్దేశ్యమును రైతులకు గల ఇబ్బందులను తేటతెల్లమగు రైతుల వుపన్యాసమును గావించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షుల కోరికపైన మ.రా.కానూరి వెంకటాచలపతియ్య గారు అధ్యక్ష స్థానము నలంకరించిరి. అధ్యక్షులు ప్రస్తుతం దేశమును ఆవరించియున్న క్లిష్టపరిస్థితులను గూర్చియు రైతులు పడుచున్న పాట్లను గూర్చియు అందులో జమీందారి రైతులు పడుచున్న (ఒక వంక జమీందారుగారి చేతను మరియొక వంక గవర్నమెంటువారి చేతను) ఇబ్బందులను గూర్చియు విపులముగా ఉపన్యసించిరి.

అధ్యక్షులవారి కోరికపై శ్రీయుతు మాలెంపాటి వెంకటకృష్ణయ్య, కర్రా వెంకటేశ్వరరావు, చిరువోలు కుటుంబరావు వగైరాగా ర్లుపన్యసించిరి. తర్వాత తీర్మానములు ప్రవేశపెట్టబడి ర్లుగా చర్చింపబడిన తర్వాత యేకగ్రీవముగా నామోదింపబడినవి. షుమారు సాయంకాలము గం 7 లకు అధ్యక్షులవారి అంతోపన్యాసముతర్వాత ఆహ్వానసంఘము తరపున శ్రీయుతులు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారును మహాసభ తరపున శ్రీయుతు మాలెంపాటి వెంకట కృష్ణయ్యగారును అధ్యక్షులకు వందనము లర్పించుటతో సభా కార్యక్రమము ముగింపబడినది.

పోలీసువారి హడావిడి

ఈసభ యేప్రియల్ 2 వ తారీఖున ఘంటశాలలో జరుగునని తెలిసికొని పోలీసువారు 144 శెక్షను ఇప్పించుటకు తన ప్రయత్నంతో వచ్చిరి. ది 2-4-33 తేదీన బందరు డివిజనల్ మేజిస్ట్రేటుగారు సర్కిల్, చల్లపల్లి ఇనస్పెక్టరుగారు సబ్ ఇనస్పెక్టరుగార్లతోను, షుమారు 20 మంది రిజర్వు పోలీసువారితోను (పోలీసువారుస్పెషల్ మోటారులో) మా గ్రామము దయచేసిరి. అధ్యక్షులవారిని ఆహ్వాన సంఘాధ్యక్షులవారిని పిలిపించి సభ జరుపుటకు గాను ముఖ్య కారణమును గూర్చియు సభలో తీర్మానించే తీర్మానములను గూర్చియు ప్రశ్నించిరి. ఈ సభ కేవలము రైతుసభ అనియు ఆ సభకు వచ్చువారందరు రైతుబిడ్డ లనియు అధ్యక్షులు చెప్పగా వారు యేమియు చర్య గైకొనకుండా సాయంకాలమువరకు ఉండి వెడలిపోయిరి. సభలో చదువబడ్డ వుపన్యాసములను తీర్మానించబడ్డ తీర్మానములను పోలీసువారు వ్రాసికొనిరి.

ఆనాటిరాత్రి పొరుగూళ్లనుంచివచ్చినసుమారు 400 మందికి ఆతిథ్య మొసగి వడ్రసోపేతముగా భోజనసదుపాయములు గావించి వందులకు ఆహ్వాన సంఘాధ్యక్షులును సభ్యులును ప్రత్యేకముగా గణనార్హులు.

(ఒకవిలేఖరి)

నెల్లూరు మండల జమీన్ రైతు మహాసభ

(మా ప్రత్యేకవిలేఖరి)

(మకాం) జయంపు, ఏప్రిల్ 8:—

జయంపు చరిత్రయందు నిన్నటిదిన మొక ప్రాముఖ్య ఘట్టముగ పరిణమించెను. నెల్లూరుమండల జమీన్ రైతు మహాజనసభ ద్వితీయ సమావేశము వలకు నెల్లూరు మండలమందలి పలుప్రదేశముల మండియు, యితర జిల్లా ప్రదేశములనుండియు రైతు ప్రతినిధులు నిరిగి యరుదెంచియుండిరి. సభాధ్యక్షులగు వి॥ బి॥ బొల్లిని మునిస్వామినాయుడుగారు చిత్తూరునుండి ఉదయము 8-30 గంటలకు లెందోడున కరుదెంచిరి. అచ్చట నెల్లూరు మండల జమీన్ రైతు నాయకులును ఆహ్వాన సంఘమువారును శ్రీ నాయుడుగారి నెదుర్కొని పుష్పమాలాలంకృతుల గావించి సుస్వాగత మొసంగిరి. స్టేషనునుండి సభాప్రదేశమునకు శ్రీ నాయుడుగారిని నగర సంకీర్తనముతో సగౌరవముగ గొంపోయిరి.

మహాసభ జయంపునందొక విశాలమగు మామిడితోపునందు సమావేశమాయెను. సభాప్రదేశమంతయు జనసమూహములో క్రిక్కిరిసి యుత్సాహజనకములగు హెచ్చరికలతో మహోదధివలె ఘూర్ణిల్లుచుండెను. సభకు సుమారు ఐదువేల ప్రతినిధులరుదెంచియుండిరి. వారిలో శ్రీయుతులు రా॥ బి॥ కే. వెంకట్రామానాయుడు వెన్నెలకంటి రాఘవయ్య కె. వి. రాఘవాచారి పొణకా పట్టాభిరామరెడ్డి సి. విశ్వనాథము దావుహారు మునికన్నయ్య పి. వి. సుందరవరదులు, సుండారెడ్డి రంగయ్యరెడ్డి నెల్లూరు వెంకట్రామానాయుడు కటికనేని కళ్యాణరావు, వెంకటరామారావు, బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి, పంకాయలపాటి సుబ్బరామానాయుడు, గారలు మున్నగువారు గలరు. ప్రార్థనానంతరము సుందరవరదులు గారును, నెల్లూరు వెంకట్రామానాయుడుగారును, జమీన్ రైతు గీతముల నాలాపించిరి. పిదప శ్రీయుతులు కట్టమంచి రామలింగరెడ్డి సత్యమూర్తి, నుండేశ్వరశర్మ వెంకటాచలముశ్రేష్ఠి వేమన వెంకటాచలము నాయుడుగారలు పంపిన సందేశములను శ్రీ వెంకట్రామారావుగారు సభవారికి చదివి వినిపించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్ష కోపన్యాసము

ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుతులు పుత్తేటి నారాయణరెడ్డిగారు ప్రతినిధులకు స్వాగత మొసంగుచు నిట్లు నుడివిరి.

"జమీందారుల పరిపాలనా రథచక్రముల కిందబడి నలుగుచున్న మాసోదరరైతులకు వెంకటగిరి తాలూకా జమీన్ రైతుల పక్షమున హృదయ పూర్వకముగ స్వాగత మిచ్చుచున్నాను.

పూర్వస్మృతి

ప్రథమమున 144 సెక్షన్‌తో ప్రారంభమై రెండు సంవత్సరములకాలములో పడరాని పాట్లుబడి తుదకు తాత్కాలికముగనైన వెంకటగిరి రయతులకు కొంత విరామము కలిగినందుకు భగవానుని ప్రార్థించుచున్నాను. ప్రభుత్వవిద్వేషము వలన గురియైన మన పవిత్రయుద్యమము నేడు గండమునుబాటి వారిసహకార సానుభూతులను పొందగలిగినందులకు యిరువురను అభినందించుచున్నాను. కాలచక్రమున వెన్నెలకుకూడ కొంత అవకాశ మున్నదిగదా.

1931 సంవత్సరం సెప్టంబరు 8-9 తేదులందు సమావేశమైన ప్రథమసభానంతరము వెంకటగిరి తాలూకా యంతయు కంచల తగాదాలలో చిక్కుకొని గ్రహణ విముక్తచంద్రునిబోలె విషమపరిస్థితులదాటి 1932 సం॥ జూలై 24 తేదితో గట్టున జేర ప్రారంభించినది.

నాడు జమీందారునను కష్టపరంపరలచే స్రుక్కిన ఆపన్నులగు అతనిరైతులకును నెల్లూరుమండలాధికారులను, సి. హెచ్. మాస్టర్‌మన్ (జిల్లా కలెక్టరు) సి. కరుణాకరనాయరు (జిల్లా పోలీసు సూపరింటెండెంటు)గారల ప్రమేయముచే ప్రారంభమైన రాజీ సంభాషణలతో నూతన పరిస్థితులతో ఆశాంకురముల కవకాశ మేర్పడినది. మర్నాడే పెంబలూరు అల్తూరుపాడు, తీర్థం పాడు, మోపూరు గ్రామములందు ప్రత్యేకముగా యేర్పరుపబడిన పోలీసు ఔటు పోస్టులు రద్దుచేయబడినవి. నాటివరకు వివిధకోర్టులందు జరుగుచుండిన 23 క్రిమినల్ కేసులు వుపసంహరింపబడినవి. రాజీప్రసంగములు అధికారుల అన్వయమున సాగనారంభించినవి.

అంధకారము

1931 సం॥ రం సెప్టెంబరు 8-9 తేదులు మొదలు 24-7-32 తేది వరకు వెంకటగిరి తాలూకా రైతుల ముఖ్యముగా 1 మాధవయ్యపాళెం 2 దేవులపల్లె 3 పెంబలూరు 4 అల్తూరుపాడు 5 పొరపోలు 6 తీర్థంపాడు 7 మోపూరు 8 కమ్మవారిపల్లె గ్రామస్థులుపడిన బాధలను వర్ణించుటకు నేను పూనుకొనుట. వానిని తలచినంతనే యెట్టి కఠిన హృదయుడైనను బద్దలుగాకమానదు. అకారణముగ అక్రమముగ రైతు సోదరులను పెట్లూరు గోవిందురెడ్డి పడిన పడుచున్న కష్టములు అతని విశాలవక్షమున దుర్భరతీవ్రముగా కురిపించిన దెబ్బలవర్షము యెన్నటికి నిమరపునకు రావు. ప్రారంభమునందు వుష్యమున గ్రామములు చేరినను అనుదినము యెస్టేటుకార్యస్థులు ప్రభుత్వసిబ్బందియొక్క అండబలాలు చూచుకొని ఆకస్మికముగ పెట్టుచుండిన బాధలకు తాళజాలక క్రమేణ ఒకరి నెంబడి నొకరు పీడిపోజొచ్చిరి. కట్టకడకు పైన పేర్కొనబడినది గ్రామములు మాత్రమే నిలువగలిగెను. సుమారు 80 మంది రిజర్వు పోలీసులు 150 కి మించి నయెస్టేటు నౌకరీలు కంచలలోకి రైతుల పశువులను పోనివ్వకుండా కాపలా కాయుచుండిరి. ఇంతకును యీ యిబ్బందులేల కల్గినవి. జమీందారు తనయిచ్ఛ వచ్చినట్లు కంచెపుల్లరులను పెంచుచు ఒకరొకరికి పోటీలుపెట్టి ఒక గ్రామమునకు మరియొక గ్రామమునకు సైతము పోటీలుపెట్టి తనవరుమానమును అక్రమముగా హెచ్చించి వసూలు చేసుకొనుట వలన రైతులు దుర్భరమగు యీమొత్తముల నివ్వజాలక తగ్గించవలయునని కోరిరి. జమీందారు సమ్మతింపలేదు. పై గ్రామముల రైతులు గవర్నమెంటు గ్రామాదుల కంచెలను క్రోత్రియ బీళ్లను గతఫసలికి కావులుకు తీసుకొని తమ పశువులను మేపుకొను చుండిరి. వరుండబడిపోయెననన్న యీ వార్తతో పరసాధింపనెంచి తమ యిష్టప్రకారము నడువక స్వతంత్రించినందుకు కినిసి గవర్నమెంటు సహాయమును కోరెను. రైతు యుద్యమనాయకులందరు కాంగ్రెసువాదు లనియు, కాంగ్రెసు సిద్ధాంతములను జమీను గ్రామాదులలో ప్రవేశపెట్టిన పన్నాగమనియు, స్వలాభాపేక్షపరులయి యిటులు చేయుచున్నారనియు, యిట్టి అపనిందలను నిష్కళంకరైతుసేవకు లగు నాయకులపై మోపుచూ ప్రభుత్వముయొక్క కోపద్రుష్టులను వీరిపై ప్రసరించునట్లు చేయగలిగిరి. కాని యీ ప్రయత్నము కొంతకాలము మాత్రమే ఫలించినది.

త్వరలో ప్రభుత్వోద్యోగులు మేల్కొనిరి. నిజస్థితిని తెలుసుకొనిరి. వెంటనే తమ పద్ధతిని మార్చుకొనిరి. ఈ సందర్భమున వున్నదియన్నట్లు ప్రభుత్వమువారికి నిజపరిస్థితులను ధైర్యముతో తెలిపి అందలి ఫలితమును త్యాగముతో సహించి నిర్బంధ విధానము నంతరింపజేసిన ప్రభుత్వోన్నతోద్యోగులలో శ్రీ: సి. కరుణాకర నాయరుగారి పేరును రైతులోకము యెన్నటికిని మరువజాలదు. నిజమును ప్రకటించుటవలన అతడు ప్రభుత్వద్రుష్టిని మార్చవలిగెను. దీనికి ఫలితముగా రైతుల పై అత్యాచారముల జరిపి వారిని హింసించిన పోలీసు వుద్యోగులు కూడ యుచితరీతిని మందలింపబడి శిక్షింపబడిరి. న్యాయము మరల తలయెత్తసాగెను. ఇది జరిగిన కొలదికాలములోనే పై గ్రామముల నడచిపెట్టుబయందు ప్రత్యేకశ్రద్ధను వహించిన పోలీసు డిప్యూటిసూపరెండెంటుగారు హటాత్తుగా మార్చబడిరి. అప్పటినుండి జమీనందు శాంతి నెలకొనెను. కేసులంతరించెను. రైతులపై చేయబడు నేరారోపణలు అంత మయ్యెను. రాజీప్రవక్తులకు వలయు చక్కనిదారి యేర్పడెను.

అభియోగములు

అకాలమున రైతులను పంచుకొనుట కై చేసిన ప్రయత్నములలో కేసుల పెట్టుట యొకటి. ఇది క్రొత్త పద్ధతి కాదు. రైతు యుద్యమమునందు గాంధాభిమానులగు శ్రీయుతులు మంగమూరు విశ్వనాథరావు, బి. అణ్ణాసామయ్యరు, చుండివిశ్వనాథంగారు వెన్నెలకంటి రాఘవయ్యగారు మొదలగు న్యాయవాదులు రైతుల ఆక్రందనమును విని వారికి తోడునీడయై స్వార్థత్యాగమును చూపి పై కేసులందు పైరయితులకెట్టి నష్టమును కలుగనీయకుండునట్లు పనిచేసి రైతుల కృతజ్ఞతకు పాత్రులయిరి. ఈ కేసులందు రైతునాయకులను కటికనేని సోదరులపైనను, నెల్లూరు వెంకట్రామానాయుని పైనను మోపబడిన శెక్యూరటీ కేసు ముఖ్యమైనది. వెంకటగిరి ప్రస్తుత దివాన్‌గారగు సుబ్బారావుగారు యెస్టేటుపక్షమున సాక్ష్యమిచ్చుచూ య 1 కి రు 70లు శిస్తు వసూలుచేయు జమీను వెంకటగిరిక్రింద మరియెచ్చటను లేదని యొప్పుకొనుటయు, జమీనందు అనాది నుండి యిట్టి నాగరికకాలమునందు కూడా రైతులచే చేయించుకొనుచుండు పరవతోటలు, రథములాగుట మొదలగు బానిస చిహ్నములను పయిర్లవారి మొదలగు మధ్యయుగము నాటి బింత శిస్తుపద్ధతులును, సంస్థానపు చిల్లరయుద్యోగస్థుల అవినీతికరపు చర్యలను ఆవిశేషములని పేరుపడిన రైతులయెడ యెస్టేటువారు చూపు విచిత్రమైన చలపాదితనము మొదలగు నాగరికప్రపంచము కనివిని యెరుగని అసేకవిధములగు వింతపద్ధతులు, అక్రమశిస్తులు, వానిని వోర్పుతో చెల్లించు రైతుల దిక్కుమాలినతనము బాహ్యప్రపంచమునకు చెల్లడి ఆయెను. వెంకటగిరిపేరు నలుదిక్కులకు ప్రాకినది. రైతులగోడు వినువారు లేరు. కట్టకడకు రాజీసూచకముగా యీ కేసులన్నియు కరుణాకరుని కృషి చే వుపసంహరింపబడెను. రైతులోకము ఒక్కసారి వేదనాప్రపంచమునుండి వెలిబడి నిట్టూర్పుబుచ్చెను.

పశుఘోరము

పోలీసుకాపలా మొత్తమునాడు 9 మాసములు యుండినది. ఈ దినములలో పశువుల అడ్డగించు శెక్కలలోను, అక్రమసంఘముల శెక్కలలు విపరీతముగ ప్రయోగింపబడినవి. అహింస పరమావధిగా యుండుకొనిన రైతులపసువులు వేలకొలదిగా బందెలదొడ్లకు అక్రమముగా తోలబడెను. అంభారావముల మోతలెత్తి విలపించుచుండిన పశుఘోషలు దిక్కులు ప్రతిధ్వనించెను. మొత్తముమీదటిం దెక్రిందరు 2500లు కడుపుకాలిన పేద రైతులు రక్తాశ్రువులతో చెల్లించుకొనిరి. యీ కేసులందు ముక్కాలుభాగము కల్పితములేయని అంగీకరింపబడెను. కాని పక్కకాస్తైనను అర్జీలు పెట్టుకొన్న రయితులకు అరుసురాలేదు. మేపులేక కష్టేస్వేచ్ఛగా నీరుగ్రోలుటకైనను భగవన్నిర్మితములగు జలాశయములజేర నోచుకొనక యేనుగలవంటి పశువులు పీనుగలై రయితుల దుఃఖముతో తమకోడనమల మేళవించి నిరంతరాశ్రుధారలగార్చుచుండినవి. ఈదృశ్యమును విస్తరించుటకు నాకలమాడకున్నది. దొడ్డికి అక్రమముగాతోలు పశువుల కడ్డము నిల్చి గర్జతమైన విశేషమైనయీ పెపోటునకు చేతినందిచ్చిన పాడియావాదెమ్మకు నాహృదయతాపమున నీరాజనమిచ్చి శోకభరితమైన యీకథను యింతటితో విరమించెద.

రాజీ ప్రస్తావనలు

వెంకటగిరిలో రైతు యుద్యమమును యెస్టేటు వారు త్రుంచివేయుటకు ప్రారంభించి నప్పుడే రాజీ ప్రస్తావనలు కూడ ప్రారంభింపబడినవి. పాండవులు 5 వూళ్లతోనే తృప్తిపడెదమని చెప్పినట్లే రయితులు కేవలము కనీసపు కోర్కెలతో నెత్తృప్తిపడి శ్రీయుత గోగినేని రంగనాయకులుగారి ద్వారా సంఘపక్షమున దివాన్‌గారికి 1931 సంవత్సరం - నవంబరు 7-8 తేదీల ప్రాంతమున రాయబారము పంపుకొనిరి. అందు కంచమొత్తములు తగ్గించుపునియు 1931 సం॥ రం॥ కంచపుల్లరులను మార్చి 15 వ తేది నాటికి సగము మాత్రము చెల్లించెదమనియు మిగత మొత్తములను ఇంగ్లాండునుండి కుమారరాజాగారు వచ్చినవెనుక వారు త్రోసివేసినది పోను మిగత పైకమును జూన్ 15 వ తేదినాటికి చెల్లింతుమనియు అట్లు వారు త్రోసివేయకపోయినను పూర్తిగా ఆ వాయిదాకు చెల్లింతుమనియు అంగీకరించిరి. కాని గవర్నమెంటువారు మొదటసమ్మతించియు తర్వాత యేకారణముననో యిట్టి కనీసపు కోర్కెల పయితము ఆదరింపక వాగ్దానభంగము గావించి తిరస్కరించిరి. తిరుగా 1-1-32 తేదిన వెంకటగిరి యందు సమావేశమయిన తాల్లూకా రైతు సంఘమువారు, యింగ్లాండునుండి వచ్చిన కుమారరాజాగారికి కొందరు రైతులను రాయబారమును పంప తీర్మానించి అనుజ్ఞకొరకై యుత్తరమును పంపుకొనిరి. గాని ఆ యుత్తరము నిష్కారణమై తిరస్కరింపబడెను. అదిమొదలు 24-7-32 వరకును యిరువురిమధ్య తీరని పోరాటములు జరిగినవి. రాజీప్రయత్నములందు రెండోమెట్టు దయార్ద్ర హృదయులు సాధు స్వభావులునైన మన ప్రస్తుత జిల్లా కలెక్టరుగారగు సి. హెచ్. మాస్టర్‌మన్‌గారు చేసిన ప్రయత్నమే వారు యీ మండలమునకు వచ్చిన వెంటనే వెంకటగిరి పరిస్థితులను పరిష్కరించవలయునను నిశ్చయముతో జమీందారుకును రైతులకును గల విభేదములను చక్కగా గమనించవలయునను వుద్దేశ్యముతో ప్రప్రథమమున మోపూరునకు విచ్చేసి రైతుల మొరలాలకించిరి. వారు యెన్నియో పర్యాయములు యిరువురిమధ్యను రాజీ కుదర్చవలెనను ప్రయత్నములను రైతులను సర్వకాల సర్వావస్థలయందు కష్టపరంపరలలో చిక్కించుకొని యేడ్పించదలచిన మా జమీనుదారువారు సదరు రాజీప్రయత్నములను విఫలపరుపవలెనని యత్నించిరి. కాని రైతు కష్టములు చక్కగా గుర్తెరింగిన మా కలెక్టరు దొరగారు జమీనుదారుగారికి రాజీకి వప్పించిరి. ఈ రాజీయందు అనాదిగా రైతుల నిర్బంధించి వసూలుచేయుచున్న రు 1 కి రు 0-1-6 లు ఇంకంటాక్సును ఆక్టులో చెప్పనటువంటి కంచపుల్లరులమీద యింతవరకును వసూలుచేయుచుండిన రు 1 కి రు 0-1-6 రోడ్డు ఫండును శివుని మెర వగైరా అక్రమ శెస్సులను జమీనుదారుగారు వసూలుచేయకూడదని తీర్పు చెప్పిరి. అట్లు వారు తీర్పుచెప్పినను జమీనుదారుగారి వుద్యోగులు రోడ్డు ఫండులో సగం రైతు భరించవలయునని నిర్బంధించి కొన్ని గ్రామములలో అసాయకులగు రైతులవల్ల వసూలుచేసుకొనిరి. ఇకనైనను రైతు సోదరులు మేల్కాంచి రోడ్డు పండుగాని అక్రమశెస్సులుగాని ఇల్లించవలసిన యేలాటి అవసరమున్నూ లేదని హెచ్చరించుచున్నాను.

ఇంకను రాజీ పరిపూర్ణముగా జమీందారు ఒప్పుకున్నట్టు తోచదు. ఏలనన మరల గ్రామస్తులపై అక్రమశేసులు పెట్టుటయు కొండలు కొనల్కు పోకూడదని చెప్పుటకూడ రాజీని యెవ్విధమునైనను భగ్నముచేయవలెనని వుద్దేశ్యముతో వున్నట్టు తోచుచున్నది. మరల రైతులు యెట్టి పోరాటమును యెదుర్కొనవలయునో యెట్టి కష్టములకు లోనుకావలయునో త్రాగుటకు నీరులేక యెన్ని పశువులను గోల్పోవలయునో యెంతమంది వెంకటగిరి శిపాయిల లాఠీ దెబ్బలకు గురికావలయునో యెన్నికుటుంబములు విధ్వంసమగునో తలచుకున్న ఘోరముగానున్నది. ఇట్టి సమస్యలన్నిటిని యెదుర్కొనుటకు మన సంఘమునకు ధన మత్యవసరముగ నున్నది. గాన జమీందారి గ్రామములన్నియు ఆయాగ్రామ దామాషానుబట్టి యీ సెలాఖరులోపల తగినంత ధనమును వసూలు చేయవలయును. యీ విషయమును రైతు సోదరులు అశ్రద్ధ చేయక వెంటనే కార్యరంగమునకు పాల్గొందురని ప్రార్థించుచున్నాను.

పయిరువారీ తీర్వ

గవర్నమెంటు గ్రామములలో వెట్టి మాగాణి అని రెండురకములే కలవు. కాని మా జమీందారి గ్రామములలో ములం అను మూడవరకం కలదు. యీ ములం భూములలో పయిర్లనుబట్టి పన్ను విధింతురు. నిమ్మయ 1 కి రు 16-0-0 చొప్పున పొగయ 1 కి రు 24-0-0 లు మిరియం య 1 కి రు 10-0-0 లు తములపాకులతోటలకు య 1 కి రు 64 లు మొదలు రు 80 లు వరకు విధించుచున్నారు. యీ తాలూకాలో వెంకటగిరి జమీందారుగారికి నిండలి అనునొక గ్రామము కలదు. దాని ప్రక్కననే పాలూరు అను గవర్నమెంటు గ్రామము కలదు. నిండలిలో నిమ్మతోటకు య 1 కి రు 16 లున్నూ ప్రక్కన నుండు పాలూరు గ్రామంలో య 1 కి రు 0-11-0 లు మొదలు రు 1-5-0 ల వరకును కలదు. పయిర్లన్నియు రైతు తాను స్వయముగా త్రవ్వినుకొన్న బావుల క్రింద వసూలు చేయునదియే. యీ రేట్లు గాక పై భూములకు చెరువు నీరు పారించుకున్నయెడల యి 1 కి రు 5-0-0 లు నీటి తీరువ వసూలుచేయుచున్నారు. ఈవిధి లేనిశిస్తులతో రయితులు నాటికి తీసించి గవర్నమెంటు గ్రామములకు వలసపోవుట తప్ప వేరుమార్గము కనిపించదు. ఈపయిర్లవారి శిస్తులు వసూలుచేయుట అక్రమ మని హైకోర్టుతీర్పులు కలవు. మనము న్యాయస్థానములో మనహక్కును కాపాడుకొనవలసియున్నది. రైతు లెల్లరును యీ సంఘమునందు సభ్యులుగా చేరి మీవుత్తపాత్రాల జన్మహక్కుల నిలువబెట్టుటకు ప్రయత్నింపుడు.

అత్తివరం దురంతములు

అత్తివరం గ్రామ కంచెపుల్లరి ప్రథనమున రు 170 లు వుండినది. యిదిక్రమేణ రు 1200 ల వరకును హెచ్చింపబడిరి సదరుమొత్తమును గ్రామస్థులు చెల్లించలేక ద్వారకాపురం మొదలగు అగ్రహారములలో కంచలు తీసికొనిరి. యీ రైతుల శాంచవలెనుదెద్దేశ్యముతో రయితులనువారిపంటలను శాశనము చేయతలంచి ఆగ్రామ చిన్నచెరువునకు వచ్చు వరవకాలువను అడ్డగించి మరియొక చెరువు నిర్మించి రాచపాళెం అనుగ్రామస్థులకు రు 200 లకు సేవ్యమునకు యిచ్చిధనమార్జించుచున్నారు. పయితటాకము నిర్మించుటవల్ల యీచెరువునకు నీరురాక గతిరెండుసంవత్సరములనుండి పయిర్లు ఫలించకపోయినను జమీనుదారుగారి శిస్తుత్సుటలేదు. యింతవైపరీత్యము కన్నులార చూడవలయుసేగాని వ్రాయుటకు వలనుకాదు.

యెలెక్షన్ గొడవ

తేనును జమీందారులు నేడు ఆంధ్రదేశమందు గల స్థానికసంస్థలన్నింటిని ఆక్రమించుటకు పట్టుబట్టియున్నటు లున్నది. ఏజిల్లాయెన్నికల చూచినను వాటిని అల్లకల్లోలముల పాలు చేయుచున్నది. ఈజమీందారులకడకు తూర్పుగోదావరి జిల్లాకుకూడా జమీందారే అధ్యక్షుడయినాడు. కృష్ణాజిల్లాసంగతిచెప్పనే అవసరము లేదు. ఇంక నెల్లూరన్నచో యీయేడాదియే రయితు ప్రతినిధియో అధ్యక్షుడగునన్న భావ ముదయించినది. కాని అదికూడ జమీందారులహస్తమునసే పడినది.

జమీందారులు శాసనసభలనుకూడా యిదేవిధముగ ఆక్రమించుచున్నారు. జమీందారులు తమకై ప్రత్యేకముగనుంపబడినస్థానముల నాక్రమించియుండుటయేగాక సాధారణ నియోజకవర్గములకు కూడ పోటీచేసి ప్రజాప్రతినిధులుగ శాసనసభల నాక్రమించుచున్నారు. ఏ జమీనులో చూచినను జమీందారునకును రైతులకును నిత్యము యేదియో యొకతగాయిదా వుంచునే యుండును. అట్టి యవసరమున రైతుకష్టనివారణమునకుగాను ప్రవేశపెట్టబడిన తీర్మానము వచ్చినప్పుడు జమీందారును అందులకు వ్యతిరేకముగ వోటుచేయుచుందురు. ఇంతియేగాక తెమస దేశములోని పత్రికలలో ముప్పాతిక మూడువంతులు నేడు జమీందారులహస్తగతమై భళాభళి యనుచు భట్టుమూర్తి పొగడ్తలతో ప్రచారముచేయుచున్నవి. యిది ఆంధ్రుల శ్రేయమున కెంతమాత్రమును అనుకూలముకాజాలదు. ఆంధ్రులలోని యీ బానిసభావము నశించవలయును. ప్రజాప్రతినిధులుగ ప్రజల యభివృద్ధి నాశించు సామాన్యప్రజలే యుండవలయును. యికముందేనియు ఆంధ్రమహాజనులు యీయంశమును దృష్టిపథమం దుంచుకొనియెదరు గాక.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు సభను ప్రారంభించిరి.

అధ్యక్షునియెన్నిక

తదుపరి వెన్నెలకంటి రాఘవయ్యగారు మునిస్వామినాయుడుగారిని అధ్యక్షస్థానమున కుపదిందుచు శ్రీ నాయుడుగారు నిష్కళంక దేశభక్తులనియు, జమీన్ రైతులకేగాకరైతారైతులకు గూడ నమూల్యమగు సేవను సల్పియుండిరనియు ఆటపీ పంచాయతీలు శ్రీ నాయుడుగారి సృష్టియేననియు నుడివిరి.

నెల్లూరు వెంకట్రామానాయుడుగారు తీర్మానమును బలపఱచుచు మునిస్వామినాయుడుగారు జమీన్ రైతుల సమస్యమీదనే తమ ప్రధానామాత్యపదవికి రాజీనామా నొసంగియుండిరనియు, నోరులేని రైతుల కిప్పట్ల యండగ నిలిచి వారి నధోగతిపాలునుండి తప్పిరచిన నాయుడుగారు సభ కధ్యక్షత వహించుట వారిభాగ్యమనియు పల్కిరి. కటికినేని వెంకట్రామారావుగారు ఆతీర్మానమును బలపరచుచు "లుగేట్లను నిర్మూలింపజేసియు, రైతు సమస్యలలో ప్రభుత్వమువారి నెదిరించియు కృషీవలుల కృతజ్ఞత కెంతయు నాయుడుగారు పాత్రులైరని నుడివిరి. నాయుడుగారు పుష్పమాలాలంకృతులు గావింపబడిన పిదప అధ్యక్షస్థానమును స్వీకరించిరి.

మునిస్వామినాయుడుగారి యుపన్యాసము

శ్రీ నాయుడుగారంతట జయజయధ్వనుల మధ్య లేచి తాము గత రెండువారములుగ మిక్కిలి జబ్బుచే నలిగియుండినారనియు, తమ యారోగ్యము నీరసస్థితి నందుండుటచే మాటలాడజాలకున్నారమనియు నందుచే వారి యుపన్యాసము మరియొకరిచే జదువబడుననియు నుడివి తామే తమ యుపన్యాసము నొసంగజాలనందులకు క్షమింపవలసినదనియు గోరిరి. అంతట వెన్నెలకంటి రాఘవయ్యగారు నాయుడుగారి యుపన్యాసమును ఆంగ్లమున జదివిరి. పరుచూరు సుందరవరదులుగారు తెలుగున తర్జుమా గావించి సభ్యులకు వివరించిరి. నాయుడుగారి యుపన్యాసము భావగర్భితమై యుండెను. అంత సభ "నింజంబాకిడిన కరణిని సావధానముతో నుపన్యాసమును వినియుండెను. రైతులను స్వీయసోదరులని యుద్బోధించుచు నాయుడుగా రిట్లనిరి.

"ఈ మహాసభకు అధ్యక్షతను వహించు అవకాశము నొసంగినందులకు నాకృతజ్ఞతాభివందనముల స్వీకరింపగోరెదను, మీలో గలిగియుండు నూతనోత్సాహ ప్రస్ఫురణకు నేడిచ్చట సమావేశమైన బహుసంఖ్యాతమైన రైతువర్గమే తార్కాణము. మందువేసవినిగూడ లెక్కింపక దూరప్రయాణములోనర్చి రైతుమహాజను లింతవిరివిగ సభా కార్యక్రమందుపాల్గొనుచుండుట నాకెంతయు ఆనందప్రదముగ నున్నయది. మనము జమీందారు, జమీన్ రైతుల సంబంధ చరిత్రలో నొక విషమఘట్టమున సమావేశ మగుచున్నారము. జమీందార్లయొక్క న్యాయమైన హక్కులకు భంగము కలిగించి రైతులకన్యాయముగ లాభములను గల్పించుకొను దురుద్దేశముతోడనే జమీన్ రైతు సంఘములు కృషిసలుపుచున్నవను యభిప్రాయము కొన్నిచోట్ల ప్రబలియున్నది. ఈరైతు సంఘములు విప్లవకారకములనియును, ఆస్తిపాస్తులను నిర్మూలించుట కుద్దేశింపబడినవనియు ప్రపంచమునకు చాటుటకు వితేష ప్రయత్నములుగూడ సల్పబడుచున్నవి. కావున జమీన్ రైతు సంఘముల నిజోద్దేశములను బాహాటముగ వెల్లడించి యిట్టి యపోహలను తొలగించుటకు తనతరుణ మరుదెంచినదని నే నభిప్రాయ పడుచున్నాను.

జమీందార్లకును, జమీన్ రైతులకును తప్పనిసరిగ సంఘర్షణలుండునని నేను తలంచుట లేదు. రైతులయొక్క యభివృద్ధియు, సంతృప్తికరమునగు జీవనములే జమీందార్లయొక్క యభివృద్ధియు, తృప్తజీవనములని నిశ్చయముగ నుడువవచ్చును. కష్టమునకుతగిన ఫలములేక కడుపునిండకూడు ఒంటినిండ గుడ్డ లేక దుర్భర దారిద్ర్యమున మునిగియుండి పన్ను సక్రమముగ చెల్లించలేని స్థితిలోనుండు రైతులకంటె జమీందారునకు వేరు వ్యసనము మరొండులేదు. అందుచే రైతు అభివృద్ధి నాకాంక్షించి యెస్టేటును సక్రమముగ పాలించి రైతుల పాలుభూతి సహకారములను బడయుటయే జమీందారునకు క్షేమంకరమనుట నిర్వివాదాంశము.

పంతొమ్మిదవ శతాబ్దారంభకాలమున బ్రిటిషు గవర్నమెంటువారు జమీందారులతో గావించుకొనిన శాశ్వత సెటిల్మెంటు యొక్క పరిస్థితులను చక్కగ గమనితెచినచో జమీందార్లు భూమిశిస్తును వసూలుచేయుటకు ప్రభుత్వమువారి తరఫున నియమింపబడినవారే యని స్పష్టపడగలదు. ప్రభుత్వమువారి ప్రత్యక్ష పరిపాలనలోనుండు— అనగా రైత్వారీ-ప్రదేశములలో రైతు ప్రభుత్వవారితో పట్టామూలముగ ఒడంబడిక చేసికొనును, అట్లే జమీన్ ప్రదేశములందు ఒక్కొక్క రైతు ప్రత్యేకముగ జమీందారుతో పట్టాముచ్చటి శాలమార్పు మూలమున ఒడంబడిక చేసికొనును. భేదమింతియే కాని రైత్వారీ రైతులకునుజమీందారీ రైతులకును భూమిశిస్తు పద్ధతియొక్కటే రైతుల యొక్కహక్కు భుక్తములును, బాధ్యతలును, గూడ రెండు విధానములందును సమానమైనవే. జమీన్ రైతులు ఆశించువదియు, యీ సిద్ధాంతము నాచరణలో పెట్టవలయుననియే.

జమీందారు రైతులయొక్క కోర్కెలను ఆశయములను రైత్వారీ రైతులు ప్రభుత్వమువారి నుండి ఎట్టిసదుపాయములను, సానుకూలములను కోరుచున్నారో వానినే తమకు గూడా జమీందార్ల వద్దనుండి లభింపవలెననియే. అట్టిహక్కు భుక్తములను న్యాయసమ్మతముగ అనువర్తింప చేయుటలో రైత్వారీప్రదేశములకును, జమీందారీ ప్రదేశములకును, పద్ధతుల భేదమువాత్రము వుండవచ్చును. శిస్తువసూలు విషయమున రైత్వారీ ప్రదేశమునకు rent recovery Act అనువర్తించును. జమీందారీప్రదేశములకు మద్రాసు యెస్టేటు ల్యాండు ఆక్టు అనువర్తించును.

ఈ రెండు పద్ధతులందుగూడ సిస్తును విధించుట యందు ఆయా దేశాచారము, మామూలులను, అనుసరించియుండును. ప్రభుత్వము గాని, జమీందారు గాని, భూమిశిస్తు ఆదాయములో న్యాయమైన యొకభాగమును తీసుకొనుటయు, తక్కిన పంటను రైతుఅనుభవించుటయు సక్రమమైన పద్ధతి. ప్రభుత్వప్రదేశములలో సిస్తువసూలు విషయములలో అనుభవమును బట్టి సక్రమమగు సిద్ధాంతముల మీద రూల్సు, డిపార్టుమెంటు ఆర్డరులు నిర్మింపడి యున్నవి.

తుదకు సరిదైన బేలేడ్లును కనుకొంటిని, అది కండనుకోయక మిక్కిలి శుభ్రముగా పని చేయుచున్నది. నేను ఇది వరకు ఉపయోగించిన ఇతర బేలేడ్లును అన్నికంటె ఎక్కువకాలము పని చేయుచున్నవి.

ఈ నూతన ఏకంభు బేలేడ్లును ఒకే పాకేట్లును ఉపయోగించి మీకు మీరే నిజమును కనుకొనండి.

ఈ గిల్‌లట్లు బేలేడ్లు పాత నూతన పెయులు కత్తిలంపటిలోను తగలించుకొవచ్చును.

నకలు మందులనుచూచి మోసపోకుడు

అమృతాంజనం డిపోవారి

తామర తైలము

జారాణి గుర్తు గల తామరతైలము క్రిమినాశకము లగు చాల మంచి మందులతో తయారుచేయబడి 40 సం॥ నుండి ప్రఖ్యాతి గాంచినది. పెక్కిండ్లనుండియున్న తామర, తీట, ఏనుగగజ్జి, శోభి, పొడలు మొదలగు వానిని రెండేవూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును. దీనిని చర్మముపై రాచిన మంట యుండదు. చర్మము నలు పెక్కదు, పుండుపడదు.

డబ్బీ 0-6-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము. 12-కి 8-8-0

అమృతాంజనం డిపో

బొంబాయి మద్రాసు.

అంపిణీదారులు:— ప్యాం అండు కంపెని, బందరువీధి, మదరాసు.

ఎ. బి. పారక్, జె. ఎమ్. సెత్, వైగాబజారువీధి, మదరాసు.

ఈ విధములు రైతులకు సంబంధించిన అనేక ముఖ్యవిషయములకు సంబంధించియున్నవి. అందులో (1) భూమిపన్నువేయుట, పిస్తుసెటిల్‌మెంటు చేయుట (2) పిస్తుము? రాబట్టు, వసూళ్ళు వారి యిదాపేరుతో (3) భూములను నకలు ఖాస్తులు మూలకుగాను, ఎక్కడయు కూలిమూలను రైతాధీన మొనర్చుట (4) అటవీభూములకు సరియైన రికార్డుసంబంధము (5) పశువులచేతనును, వంట చెరుకును పట్టి మేసుట ఘస్తమను రైతులు పునితముగ తెచ్చుకొనుట (6) జమీందారులను కలిగించుట, వారి సరియైనట్టిలోనుంచుట, వలయు నప్పుడు కావలసిన సదుపాయములు చేయుట (7) సత్రువు పెట్టుకపను పేలుపెట్టుకపను పన్నులేక పైరు పెట్టు పద్ధతిని ప్రోత్సహించుట యనునవి ముఖ్యమైయున్నవి.

రైతువద్దనుండి న్యాయమైనట్టియు, సక్రమమైనట్టియు, పన్నుమాత్రము పుచ్చుకొని, రైతులకు వ్యవసాయవిషయములందు తను ప్రోత్సాహమొసంగుటయే, రైత్వారీ ప్రదేశములందు ప్రభుత్వమువారియొక్క ఆశయము. పన్నువిధించుటలో ప్రభుత్వమువారు భూమియొక్క సారమును, అందలి ఫలితమును గమనించి, తమ సూత్రపు నిస్తును విధించుటయేగాక రైతునకు యెప్పటికప్పుడు వలయు సాయమును చేయుచుందురు. యిప్పట్ల రైతుయొక్క ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వము వారి దృష్టియందుండును. జమీందారి రైతుకూడ తన జమీందారు నుండి యిట్టి సౌకర్యములు కావలయుననియే కోరుచున్నాడు. జమీందారీ ప్రదేశములందు మోయుదాని పన్నుభారమును తగ్గింపవలయుననియు తన శక్తి ననుసరించియే పన్నును విధింపవలయుననియు జమీందారు అర్థించుచున్నాడు. కఱవుకాలమునను వర్షములు లేకయు మరి యితర దైవాకృతములను కారణములవల్లనను పంటలు ఫలింపకపోయినప్పుడు నిస్తుముజరా యిచ్చితీరవలయునని రైతుల యాశయము. అనాధీనమగు జమీందారీ అడవులందు రైతులు పశువుల మేపుకొనుటకును వంట చెరుకును సేకరించుకొనుటకును పచ్చి యెరువును సంగ్రహించుటకును తనకు స్వాతంత్ర్యముండవలయు ననుచున్నాడు. జమీందారు యడవులు కేవలము జమీందారుని నిరంకుశాధికారమునకు లోబరచి రైతుల కంగుబాటులో లేకుండునట్లును అన్యాయముగ హెచ్చు నిస్తులను విధించి రైతులను నలిపివేయుటకును యతని కధికారముండగూడదనియు, యీ విషయములందు తనకు తన రక్షణ ముండవలయుననియు రైతు ఆశించుచున్నాడు. ఈ కోర్కె రైత్వారీ రైతు లనుభవించు సౌకర్యముల కనుగుణముగనే యున్నది గాని విపరీతముగాను సిస్తుశూలముగ భూస్వామి వసూలు జేయు ధనమును జమీందారు విచ్చలవిడిగ వ్యయమొనర్చి వ్యవసాయమునకు మూలాధారము జలాధారములను సరియైన స్థితిలో నుంచుటలేదు. అట్లుగాక జలాధారములను సకాలమున మరమ్మతుగా వించి, వానిని సరియైన స్థితిలో నుంచి తమ పన్నులను మిగులునట్లు జూడవలయనుకొని రైతులు కోరెదరు. రైతాధీనపు భూములకు యెప్పటికప్పుడు పట్టా మారుదలు గాచించబడవలయుననియు, అడంగళ్లు రైతు నిజాక్రమణములకు ప్రతిబింబములుగ నుండవలయుననియు మరియొక ప్రార్థనము.

కాని పై విషయము లన్నిటియందును రైతులకు పరిహార మొసంగు హక్కు మొదట జమీందారునకే యుండవచ్చును. కాని ఆ యధికారము నతడు దుర్వినియోగ మొనర్చి స్వలాభాపేక్షతో రైతులకు పరిహార మొసంగకుండునట్టి నిరంకుశాధికార మతని కుండగూడదు. అట్టి పరిహార మొసంగుట జమీందారుని దయాదాక్షిణ్యములపై నాధారపడక రైతులకు సక్రమమగ హక్కుగ పరిగణింపబడవలయును. అందుచే న్యాయమైన పరిహార మొసంగక రైతుల కన్యాయ మొనరించినట్లను, రైతులను క్రూరముగ బాధింపగడంగిన సందర్భములందును రెవిన్యూ కోర్టులు గాని, సివిలు కోర్టులు గాని రైతులకు రక్షణ మొసంగునట్లు జూడవలయు ననియు జమీందారులకు రైతుల యాశయము. అనగా సక్రమమును, న్యాయసమ్మతము నగు సూత్రములనే పరిపాలన మాధారపడవలయునని వ్యక్తిపూర్వకమగు ఆగ్రహానుగ్రహముల ననుసరింపగూడదనియు రైతు లభిలషించెదరు.

జమీందార్ల పేరాస

కాని జమీందారు తాను ప్రభుత్వ ప్రతినిధి యగుటచే ప్రభుత్వమునకుగలవానే తనకును కొన్ని ప్రత్యేకాధికారములుండవలయునను నున్నారు. ప్రభుత్వము వారి సామ్యము ననుసరించి అనాధీన బంజరు, పోరంబోకు, భూములను తన కిష్టమగు పద్ధతులమీద తన కిష్టము వారి కిచ్చుటకు సంపూర్ణాధికారము కలయు ననుచున్నారు. అడవులను, అనాధీన భూములను, కంచెలను తన యిష్టమువచ్చినట్లు తన యాధీనములోనే ఉంచుకొనుటకును, పశువుల మేతకు యితరదిగముగ రైతు లుపయోగించినచో వారికి నంత డబ్బు లేన యనుకూలము ననుసరించి లాగుటకును అధికారమును కాంక్షించుచున్నాడు. కరవుకాలములందు శిస్తు మరుజారిచ్చుట తన యనుగ్రహముపై నాధారపడి యుండవలయునే గాని, తప్పనిసరిగ యిచ్చి తీరవలయు నను నిర్బంధము హరించవలసుచున్నాడు. చెరువులు, కాల్వలు, మున్నగు వాటిని మరమ్మతు చేయుట తన కార్యము ననుసరించి యుండవలయునేగాని, కోర్టువారుగాని, యేయితర యధికారులుగాని వీన్ని నిర్బంధపరచగూడదని జమీందారు వాదించుచున్నాడు. ఇట్లే మిగత విషయములందును తమ యధికారమునకు ప్రతిబంధముండగూడదని జమీందార్లు విప్పష్ట ప్రకటనము గావించుచున్నారు. కొన్ని సమయములందు రైత్వారీ ప్రదేశములను యుదాహరణముగ నైకొని కోర్టులు గూడ యిట్టి నిర్ణయములే యొసంగుచున్నవి కాని ప్రభుత్వమువారుగూడ ప్రజలకు బాధ్యత వహించియున్నారనియు, ప్రభుత్వము వారివలనే తామును రైతులయెడ కొన్ని ధర్మములు నాచరింపవలసిన యవసరము గలదనియు జమీందార్లు గుర్తింపుటన్నారు. హక్కులున్నపుడు బాధ్యతలుగూడ నుండునను యుపదేశము లభ్యమగుట మరచిపోవుచున్నారు. ప్రభుత్వము వారు రైత్వారీ ప్రదేశములందు విశిష్టమగుసిద్ధాంతముల ననుసరించి పరిపాలనమును సాగింతురు. రెవిన్యూబోర్డువారివలనను, రెవిన్యూకిపార్టుమెంటు వారివలనను విధింపబడిన సూత్రములనను సరించి ప్రభుత్వపు టుద్యోగులు ప్రవర్తింతురు. న్యాయము లభించనిచోటున్న తాధికారులకు మొరపెట్టుకొనుటకు హక్కుగూడ ప్రసాదింపబడియున్నది. ఇందుకు తోడుగ నీసభలయందును, బహిరంగసభలయందును ప్రభుత్వోద్యోగుల చర్యలను విమర్శించుటకు రైత్వారీ రైతులకు అవకాశములు గలవు. ప్రజాభిప్రాయమును ఒకుమ్మడిగయే ప్రభుత్వముగాని ధిక్కరింపజాలదు. అందుచే ప్రభుత్వమువారియు త్తర్వులపై న్యాయస్థానము లందు చర్య గైకొనుట కవకాశము లేదు. కాని ఈ సామ్యమును జమీందార్ల కెంతమాత్రమును అనువర్తింపదు. కారణము విప్పష్టము. జమీందారు ప్రజాభిప్రాయమును పట్టకొనడు. పరకుగొనకున్న గమనించునట్లు చేయుటయు దుస్సాధ్యము. అందుచే జమీందారుని చర్యలపై న్యాయస్థానములందు నప్పటొందిన రయితులు చర్యగయికొనుటకు పూర్తియవకాశముండవలయును. ఈ న్యాయస్థానములు జమీందార్లకును, రయితులకును మధ్యవర్తులుగ నుండి న్యాయము నొసంగుచుండవలయును.

ప్రభుత్వ ధర్మము

జమీందార్లకును, జమీందారయితులకుగల సామ్యకారణములను సంగ్రహముగ వివరించియుంటిని. రైత్వారీప్రదేశమందు రైత్వారీ రైతు అనుభవించు సౌకర్యములు, సరుపాయములు తనకును ఉండవలయు ననియే జమీందారు రైతు అభిలషించుచున్నాడు. జమీందార్లు తమ్ము హింసించి బాధింపకుండుటకు న్యాయస్థానములందు రక్షణ ముండవలయు ననునదియే జమీందారు రైతుయొక్క ముఖ్యమగుకాంక్ష. ఈకాంక్షను జమీందార్లుగాని, వారి పక్షమువారుగాని అన్యాయమని ఆక్షేపింపజాలరని నా విశ్వాసము. అందుచే రైతులకును, జమీందారు రైతులకును మధ్య న్యాయముగ వర్తించి పరస్పరము వారి వారి, హక్కు భుక్తములు వారికి చెందునట్లు చూచుట ప్రభుత్వ ధర్మము. జమీందార్ల హక్కులను సంరక్షించుటకు ప్రభుత్వమువారు తురత జూపుచో వారు రైతులయెడల నిర్వహించవలసిన విధ్యుక్త ధర్మములు, నెరవేర్చవలసిన బాధ్యతలను గుర్తించుగూడ నిరూపించుట తప్పని సరియగుచున్నది. రైతులు జమీందార్ల స్వార్థచక్రము క్రిందబడి నలిగిపోకుండునట్లు జూచుట పాలకుల కనీసధర్మము.

ఎస్టేటు ల్యాండుఆక్టు

జమీందార్లకును, జమీందారు రైతులకును గల సంబంధ బాంధవ్యములను నిర్వచించు మద్రాసు యెస్టేటు ల్యాండు చట్టము బహులోపభూయిష్టముగ నున్నది. అనేక విషయములందు రైతు హక్కులకు భంగముకలిగించుచున్నది. రైతులయొక్కయు, జమీందార్ల యొక్కయు పరస్పర హక్కు భుక్తములను నిరూపించు సవరణ అత్యవసరమై యున్నది. రైతులు సంఘములను స్థాపించుకొని విరామము లేక సక్రమాందోళనము జరిపినసేగాని యియ్యది, కొనసాగనేరదు. రైతులు తమ కర్తవ్యము నెంత శీఘ్రముగ నిర్ణయించుకొనిన యంతమంచిది. ఈ విషయమున సక్రమసూత్రములపై నాధారపడిన చట్టసూత్రములవసరములనుటకు 1907 సంవత్సరమున మొట్టమొదట యెస్టేటు ల్యాండు చట్టమును చట్టసభలో ప్రవేశపెట్టుచు గౌ॥ జి॥ యస్. ఘోర్బ్సు దొరగారు నుడివిన వాక్యములే సాక్ష్యములు.

ఘోర్బ్సుగారి ప్రవచనము

"జమీందారునకును రైతులకును పరస్పరము తల్లి బిడ్డలకువలె ప్రేమ విశ్వాసములు గలవని కీ॥ శే॥ బొబ్బిలి మహారాజాగారు నుడివిన వాక్యములందు నాకెంతయు సానుభూతిగలదు. జమీందారునెడల రైతునకు సాంప్రదాయసిద్ధమగు గౌరవాభిమానములు, రైతునెడ జమీందారునకు దయా పూర్వకమగు ప్రేమయు, ఉండవలయుననుటయే యందరి యాశయముగూడ. జమీందారులకును రైతులకును గల హక్కులను నిరూపించు చట్టము నాచరణకు దెచ్చుచో యీ ప్రేమ విశ్వాసములు పరస్పరము నశించునని వారు తలంచుచున్నారు కాని వారు చెప్పిన బాంధవ్యము శాశ్వతముగ నుండవలయుననియే ప్రభుత్వమువారి చట్టమును ప్రవేశపెట్టుచున్నారు. అందరు జమీందార్లను పైవిధముగనే ప్రవర్తించుచుండినచో చట్టమున కుపయోగమే లేకుండెడిది. కానికాల చక్రము గిర్రున తిరిగి పోవుచున్నది. ప్రతి సంస్థను తీవ్రమనుమార్పులను, రూపాంతరములను స్వతస్సిద్ధముగ గల్గుచున్నయవి. సాంప్రదాయసిద్ధముగనుండు భూస్వాములు రానురాను తగ్గిపోవుచున్నారు. ధనబలము చేనూ తన్వయస్తులాస్థానము నాక్రమించుచున్నారు. వీరికి తాము మూలధనముగ నుపయోగించిన పెట్టుబడికి తగిన ప్రతిఫలము లభించునా లేదా యనువర్తక సరళియే వీరి పాలనాదృష్టి యందనవరతమును నడయాడుచుండును. అందుచే స్వాస్థ్యకరత్వము మితిమించి రైతులనుండి వీలైనంతలాభమును బడయుటకే వీరు ప్రయత్నింతురు. బలహీనులను వీరిలను అణచుటకు సాధనముగ నుపయోగపడు చట్టము అవినీతికరమను చట్టమనియే చెప్పవలయును. పురాతనమును జమీందార్ల సంతతిగూడ పట్టణ సౌఖ్యముల వాంఛించియు, తను సంస్కారము లేకయు, స్వార్థపరులగుటయే గాక యెస్టేటును తమ తాతేదార్ల చేతిలోనుంచి దూర నివాసులగుచు రైతు కష్టనష్టములను ఖర్చు నవిచారింపలేకపోవుచున్నారు. అనేకయుగాక వారి వారి హక్కులను రికార్డుపూర్వకముగ చట్టమునందు చొప్పింపక పోయినచో కాలక్రమమున నయ్యవి ఆచారమును వదలి రూపుమాయగలవు. జమీందారీ విషయమున నదీప్రవాహమును బోలి జమీందారైతు నదీపులను ననుకరించుచున్నాడు. ప్రవాహము ప్రబలి విజృంభించినచో పొలికట్టలు బలహీనములగుటచేత నంతట నశించుట సంభవింపగలదు. బలహీనులను రక్షించు ధర్మ మొకటియేగాక రాజకీయ, ఆర్థిక సూత్రముల ననుసరించిగూడ ప్రభుత్వమువారు చట్టమును బలపరుపవలయును."

ముగింపు

పై పేర్కొనబడిన ఘోర్బ్సుగారి వాక్యములు శాశ్వత ప్రవచనములు. 1907 లోని సూటలు నేటికిని నిజముగ అనువర్తించును. నేను ముగించుటకు మునుపు ఒకటి రెండు హెచ్చరికల గావింపనుంకించెదను. జమీందార్లందరును రైతులకు తప్పని సరిగవిరోధులనిగాని వారి యభివృద్ధికి నిరోధకులని మీరు తలంపకూడదు. విశాలభావముతో రైతులయొక్క సక్రమమైన హక్కులను బలపరచి వానికొఱకై నిరంతరము పాటుబడు జమీందారైవరైన నున్నచో వారికి మనలో కేరుబడిపేరు స్వాగత మొసంగుచున్నాను. జమీందారైతు సంఘములను విప్లవ సంస్థలుగ భావించి వాసక్రమాభివృద్ధి కాటంక పడుట క్షేమంకరముగాదని జమీందార్లను హెచ్చరించుచున్నాను. ఈ సంస్థలకును నెరవేర్చవలసిన ఆవశ్యకధర్మములు విధులు గలవు. వీనిని సక్రమముగ నుపయోగించినచో జమీందార్లకును రైతులకును ప్రతిదినము జరుగుచున్న తీవ్ర సంఘర్షణములు రూపుమాసి ఇరువురికును శాశ్వత సౌఖ్యదాయకమగును (హర్షధ్వనులు)

శ్రీనాయుడిగారి యుపన్యాసాంతరము సభ అప్పటికి ముగింపబడెను.

విజ్ఞప్తి

దేవీపూజ

స్వస్తిశ్రీ శ్రీముఖనామ సం॥ చైత్ర శు॥ విది యా సోమవారం లగాయతు చైత్ర బ॥ నవమీ అనగా (16-4-33) తేది వరకూ తూర్పుగోదావరి జిల్లా తుని డివిజన్ యిలాకా కోటనందూరుగ్రామములో నాస్వగృహమందు శ్రీ దేవీపూజను గావించుటకు పెద్దలు నిశ్చయించినారు. కావున యీ కార్యమును నిర్విఘ్నముగా గావించి ప్రతిదినము పూజాస్థానమునకు దయచేసి తీర్థప్రసాదములు స్వీకరించి మమ్ములను ఆనందపరచి మీ జన్మసాఫల్యతను జేయుదురుగాక యని యిందు మూలముగా తెలియపర్చడమైనది. సదానాంద యోగి-స్వాములవారివల్ల ఆబాలవృద్ధపర్యంతము స్త్రీపురుషులలో ఎవ్విధమైన రోగములుకాని గ్రహబాధలు కాని నివృత్తి చేయబడును.

నందవరపు లచ్చారావుగారు,
28-3-33, కోటనందూరు.

శుక్లబిందు

ఎంత దుర్బలమైన వీర్యమునైనను గట్టిపరచి ఒకగంటలోనే అద్భుతమైన ప్రభావము చూపును. శుక్లనష్టమును కట్టుటలో పేరుపొంది, స్త్రీపురుషులకు నిరతిశయప్రేమను కలిగించుటకు దీనిని మించిన ఔషధము లేదు. 25 మా. 2-8-0 క్షేట్లాగు ఉచితము.

త్రిపురసుందరీ వైద్యశాల, మహేంద్రవాడ-రామచంద్రపురం పోస్టు, గోదావరిజిల్లా.

NATIONAL INDIAN LIFE INSURANCE CO.

నెల1కి రు 20-12-0 చొ॥
25 సం॥ వానికి రు 9,500 లు

55వ సం॥మువగాని లేక మరణాంతరముగాని సమకూర్చును. నీభవిష్యతు దిగులుకంపెనీవారివద్ద భద్రముగా నుండును.

NATIONAL INDIAN LIFE INSURANCE CO., LTD.
Managing Agents, MARTIN & CO.,
12, Mission Row. CALCUTTA.

కర్ణశూలహరి

చెవిపోటులకు తక్షణము పనిచేయును. ఖరీదు 0—8—0. తపాలాఖర్చు వేఱు.

అమృతాంజనండిపో, మద్రాసు

రాజకీయనిర్బంధితుల విడుదల

భారతనాయకులవిన్నపము

చివరకు అరణ్యరోదన మగుట

రాజకీయ నిర్బంధితుల విషయమై రౌండుటేబిలు సభ నిమిత్తమై భారతదేశమంతా సభ్యులనై కృషి సలుపుచున్నవర్గమువారు లండనులో క్రిందిసంగతులు ప్రకటించి యుండిరి:—

1932 డిసెంబరు 23-24 వ తేదీలందు జరిగిన రౌండుటేబిలు సభయొక్క కడపటి సమావేశమునందు జరిగిన చర్చలలో మహాత్మాజీ యొక్కయు, ఖయిదులలో నున్న 15,000 మందియొక్కయు సమస్య ప్రగాఢమై భయోత్పాతమైనట్టి ఛాయవలె సోకియుండెను. మహాత్మాజీ కారాగారబద్ధుడై యుండినంతవరకును భారతప్రజలు రాజ్యాంగవిధానమువిషయమై మోమెత్తియైన చూడరని సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు వచించియుండిరి.

తాము ముప్పదియేండ్లనుండి ప్రజాసేవను చేయుచుంటిమని యు, ఆంగ్లేయులకు ప్రతిహాలము గనిపించునంత విరుద్ధభావమును ద్వేషమును మరియెప్పుడు చూచియుండలేదనియు మితవాదనాయకుడగు సర్ తేజబహదూరు సప్రూగారు పలికిరి.

భారతసంస్థానముల పక్షమున వచ్చి యుండిన ప్రతినిధియగు సర్ మనుభాయి మెహతాగారు దేశస్థితి చాల భయంకరమై యున్నదని సెలవిచ్చి యుండిరి. భారతదేశమునుండి వచ్చిన తదితర ప్రతినిధులుకూడ నిదేవిధముగ రాజకీయ ఖయిదీలను వదలిచేసి రాజకీయసంస్కరణములను చర్చించుటకు స్వతంత్రావకాశము కలిగింపవలయునని కోరియుండిరి. ఇట్లు చేయుట వివేకమును రాజకీయదీర్ఘదర్శిత్వమును మానవ క్షేమదాయకమునై యున్నది.

బహిరంగసభ

లండనులోని స్ట్రాండు ప్రాంతమునందు గల ఆండరసను హోటలునందు భారతప్రజావర్గమువారు డిసెంబరు 23 వ తేదీని ఒక బహిరంగసభ జరిపించిరి. రాజకీయ ఖయిదీల విషయమై ఇంగ్లీషుప్రజలకు సర్ తేజబహదూర్ సప్రూ, జయకరగార్లు చెప్పవలసిన సంగతులు చెప్పుకొను వీలుకలుగుటకై సభ్యవర్గమువా రాసభను జరిపించిరి. సప్రూ జయకరుగార్లు స్వదేశమునకు వచ్చుట కప్పటికెన్నియో దినములు వ్యవధి లేదు. సప్రూగారు ఆరంభములో రౌండుటేబిలు సభాఫలితములవిషయమై పేర్కొనియుండిరి. క్రొత్త సంస్కరణములకు భారతవర్షములోని ప్రజానురాగము పొందిన కాంగ్రెసుపక్షమువారితో డ్వాటును పొందవలసిన ప్రాముఖ్యమునువారువచించిరి. పిమ్మటవా రీక్రింది యంశములను వచించిరి:—

నే నెంతయో మైత్రితో ముచ్చటించుచున్నాను. గతించిన పండ్రెండు నెలలందును భారతవర్ష పుస్థితి చాల విషమమై యున్నది.

ప్రభుత్వమువారి రాజనీతిని నేనిక్కడ చర్చించుటకు రాలేదు. కాని ఒకసంగతిమాత్రము చెప్పదలచితిని. వా యనుభవమును బట్టిమాత్ర ప్రభుత్వమువారి నిప్పుడుగల యసంతృప్తియు, భారతీయు లందుగల వ్యతిరేకభావమును మరియొకప్పుడుండినట్లుగపడదు.

ఇప్పుడున్న సంగతులను మీరు గ్రహింపుడని కోరుచున్నాను. నే నేనో భయోత్పాతము కలిగించుసంగతులనే కరువు పెట్టుచుంటినని తలపకుడు. కార్యవిధానమునందు నేను కాంగ్రెసుతో నేకీభవింపకభిన్నభావముతో నుంటిని. కాని మీరొక సంగతిని గ్రహించవలెనని కోరుచుంటిని. కాంగ్రెసు ఇంకను దేశమునందు ప్రాబల్యమైన సంస్థగనేయున్నది. కాంగ్రెసు ప్రజలభావముల నాకర్షించెను. అది మంచిదో చెడ్డదో వేరొక సంగతి. యథార్థముగ నున్న సంగతినేను చెప్పుచున్నాను. కేవలము విద్యావంతులే దీని ప్రాబల్యము క్రింద చేరియుండలేదు. పల్లెగ్రామములలోకి దీనితత్వము ప్రాకెను.

ఆధునిక అద్భుతము

ఆధునిక చిత్రములలో నిదియొకటి. కేవలము కొద్దిమంది ఏ నాబోటి వారో, జయకరువంటి వారో, ఎవరో కొందరు మితవాదులో, గాంధి జవహరులాలుగార్ల వంటివారు మాత్రమే రాజకీయవ్యవహారములు కావలయునుగాని తదితరులెవరికిఅగోడక్కర లేదనిగానిచెప్పుమాటలనుమీరు లెక్కపెట్టవద్దని కోరుచున్నాను.

ఇప్పుడు తలపెట్టియుండిన సంస్కరణములను ప్రజలందరు చర్చించి తమ భావములు తెలుపవలసిన యవసరము కలదు. మహాత్మాగాంధి జయిలోనుండి నంతకాలము అదిమాలో నెవరికిని సాధ్యముకాదు.

భారత దేశస్థితియనుకూలముగ నున్నదని యధికారులు ప్రకటించునప్పుడు గాంధినింకను కారాగారమునందు బంధించి యుంచుటెందుకు? ఒకవేళ దేశస్థితి యట్లుగాక విషమించి యున్నయెడల మీరు ప్రస్తుతపద్ధతి నిరర్థకమైనందున రాజనీతిని మార్చవలయును. గత పదిరెండునెలల స్థితికంటె ఇప్పుడు దేశస్థితి బాగున్నయెడల రాజకీయఖయిదీల నింకను ఖయిదులో నుంచ నక్కర లేదు. వాయకులందరు ఖయిదులలో నుండ మేమెవరితో సంస్కరణముల విషయమై చర్చించి సంప్రదింపము? మాలో మేము కలిసి సంప్రదించుకొనవలయును. ప్రభుత్వమువారితో భిన్నాభిప్రాయులై యున్నవారితో చర్చింపవలయును. ఇందువలన మహాత్మాజీని, తదితర రాజకీయఖయిదీలను విడుదల చేయవలసినదని నేను కోరుచుంటిని. వారు కేవలము లేనకుగల రాజకీయాభిప్రాయముల కును, విశ్వాసములకును మాత్రమే మేకారాగారములు ప్రవేశించి యుండిరి.

జయకరు ప్రసంగము

జయకరుగారు తమ ప్రసంగములో క్రింది సంగతులు తెలిపిరి. ఇప్పుడు తలపెట్టిన సంస్కరణములను ప్రజ లామోదింపవలయును. ఇందు కొరకు ప్రచారము జరుగవలసి యుండును. ఒకరిద్దరో నొకరు విషయమును చర్చించి సంప్రదించుకొనవలసి యుండును. నాయకులు జయిదులలోనుండ నిడి సాధ్యము కాదు. అందుచే గాంధిమున్నగు రాజకీయ ఖయిదీల విడుదల కోరుచున్నాము.

మహాత్ముడు గౌరవహీనమైన మరణులకు అంగీకరించువాడు కాడు. భారత ప్రభుత్వమువారుగాని బ్రిటిషు దొరలనమువారుగాని గౌరవ ప్రదములైన మరణుల నేర్పరచినప్పుడే వాని నంగీకరించుగాని గౌరవ దూరమైనవి యంగీకరింపడు. కాంగ్రెసును అణగద్రొక్కుటకు సాధ్యపడదు. కాంగ్రెసు యుద్యమమునందు ప్రజలయాశయ మిమిడియున్నది. ప్రజాశయమును రూపుమాపుటకు వీలు లేదు. గౌరవ ప్రదమైన మరణులతో సభ్యపడుట కష్టమేమియు కనిపించదు.

రౌండుటేబిలు ప్రసంగములు

ఆనాటి సాయంకాలమునందే రౌండుటేబిలు సమావేశమునందు సర్ తేజబహదూర్ సప్రూ సభాకార్యక్రమము విమర్శించి భారత దేశస్థితిని తెలిపి చివర నిట్లుపన్యసించిరి.

సంస్కరణములు యోగ్యముగ నున్నను అవి ప్రజల కామోదకరముగ నున్నవా లేవా యని యోచింపవలయును. సలుపగు అంగీకరించిన సంస్కరణము లేఫలప్రదముగ నుండుననియు ప్రజల కామోదముగ నుండని సంస్కరణములను బలవంతముగ చొప్పించినను నిరర్థకమనియు ప్రధానమంత్రి తెలిపియుండెను. ఇదియుక్తముగనున్నది. మాకున్న చిక్కులు మాకు తెలియునుగాని మీకు తెలియవు. ప్రజాభిప్రాయము సంస్కరణముల కనుకూలముగ నుండునట్లు ప్రయత్నింపవలయును. రాజకీయవిషయములందు పనిచేయుచున్నవారికి నచ్చజెప్పవలసియుండును. మీకు వారు వ్యతిరేకముగ నుండి చిక్కులు తెచ్చిపెట్టినవారై యుండవచ్చును. మాకు కూడ కొంత చిక్కు కలిగించియుండ వచ్చును. వారిని ఒప్పించకపోయిన సంస్కరణములు ప్రజలలో చాలమంది కంగీకారముగ నుండవు. కొన్ని విషయములలో కాంగ్రెసుకు నేనుభిన్నముగ నుంటిని. కాని మహాత్మాజీయందు భారతదేశగౌరవము దేశభక్తి మూర్తీభవించియున్నదని నేను భావించుచున్నాను.

ప్రజాభిప్రాయ మనుకూలముగ నున్నప్పుడు సంస్కరణములు ఫలప్రదముగ నుండును. సంస్కరణములతో కాంగ్రెసు కెట్టి ప్రసక్తియుండకూడదని చెప్పువారితో నేనేకీభవింపను. వారందరు దాని నామోదించునట్లు చేయుట మంచిది. వారిని పేరుస్థులుగ భావించకూడదు. వారందరు ఖయిదులలో నుండనీక వారితో సంప్రదించుటెట్లు కుదురును? కారాగారమునం దుండినంత కాలము మహాత్ముడు రాజకీయ విషయములను చర్చించుట కిష్టపడడు. జయిలు నియమములను వారెంతమాత్రము తప్పరు. రెండేండ్లక్రితము నేనిట్లు ప్రయత్నించి కృతకృత్యుడను కాలేదు. ఇర్విను ప్రభువు అనుమతిమీద మేము వారిని జయిలులో చూడవెళ్లి సంప్రదింపదలచితిమి. కాని రాజకీయ విషయములను చర్చించుటకు వారు నిరాకరించిరి. దేశస్థితిబాగుపడినట్లే మీరు ప్రకటించుచున్నారు. మీరు దాని నంగీకరించుచున్నారు. నేటి ఉదయమునందుకూడ మీరట్లు ప్రకటించిరి. ఇదివరకు చాల సార్లుకూడ ప్రకటించిరి. స్థితిగతులు బాగుపడినప్పుడు 15,16 వేలమందిని ఖయిదులలో నుంచుట సంస్కరణముల కనుకూలముగ నుండునా? వారు పెడద్రోవ త్రొక్కి యుండవచ్చును. కాని వారు తమ రాజకీయాభిప్రాయములకే కారాగారములకు వెళ్లియుండిరి. గాంధి నింకను జయిలులో నుంచెదరా?

అవకాశము కలిగించుడు

మా దేశీయులతో వీనిని సంప్రదించుటకు మా కవకాశము కలిగింపుడు. భావివిశేషవిషయమై మీరు వెరుగొందుదురేల? మీరిటీవల చాల యధికారములను పొందిరి. విషమస్థితియందు వానిని మీరు వినియోగించి చిక్కులురాకుండ చేసికొనుటకు వీలుకలదు. ఇప్పుడున్నంత విరుద్ధభావమిదివరకెన్నడు చూచియుండలేదు. మేము మా ప్రజలలో సంస్కరణములను చర్చించినచో నాభావము తొలగుటకు వీలగును. మేమట్లుచేయుటకు అవకాశమియ్యవలెనని కోరుచున్నాను. కాంగ్రెసు అనుకూలముగ నుండవచ్చును. లేదా ప్రతికూలముగ నుండవచ్చును. ఇప్పుడది చెప్పజాలను. వారంగీకరించిన మంచిదే. ఇంతకంటె కోరుకొనవలసిన దుండదు. ఒకవేళ నిరాకరించినచో నాబాధ్యత వారియందేయుండును. సంస్కరణముల కనుకూలముగ చాలమంది యుండునట్లు చేయుట యుక్తముకాదా? అట్లు జరుగుట మీకును మంచిదే. ఇట్టి విషమస్థితి ఇతరదేశములందును సంభవించియుండెను. ఐర్లండులో నిట్లే జరిగియుండెను. సమయానుకూలముగ మీరు వ్యవహరించుచువచ్చిరి. మీరు దానికి తగినట్లు మీ పద్ధతిని మార్చుకొనుచు వచ్చియుండిరి. భారతవర్షము విషయములో కూడనిపుడిట్లే మీరవలంబించిన పద్ధతిని మార్చి ప్రయత్నింపుడు. అప్పుడు ప్రజాభిప్రాయ మనుకూలముగ మారి సంశయములు తొలగిపోవును. ఇంతకంటె నేను చెప్పవలసినది లేదు.

పీలుప్రభువు

పీలు ప్రభువుగారు తమ ప్రసంగములో నిట్లు దెల్పిరి:—

కాంగ్రెసువాదులలో చాలమందితో సంప్రదించి సంస్కరణముల కనుకూలముగ వారిని త్రిప్పుటకు సర్ తేజ సప్రూగారు ప్రయత్నించుమని చెప్పియుండిరి. ఇది సంతోషింపతగినది. దీనికి చాల చిక్కులున్నవి. ఆ చిక్కులు నివారణయైనగాని ఫెడరలు పద్ధతి ఫలప్రదముకాదు. వారి యాత్నములు కొనసాగినప్పుడు వారు తమ దేశపు కృతజ్ఞతకు పాత్రులుకాగలరు. అంతియకాదు. వా రెక్కువ రాజనీతిని కనుపర్చినవారగుదురు.

సర్దారు తారాసింగు

సిక్కుల ప్రతినిధియగు సర్దారు తారాసింగుగారు తమ యుపన్యాసములో క్రింది యంశములు ప్రకటించిరి:—

సర్ తేజ సప్రూగారు తెలిపిన భావములతోనే నేకీభవించెదను. మహాత్మా గాంధిగారిని తదితర రాజకీయ ఖయిదీలను విడుదలచేసి నూతన శకమును ప్రారంభింపవలెనని కోరుచున్నాను. వారు ధైర్యముచూపి ఇట్లు గావింపవలయును. వారిట్లు రాజనీతి చూపినయెడల ప్రజలలో చాల యనుకూలభావము ప్రబలును. ప్రజలు సంస్కరణములకు సుముఖులగుదురు. ఉభయులకును పరమరసము కుదురును. సఖ్యము నెలకొనును.

పురుషోత్తమదాసు

భారతవర్తక ప్రతినిధియగు సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారిట్లు తెలిపిరి:— మహాత్మాగాంధిగారి విడుదలను భారత ప్రజలు కోరుచున్నారు. దీనివలన యనుకూలాభిప్రాయము కలుగును. నూతన సంస్కరణముల విషయమై సద్భావము కలుగును. ప్రభుత్వ వాగ్దానములు పట్ల ప్రజలకు సుముఖ భావము కలుగును. ప్రభుత్వమువారి సద్భావము ప్రజలకు వ్యక్తమగును. ఇప్పుడు తలపెట్టిన సంస్కరణములందు చాల లోపములుండవచ్చును. ప్రభుత్వమువారియ్యదలచిన వానికిని ప్రజలు కోరినదానికి భేదము కలదు. ప్రజలను సఖ్యపరచుట యవసరము. దానికి సద్భావమవసరము. ఇంతవరకు చూపిన సద్భావమునే చూపి సంస్కరణ ప్రారంభమునందు అనుకూల స్థితి కలుగునట్లు చేయుదురని కోరుచున్నాను.

జోషి

భారత కార్మిక ప్రతినిధియగు జోషిగారిట్లు తమ ప్రసంగములో ప్రకటించిరి.

సర్ తేజబహదూర్ సప్రూగారి విన్నపమును నేను బలపరచుచుంటిని. లభపడాయించిన లాభముండదు. ఔదార్యము చూపినప్పుడే సఖ్యము శాంతి యేర్పడుటకు వీలుండును.

శామ్యూలుహోరు

మరునాడు సభాంతమునందు సర్ శామ్యూలుగారిట్లు చెప్పిరి.

భారతప్రజలకును ఆంగ్లేయులకులు సఖ్యము బలపరుపవలసిన దని సప్రూగారు కోరిరి. నేనుమ దీనినే ఆశించుచున్నాను. అందరు కూడరావలయునని నేనుకోరుచున్నాను. సప్రూగారు తెలిపిన భావములను నేను శ్రద్ధతో యోచించెదను. నే నిప్పుడు నిర్ధారణగ నేమియు చెప్పజాలను. ఆవునని గాని కాదనిగాని ఏమియు నే నిప్పుడు చెప్పలేను. కాని సఖ్యమునుకోరుదును. దేశమునం దిప్పుడు కనుపడిన సద్భావమును నేను గుర్తించితిని. సభయందు వ్యక్తమైన సద్భావమును మరువజాలను. వారు తమదేశమువెళ్లి భారతీయులసహకారముతో డ్వాటును మేమ వాంఛించుచున్నామని చెప్పకోరెదను. రెండేండ్ల కృషిఫలితముగ సంస్కరణచట్టము తయారగునని మేమును హ ప్రజలకు చెప్పుదుము. ఉభయదేశముల రాజనీతిజ్ఞులకు గ